

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ
fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-10-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 258 పేజీలు: 10+4 వెల: 8.00



నేటి నుంచి మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన 2లో

ట్రంప్‌తో భేటీ వేళ పుతిన్‌ను అరెస్టు చేస్తారా? 5లో


# పోలీసులకు బాదుడు అలవాటా?






## ఘాటుగా విమర్శించిన హైకోర్టు

### ఓ పిటిషనర్ ఇప్పటికి నడవలేక పోతున్నాడని వ్యాఖ్య

### పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదని సలహా

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** పౌరులను అక్రమంగా నిర్బంధించి చితకబాదటం పోలీసులకు అలవాటుగా మారిందని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. న్యాయస్థానం లా న్యూస్ బులిటిన్ నేడు తెలిపిన సమాచారాన్ని అనుసరించి 2018లో పోలీసులు కొడితే పిటీషనర్ ఇప్పటికీ నడవలేని స్థితిలో ఉన్నారని న్యాయస్థానం వెల్లడించింది. కర్నూలు జిల్లా చిప్పగిరి గ్రామానికి చెందిన జయపాల్ యాదవ్‌ను కర్నూలు సీసీఎస్ పోలీసులు చితకబాదారని న్యాయస్థానం పేర్కొంది. ఎటువంటి కేసు అయినప్పటికి పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేందుకు వీల్లేదందని న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టులో పనిచేసే ఓ డ్రైవర్‌పై మంగళగిరి సిఐ తాజాగా దాడి చేశారని,గుంటూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా తాము జోక్యం చేసుకుంటే ఈ వ్యవహారంపై కేసు నమోదు చేశారని గుర్తు చేసింది. కేసు నమోదుకు జిల్లా ఎస్పీని పిలిపించి మాట్లాడాల్సి వచ్చిందని పేర్కొంది. డీజీపీతో మాట్లాడాక ఈ కేసులో దర్యాప్తు అధికారిని నియమించి,దాడికి పాల్పడిన సిఐని వీఆర్‌కు పంపారని తెలిపింది. పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది తనను చిత్రహింసలకు గురిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని జయపాల్ యాదవ్ 2016లో పోలీసులకు ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసి యేళ్లు గడుస్తున్నా సకాలంలో తుది నివేదిక దాఖలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. తన ముందు విచారణకు హాజరుకావాలని ఆదేశించాక కర్నూలుజిల్లా ఎస్పీ, సీసీఎస్ సిఐ దిగువ కోర్టులో ఈ ఏడాది అక్టోబర్ 14న తుది నివేదిక దాఖలు చేశారని ఆక్షేపించింది. ఆ నివేదికప్రతిని జయపాల్ యాదవ్‌కు >>2

# ఉద్యోగులకు వచ్చే నెల డిఎ



## శుభవార్త తెలిపిన సీఎం చంద్రబాబు

### ఉద్యోగనేతలతో చర్చల్లో ఒక డిఎ ఇచ్చేందుకు అంగీకారం

### ప్రతి నెల రూ.160 కోట్ల అదనపు భారం

### ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతి: సీఎం

**విజయవాడ, అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** దీపావళి పండుగ వేళ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ కానుక అందించింది. నవంబరు 1 నుంచి పెంచిన డీఏ చెల్లించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ సంఘాలు, మంత్రివర్గ ఉపసంఘంతో భేటీ అనంతరం ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. దీనికి ప్రతీ నెలా రూ.160 కోట్ల వ్యయం అవుతుందని సీఎం వెల్లడించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలీసులకు సరెండర్ లీవుల్లో ఒక ఇంస్టాల్ మెంట్ క్లియర్ చేస్తాం. 2 విడతల్లో ఈ చెల్లింపులు చేస్తాం. ఈ ఏడాది నవంబరులో ఒక విడత, 2026 జనవరిలో మరో విడతను చెల్లిస్తాం. 1 సరెండర్ లీవ్ చెల్లింపుల నిమిత్తం రూ.210 కోట్లు వ్యయం అవుతుంది. ఉద్యోగుల హెల్త్ కార్డు పూర్తి స్థాయిలో అమల్లో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. దీన్ని 60 రోజుల్లోగా పూర్తి చేసేలా కెబినెట్ సబ్ కమిటీ చర్యలు తీసుకుంటుంది. 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్ రిటైర్మెంట్ వరకు వినియోగించుకునే అవకాశం కల్పిస్తాం. చైల్డ్ కేర్ లీవ్స్ వినియోగంలో వయోపరిమితి లేదు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు క్లియర్ చేస్తాం. ఉద్యోగ సంఘాల భవనాలకు చెందిన ప్రాపర్టీ ట్యాక్స్ మాఫీ చేస్తాం. ఉద్యోగుల అందరి గౌరవాన్ని మరింత పెంచేలా కొన్ని నామన్ క్లేచర్లను రీ డెజిగ్నేట్ చేస్తాం అని స్పష్టం చేశారు.

**గత పాలనలో ఉద్యోగులూ బాధితులే**

"గత వ్యవస్థలో రాష్ట్రంతో పాటు ఉద్యోగులు కూడా బాధితులుగా మారారు. కనీసం ఉద్యోగులు తమ అభిప్రాయాలను కూడా చెప్పుకోలేని పరిస్థితిని గత పాలకులు కల్పించారు. ఉద్యోగుల బాధలు నాకు అర్థం అయ్యాయి. విధ్వంసాన్ని పూడ్చేందుకు 20 ఏళ్లు పడుతుందని చెప్పాను. ప్రతీ నెలా 1 తేదీనే ఉద్యోగులకు వేతనం చెల్లిస్తున్నాం, పెన్షన్ చెల్లింపులు చేస్తున్నాంరూ. రూ.15,921 కోట్ల బకాయిలు ఉద్యోగులకు క్లియర్ చేశాం. గతంలో పెట్టిన బకాయిలను రూ.23,556 కోట్లను సిస్టంలో అప్ లోడ్ చేశాం. రూ.9,371 కోట్ల పాత స్కీమ్‌లకు యూసీలు ఇచ్చాం. సూపర్ సిక్స్ లాంటి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇస్తున్నాం. ఉద్యోగులకు మరింత సంక్షేమం అందివ్వాలన్న మనసు కూటమి ప్రభుత్వానికి ఉంది. మా ప్రభుత్వం ఉద్యోగులతో కలిసి పని చేస్తుంది. వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం. పీఆర్సీ విషయం నాకు వదిలిపెట్టమని ఉద్యోగులకు చెప్పాను. ఉద్యోగ సంఘాల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ ఉంది. ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి వచ్చిన అంశాలపై నిర్ణయం తీసుకుంటాం. అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు ఉండాలనే ప్రభుత్వ ప్రయత్నం. ఇందులో ఉద్యోగులు కూడా భాగస్వాములే. గుంతలు పడిన రోడ్లు ఇతర రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గుంతల మయం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో గుంతలు పూడ్చి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాం. దీపావళికి ఉద్యోగులకు శుభవార్త చెప్పాలనే ఉద్దేశంతోనే వారితో భేటీ అయ్యాను. రాష్ట్రానికి ప్రధాన రథచక్రాలు ఉద్యోగులే. 16 నెలలుగా అందిస్తున్న సుపరిపాలన ద్వారా మాత్రమే ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తు న్నాయి. ఆర్టీసీ సహా కొన్ని శాఖల ఉద్యోగులు అందిస్తున్న సేవలు అద్వితీయంగా ఉన్నాయి. మళ్లీ ఈ రాష్ట్రం వెనుకబడకూడదనే ధ్యేయంతో పని చేస్తున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఉద్యోగులూ భాగస్వాములే**

"గత పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిచేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భాగస్వాములుగా ఉన్న ఉద్యోగులందరికీ ఎక్కడా ఇబ్బంది కలుగకూడదనే ప్రయత్నం చేస్తున్నాం. ఆర్థిక అంశాలపై ఎలాంటి దాపరికం లేదు. రాష్ట్రాభివృద్ధి యజ్ఞం చేస్తున్నాం. ఉద్యోగులతో కలిసే >>2

# పేదరికాన్ని పూర్తిగా పారద్రోలుతాం

## జిఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికి లాభమే: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయిలో నిలపాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రాన్ని జీరో పావర్టీగా తీర్చిదిద్దాటాన్ని తాము అత్యంత ప్రాధాన్యతాంశంగా భావిస్తున్నామన్నారు.రాష్ట్రానికి అత్యంత పటిష్టమైన ఆర్థిక ఆదాయ వనరుగా వ్యవసాయం,,మత్స్యరంగాలను తీర్చిదిద్దుతామన్నారు.పారిశ్రామిక,సాంకేతిక,,కృతిమ మేధో రంగాల్లో అత్యున్నత స్ధితి ఉంచుతామన్నారు.ఉపాధి,ఉద్యోగ కల్పన అవకాశాలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రధాని రాష్ట్ర పర్యటన విజయవంతం కావడం,అమరావతిలో సీఆర్డీఏ భవనం కార్యకలపాల ప్రారంభ.విశాఖలో గూగుల్ ఒప్పందం తదితరంశాలపై శనివారం సీఎం చంద్రబాబు అధికారులతో,మంత్రులు, టీడీపీ నేతలతో సమీక్షించారు.పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదు వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడం, అందరితో సమానంగా ముందుకు నడిపించడమని సీఎం చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన అని అన్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పని చేస్తోందని వెల్లడించారు. 16 నెలల్లో రూ.1 లక్ష కోట్లకు మించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఒకే దేశం - ఒకే పన్ను - ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయన్నారు. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా సంస్కరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు.



## పిజి వైద్యవిద్యలో కొత్తగా 106 సీట్లు

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, అక్టోబరు18, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నా యని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763బ్రాడ్ స్పెషాల్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి. కిందటేడాది >>2

# 359 'రూర్బన్' పంచాయతీలు



## పంచాయతీ కార్యదర్శుల్లో ఇక నాలుగంచెల వ్యవస్థ

### కార్యదర్శుల పోస్టులు పిడిఒగా మార్పు

### ఉద్యోగుల సర్వీసుల్లోనూ భారీ మార్పులు

### డిప్యూటీ సిఎం పవన్ ప్రతిపాదనలు అమలుకు సిద్ధం

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థలో ఏపీ ప్రభుత్వం కీలక సంస్కరణలు చేపట్టింది. పంచాయతీ కార్యదర్శుల్లో ప్రస్తుతం ఉన్న ఆరంచెల వ్యవస్థను నాలుగు అంచెల వ్యవస్థగా మార్పు చేయనున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.గ్రామాలను అభివృద్ధి చేసే సందర్భంగా వాటి పరిధి విస్తరణ, పలు సదుపాయాలకు కల్పన తదితరంశాలపై ప్రణాళిక బద్ధ వ్యవహరిస్తామని వెల్లడించారు. ఇటీవల సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల్లో నాలుగు అంచెల వ్యవస్థగా మార్పు చేసే అంశాన్ని విశ్లేషణాత్మక వివరించారు.ఆయన ప్రతిపాదన సీఎం ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని 26 జిల్లాల జిల్లా పంచాయతీ అధికారుల నుంచి సమగ్ర సమాచారాన్ని కూడా ఇప్పటికే ప్రభుత్వానికి చేరినట్లు సమాచారం, వచ్చే వారంలో దీనికి సంబంధించిన తుది ఉత్తర్వులు వెలువడనున్నాయని సమాచారం. నూతన వ్యవస్థలో గ్రామీణ స్థాయిలో అర్బన్ స్థాయి కలిగిన పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ పంచాయతీలుగా పరిగణిస్తారు. వీటిని రూర్బన్ (రూరల్, అర్బన్ - ఆర్ అర్బన్) పంచాయతీలుగా నిర్దేశించారు. ఈ పంచాయతీల కార్యదర్శిని రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా (ఆర్‌యుడిఒ) పిలుస్తారు. ప్రస్తుతం ఎ గ్రేడ్ పంచాయతీ కార్యదర్శులను ఆర్‌యుడిఒగా నియమిస్తారు. రూర్బన్ పంచాయతీలంటే పది వేల జనాభాపైన ఉండి మండల పరిధిలో అత్యధిక ఆదాయం కలిగి ఉండాలి. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 359 పంచాయతీలను ఇప్పటికే గుర్తించారు. ఈ పంచాయతీల కార్యదర్శులు గెజిటెడ్ హోదా కలిగి ఉంటారు. డిప్యూటీ ఎంపిడిఒలను కూడాఈ పంచాయతీలకు కార్యదర్శులుగా నియమించడానికి కసరత్తు జరుగుతోంది. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీల్లో నాలుగు స్థాయిలో కార్యదర్శులుగా పనిచేస్తున్నారు.వీరితోపాటు ఆరేళ్ల క్రితం సచివాలయాల్లో ఎంపిక అయిన పం చాయతీ కార్యదర్శులను ఐదు, ఆరు కేటగిరిలో ఉంచారు. ఆరో కేటగిరి కార్యదర్శి చాలా సచి వాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్‌గా కంప్యూటర్‌కు సంబంధించిన అంశాల్లో వినియోగిస్తున్నారు. మొత్తం ఆరెంచల వ్యవస్థను నాలుగు అంచెలుగా మారుస్తున్నారు.

**రద్దు కానున్న క్లస్టర్ విధానం:** ఈ మార్పులతో ఇప్పటి వరకు ఉన్న గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానం రద్దు కానుంది. ప్రస్తుతం ఉన్న 7,244 క్లస్టర్ పంచాయతీల విధానాన్ని రద్దు చేసి, 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా ఏర్పాటు >>2



## పండుగలా ధాన్యం సేకరణ

### మంత్రి నాదెండ్ల

**విజయవాడ, అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో శనివారం మంత్రి అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ సంయుక్తంగా నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ గత >>2

## ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం

### మళ్లీ భారీ వర్ష సూచన

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని,దీని ప్రభావంతో వచ్చే మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం.. ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.ఇది ఆతదుపరి 48 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతం, పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుండముగా బలపడే అవకాశం ఉందన్నారు.దీని ప్రభావంతో బుధవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారఆదివారం శ్రీకాకుళం, విజయనగరం,కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతాజిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం >>2





## బ్రహ్మోస్ కదిలితే

# పాక్ మసి

### దాయాది ప్రతి అంగుళం మన క్షిపణి రేంజ్‌లోనే

### రక్షణమంత్రి రాజ్‌నాథ్ హెచ్చరిక

**లక్నో, అక్టోబరు 18:** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ మిస్సైల్ పరిధిలోనే ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. లక్నోలోని సరోజిని నగర్‌లో ఉన్న బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన రాజ్‌నాథ్ అక్కడ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ >>2

# ఓ కుటుంబం కులబహిష్కరణ!

### కట్టుబాట్లు తప్పి కుమారునికి పెళ్లి నిశ్చయించారని కులపెద్దల ఆగ్రహం

### జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధిత ఎంబిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్

**ఉరవకొండ, అక్టోబరు 18 ప్రభాతవార్త:** సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతూ ప్రపంచమే ఒక కుగ్రామంగా మారుతున్న ఈరోజుల్లో ఉరవకొండలో జరిగిన అనాగరిక, అమానుష ఘటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. విద్యావంతుడైన తన కుమారుడికి మంచి చదువుకున్న అమ్మాయిను చూసి పెళ్లి చేయాలని ఆ తండ్రి నిర్ణయించి నిశ్చితార్థం చేయడమే నేరమైంది. ఉన్న ఊరు, కట్టుబాట్ల మేరకు కాకుండా బయటి ఊరికి వెళ్లి ఎలా వివాహాన్ని నిశ్చంచావంటూ సదరు కుటుంబాన్ని కుల పెద్దలు కులం నుంచి 12 సంవత్సరాలు బహిష్కరించడం సంచలనం రేకెత్తిస్తోంది. ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివాసముంటున్న మాజీ వార్డు సభ్యులు, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్ కుటుంబానికి జరిగిన అన్యాయం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితుడు తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను సైతం ఆశ్రయించడం ఆసక్తికరంగా మారింది. బాధిత జోగి వెంకటేష్ తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివాసముండే వ్యవసాయం ద్వారా జీవనం సాగిస్తున్న ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్ ఎంసీఏ వరకు చదివిన తన కుమారుడికి కర్నాటక రాష్ట్రంలోని స్థిరంగా ఉండే కుటుంబంలో చదువుకున్న అమ్మాయితో వివాహం చేయడానికి నిశ్చయించారు. ఈ విషయం కులంలోని పెద్దలకు నచ్చకపోవడంతో నీవు కట్టుబాట్లు తప్పి మన గుంపులో అమ్మాయిను కాకుండా వేరే గుంపులోని సంబంధాలు కలుపుకోకూడదంటూ కులం నుండి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఖంగుతిన్న బాధిత జోగి వెంకటేష్ నేను మన కులానికి చెందిన అమ్మాయితోనే నా కుమారుడికి పెళ్లి చేయాలనుకోవడం ఎలా తప్పవుతుందని పెద్ద మనుషులను ప్రశ్నించారు. దీంతో పెద్ద మనుషులు ఉద్యాల గ్రామంలో గత నెల 17న పంచాయతీ పెట్టి నీవు అక్కడికి రావాలని ఆదేశించగా ఆయన అక్కడికి పలువురు పెద్ద మనుషులతో కలిసి వెళ్లగా వివాహ నిశ్చయ తాంబూలాల సమయంలో తన వెంట వచ్చిన కుటుంబాలు సైతం కట్టుబాట్లు తప్పాయంటూ వారినుండి 1,200 రూపాయలు చొప్పున తప్పు కట్టించుకున్నారు. ఎవరూ తప్పు చేయకున్నా కేవలం తన వెంట వచ్చినందుకు తప్పు ఎలా వసూళు చేస్తారని తాను ప్రశ్నించగా నీవు పెళ్లి చేయాలని నిర్ణయించిన కుటుంబం జోగి కులం అని ఎలా నిరూ పిస్తావని చెప్పారని దీంతో >>2

# నాగార్జునసాగర్‌లో గవర్నర్ నజీర్ పర్యటన

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త అక్టోబరు 18:** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ శనివారం కుటుంబ సమేతంగా నాగార్జునసాగర్ ను సందర్శించారు.వీరి రాక సందర్భంగా స్థానికంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ముందుగా వీరు స్థానికంగా ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్లే గ్రౌండ్లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చేరుకోగానే వీరికి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా >>2

## నేటి నుంచి 24 వరకు

# మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన

### ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం

### సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్‌షోలకు హాజరు

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్,విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్దమయ్యారు. ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ దేశాల్లో పర్యటిస్తూ ఇతర రాష్ట్రాల్లో కూడా పర్యటిస్తూ వచ్చిన ఆయన కీలక పెట్టుబడులను సైతం సాధించగలిగారు. ఇక తాజాగా మరోసారి విదేశీ పర్యటనకు వెళ్ళనున్నారు. ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించబోతున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రాం లో పాల్గొనాల్సిందిగా ఇటీవలే ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా హైకమీషనర్ పిలిప్ గ్రీన్ ఏపీ మంత్రి నారా లోకేష్‌కు ఆహ్వానం పంపించారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా గవర్నమెంట్ ,స్పెషల్ విజిట్ ప్రోగ్రాంలో భాగస్వామ్యం కావాల్సిందిగా నారా లోకేష్ పంపిన ఆహ్వానంలో పేర్కొంది. దీంతో,రేపటి నుంచి ఈ నెల 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించి. వివిధ యూనివర్సిటీలను సందర్శించనున్నారు. ఏపీ విద్యాశాఖమంత్రి...ఆయా యూనివర్సిటీల్లో ఆధునాతన విద్యావిధానాలపై అధ్యయనం చేయనున్నారు. మరోవైపు,వచ్చే నెల అంటే నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా నిర్వహించే సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ విజయవంతం చేయాలని కోరుతూ రోడ్‌షోలో పాల్గొననున్నారు. కూటమి సర్కార్ ఏర్పడిన తర్వాత విద్యాశాఖలో కీలక మార్పులు చేసిన మంత్రి నారా లోకేష్ ఈ పర్యటన తర్వాత మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అంశం ఉందనే చర్చ సాగుతోంది. పెట్టుబడులే లక్ష్యంగా పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ విదేశాలకు వెళ్తున్నట్లు సమాచారం.



సిఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రం అందిస్తున్న కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి

## అమీన్ పీర్ దర్గా ఉర్సుమహోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

### ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి

**విజయవాడ,అక్టోబరు18, ప్రభాతవార్తప్రతినిధి:** కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హాజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో అమీన్‌పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీఖాన్,బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## హోంమంత్రి, టిటిడి ఉద్యోగుల పేరుతో భక్తులకు బురిడీ

**సేవాటిక్కెట్లు ఇప్పిస్తానని రూ.4.10లక్షలు మోసం**

**తిరుమల,అక్టోబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు, సేవా టిక్కెట్లు ఇప్పిస్తానని హోంమంత్రి,టిటిడి ఉద్యోగుల పేరుతో భక్తులను దళారీ మోసం చేస్తున్నాడు. హైదరాబాద్‌కు చెందిన భక్తుడి నుండి ఏకంగా 4.10లక్షలు రూపాయలు గూగుల్‌పే, ఫోన్‌పే ద్వారా వసూలుచేసి ఆ తరువాత సెల్‌ఫోన్ స్విచ్చాప్ చేసేసి పరారయ్యాడని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీవారి సేవా టిక్కెట్లు ఇప్పి స్తానని దళారీ అశోక్ తెలంగాణ హైదరాబాద్‌కు చెందిన బజ్రంగ్ ఆమన్‌గోయల్‌ను దళారీ నమ్మించాడు. నిజమేనని నమ్మిన గోయాల్ అతనికి అడిగిన 4.10లక్షలు రూపాయలు నగదును పంపాడు. చివరకు దర్శనాలు చేయించకపోగా సేవా టిక్కెట్లు ఇప్పించలేదు. దీంతో మోసపోయామని గ్రహించి టిటిడి విజిలెన్స్ వింగ్‌కు ఫిర్యాదు చేశాడు. విజిలెన్స్ ఫిర్యాదుతో తిరుమల వన్ టౌన్ పోలీసులు కేసునమోదు చేశారు. ఇలాంటి దళారీల పట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి తెలిపింది.

# 359 'రూర్బన్' పంచాయతీలు

>> చేస్తారు. గ్రామ పంచాయతీలకు గ్రేడింగ్ విధానం కొత్తగా తీసుకొస్తున్నారు. నూతనంగా ఏర్పాటు కానున్న రూర్బన్ పంచాయతీలకు రూరల్ అర్బన్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగా గ్రేడ్1 కార్యదర్శులను నియమిస్తారు. రూర్బన్ పంచాయతీలు కాకుండా మిగిలిన పంచాయతీలను మూడు గ్రేడులుగా పునర్వర్గీకరణ చేస్తారు. ఈ మేరకు పంచాయతీల్లోని ఉద్యోగులు, అధికారుల పోస్టుల అప్‌గ్రేడేషన్, పునర్వ్యవస్థీకరణకు జిల్లాల నుంచి ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదనలు స్వీకరించింది. ఆయా పోస్టులకు ప్రత్యేక స్కేల్స్ నిర్ణయించింది. అదనపు ఆర్థిక భారం లేకుండా అధికారుల పేర్లు, హోదాను మార్పు చేయనున్నారు. ఇక మీదట పంచాయతీ సెక్రటరీ పోస్టు పేరును పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (పిడిఒ)గా మార్చనున్నట్లు సమాచారం.

జూనియర్ అసిస్టెంట్ పోస్టుల అప్‌గ్రేడేషన్‌లో భాగంగా 1,097 సాంక్షన్డ్ స్ట్రెంగ్త్ నుండి 359 జూనియర్ అసిస్టెంట్/జూనియర్ అసిస్టెంట్‌కమ్‌బిల్ కలెక్టర్ పోస్టులను సీనియర్ అసిస్టెంట్ పోస్టులుగా ఉద్యోగోన్నతి కల్పించి రూర్బన్ పంచాయతీల్లో నియమిస్తారు ఉద్యోన్నతులకు శిక్షణ తప్పనిసరి చేసింది. ఇందులో భాగంగా ఇంటర్‌కేడర్ ఉద్యోగోన్నతులకు రెండు వారాల సంస్థాగత శిక్షణ, ఒక సంవత్సరం ఆన్‌జాబ్ శిక్షణ అవసరమని నిర్ణయించింది. వేతన స్కేలు మార్పు లేకుండా మినిస్టీరియల్ సిబ్బందికి ఫీల్డ్ అనుభవం, ఎగ్జిక్యూటివ్ సిబ్బందికి ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ ఇస్తారు. కొత్తగా డిప్యూటీ ఎంపిడిఒలను ఎంపిక చేయనున్నారు. ఇందులో భాగంగా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఫౌండేషన్ శిక్షణ పూర్తయిన తర్వాత కనీసం మూడు సంవత్సరాల పాటు రూర్బన్ పంచాయతీల్లో పిడిఒలుగా సేవలందించాలని, గ్రామ పంచాయతీల పర్యవేక్షణలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వీరు పాటుపడాలని నిర్ణయించారు. పంచాయతీల్లో డెడికేటెడ్ ఐటి విభాగం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సర్‌ప్లస్ డిజిటల్ అసిస్టెంట్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బందిని ఉపయోగించి గ్రామ పంచాయతీ రికార్డులను, పరిపాలనా ప్రక్రియలను డిజిటలైజ్ చేయిస్తారు. వర్క్‌ఫ్లో ఆటోమేషన్, రియల్‌టైమ్ పర్యవేక్షణకు ఒక డెడికేటెడ్ ఐటి విభాగాన్ని ఏర్పాటు చేయడానికి డిజిటల్ అసిస్టెంట్ల సేవలను వినియోగించుకుంటారు. కొత్త విధానం ప్రకారం గ్రామ జనాభా, ఆదాయానికి తగ్గ సిబ్బంది అందుబాటులో ఉండేలా పంచాయతీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించనున్నారు. వార్షికాదాయం ఆధారంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వర్గీకరించిన క్లస్టర్ విధానానికి స్వస్తి పలికారు. కొత్త విధానంలో మొత్తం పంచాయతీలను స్పెషల్‌తోపాటు మరో మూడు గ్రేడ్లుగా విభజించనున్నారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారి పీడీఓగా పేరు మార్చుతున్నారు. కొత్త విధానంలో ప్రజలకు మెరుగైన సేవలతో పాటు సిబ్బందికి ఎప్పటికప్పుడు పదోన్నతులు లభించనున్నాయి.వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 7 వేల 244 క్లస్టర్ల స్థానంలో 13 వేల 351 గ్రామ పంచాయతీలు స్వతంత్రంగా పని చేసేందుకు వీలుగా చేసిన ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించడంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది. కొత్త వ్యవస్థలో మొత్తం 13 వేల 351 మంది కార్యదర్శులు ఉంటారు. స్పెషల్ గ్రేడ్ పంచాయతీల్లో 359, ప్రథమ గ్రేడ్ పంచాయతీల్లో 3 వేల 82, ద్వితీయ గ్రేడ్ పంచాయతీల్లో 3వేల 163, తృతీయ గ్రేడ్ పంచాయతీల్లో 6 వేల 747 మంది సిబ్బంది ఉంటారు. వీరికి అనుబంధంగా స్పెషల్ గ్రేడ్‌లో 18 మంది, ప్రథమ గ్రేడ్‌లో 17 మంది, ద్వితీయ గ్రేడ్‌లో 8 మంది, తృతీయ గ్రేడ్‌లో ఆరుగురు సిబ్బంది సేవలందిస్తారు.

10 వేలకు పైగా జనాభా, కోటి రూపాయల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం కలిగిన పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ విభాగంలో చేర్చనున్నారు. అలాగే 5 వేలకు పైగా జనాభా కలిగిన గిరిజన ప్రాంతం కూడా స్పెషల్ గ్రేడ్ కిందికే రానుంది. 3 వేల నుంచి10 వేల లోపు జనాభా ఉండి, 30 లక్షల నుంచి కోటి వార్షిక ఆదాయం ఉండే మండల కేంద్రంలోని పంచాయతీని ప్రథమ గ్రేడ్‌గా పరిగణించనున్నారు. 2 వేల 500 నుంచి 5 వేల జనాభా ఉండే మండల కేంద్ర గిరిజన పంచాయతీనీఈ కేటగిరీలోకే చేర్చనున్నారు. 2 నుంచి 3 వేలలోపు జనాభా ఉండే పంచాయతీని, 15 వందల నుంచి 2 వేల 500 లోపు జనాభా ఉండే గిరిజన పంచాయతీని ద్వితీయ గ్రేడ్‌గా పరిగణించనున్నారు. ఇక 2 వేల లోపు జనాభా కలిగిన పంచాయతీలు, 15 వందల లోపు జనాభా కలిగిన గిరిజన పంచాయతీలను తృతీయ గ్రేడ్ కేటగిరీలోకి చేర్చనున్నారు.స్పెషల్, గ్రేడ్1 పంచాయతీలను పట్టణ తరహా సేవలందించే రూర్బన్ వ్యవస్థగా తీర్చిదిద్దనున్నారు. వీటిలో పురపాలక తరహాలో పరిపాలన, గ్రామీణ ప్రణాళిక, ప్రజారోగ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, ఇంజినీరింగ్ విభాగాలు ఏర్పాటు చేస్తారు. పురపాలక తరహాలోనే ఇళ్లు, భవనాల నిర్మాణానికి అనుమతులు, అక్రమ నిర్మాణాల నియంత్రణకు పంచాయతీల్లో కంట్రీ ప్లానింగ్ ఎగ్జిక్యూటివ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రణాళిక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గ్రేడ్1 పంచాయతీల్లో పనిచేస్తున్న 359 మంది కార్యదర్శుల వేతనశ్రేణి పెంపుతోపాటు డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్యాడర్‌లో పదోన్నతి కల్పించనున్నారు. వీరిని రూర్బన్ పంచాయతీల్లో నియమిస్తారు. వీరితో పాటు 359 మంది జూనియర్ అసిస్టెంట్‌కమ్ బిల్ కలెక్టర్ల శ్రేణిని పెంచి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించనున్నారు. మినిస్టీరియల్, క్షేత్రస్థాయి సిబ్బంది పోస్టుల మధ్య పరస్పర ఉద్యోగోన్నతులకు అవకాశం కల్పించనున్నారు.

## రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు వినతి

### పరిశీలిస్తామని హామీ ఇచ్చిన సీఎం

**అనంతపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త బ్యూరో:** ఏపీ వెటరన్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు శనివారంమంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి, రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టమని కోరారు. జర్నలిస్టుగా 20 ఏళ్ల అనుభవం ఉండి, 58 సంవత్సరాలు పూర్తి చేసినవారు రాష్ట్రంలో 500 మందికి మించి ఉండరని తెలిపారు. ఈ పథకం వల్ల ప్రభుత్వానికి పెద్ద ఆర్థిక భారం ఉండదని చెప్పారు. దేశంలో 19 రాష్ట్రాలలో ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రిటైర్ అయిన జర్నలిస్టుల పరిస్థితిని, ఇతర రాష్ట్రాలలో ఇస్తున్న పెన్షన్ వివరాలు, వాటికి సంబంధించిన జీవోలతో కూడిన ఒక వినతి పత్రాన్ని సీఎంకు అందజేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. పరిశీలిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో ఏపీ వెటరన్ జర్నలిస్టుల యూనియన్ గౌరవాధ్యక్షులు శిరందాసు నాగార్జున రావు, జనరల్ సెక్రటరీ జి.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కాకర్ల వెంకటరత్నం, జి.రామారావు, ట్రెజరర్ ఎంపీ రామారావు తదితరులు ఉన్నారు .



నాగార్జునసాగర్ పర్యటనకు విచ్చేసిన గవర్నర్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

# చిన్నారి వరల్డ్ రికార్డు

## అలవోకగా సంస్కృత శ్లోకాల పఠనం




**శ్రీకాకుళం, అక్టోబరు 18 ప్రభాతవార్త:** సంస్కృత శ్లోకాలను రెండేళ్లు కూడా నిండని చిన్నారి అలవోకగా చెప్పేసి నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. శ్రీకాకుళంజిల్లా పలాసకాశీబుగ్గకు చెందిన సీర సంజీవ్, డాక్టర్ వడిశ శాంతిల కుమార్తె సీర మయూరి (22నెలలు) అద్భుత ప్రదర్శన కనబర్చి ఏకధాటిగా 15కు పైగా శ్లోకాలను ఆలపించి నోబుల్ వరల్డ్ రికార్డ్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కైవసం చేసుకుంది. వృత్తిరీత్యా మయూరి తల్లిదండ్రులు హైదరాబాద్‌లో ఉంటున్నారు. చిన్నతనం నుంచే శ్లోకాలు, పద్యాలు పాడేది. ఆమెలోని ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ఆమెకు శ్లోకాల పఠనంలో తర్ఫీదు నిచ్చారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మయూరి 15 శ్లోకాలు వినిపించింది. అత్యంత పిన్నవయసులో ఈ ఘనత సాధించినందుకు గానూ నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. దీంతో పాటు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డుల్లోనూ ఆమె పేరు నమోదైంది. ఇటీవల ఈ చిన్నారికి నిర్వాహకులు ధ్రువపత్రాన్ని అందించారు.

# పోలీసులకు బాదుడు అలవాటా?

>> అందచేయాలని పోలీసులను ఆదేశిస్తూ విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్,సీసీఎస్ ఇనస్పెక్టర్‌కు తదుపరి విచారణకు హాజరు నుంచి మినహాయింపునిచ్చారు. కర్నూలు సెంట్రల్ క్రైం స్టేషన్ (సీసీఎస్) పోలీసులు తనను అక్రమంగా నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని, భాధ్యులైన పోలీసులపై కేసు నమోదు చేసేలా ఆదేశించాలని,చిప్పగిరి గ్రామానికి చెందిన గొల్ల జయపాల్ యాదవ్ 2016లో హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఆ తర్వాత కేసు నమోదు చేసిన పోలీసులు కర్నూలు ఎస్ఐ ఇచ్చిన నివేదికను పరిగణలోకి తీసుకొని అది తప్పుడు కేసుగా పేర్కొంటూ 2018లో ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల విచారణ జరిపిన జస్టిస్ బట్టు దేవానంద్...ఏ వివాలను ఆధారం చేసుకుని తప్పుడు కేసుగా తేల్చారన్న వివరాలు కోర్టు ముందు ఉంచలేదన్నారు. తుది నివేదికను దిగువ కోర్టులో దాఖలు చేయకపోవడంపై వివరణ ఇచ్చేందుకు ఎస్పీ,సీసీఎస్ ఇనస్పెక్టర్‌ను తమ ముందు హాజరుకావాలని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన విచారణకు వారిరువురూ హాజరయినట్లు సమాచారం, పిటీషనర్ తరపున సీనియర్ న్యాయవాది వి.రఘునాత్ పోలీసుల తరపున జయంతి వాదనలు వినిపించారు.

# ఓ కుటుంబం కులబహిష్కరణ!

>>తమ కుల ఆచారం ప్రకారం కర్నాటక రాష్ట్రం మొలకల్‌మూర్‌లో సూగేశ్వరస్వామి మఠంలో మన కుటుంబ వివరాల గ్రంథంను పరిశీలించండని కోరానని జోగి వెంకటేష్ తెలిపారు. ఈనెల 9వ తేదీన కుల పెద్దలు మఠంకు వెళ్లి వాటిని పరిశీలించగా తాను సంబంధం కలుపుకుంటున్న వారిది కూడా జోగి కులంగా నిర్ణయించారన్నారు. అయితే చాలా సంవత్సరాలుగా మన 6 గ్రామాల కులస్థులతోనే పెళ్లి చేసుకుంటున్నాము కనుక కొత్తవారితో మన కులం అయినా సంబంధాలు కలుపుకోవద్దని చెబుతూ తన కుటుంబంతోపాటు తన వెంట వచ్చిన వారిని కూడా కుల బహిష్కరణ చేశారని బాధిత జోగి వెంకటేష్ తెలిపారు. తన ఇంట్లో పెళ్లిళ్లు, చావులకు కనీసం తన ఇంటిలో మంచినీళ్ల తాగినా, భోంచేసినా వాళ్ల ఒక లక్ష రూపాయలు తప్పు చెల్లించి 12 సంవత్సరాలు కులబహిష్కరణకు గురి కావాల్సి వస్తుందని తన కుటుంబాన్ని 12 సంవత్సరాలు బహిష్కరించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈక్రమంలో బాధితుడు జోగి వెంకటేష్ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈనెల 13వ తేదీన పిర్యాదు చేయగా వారు విచారణకు ఆదేశించినట్లు సమాచారం. దీపావళి పండుగ తరువాత ఈ విషయమై అధికారులు విచారణ చేసి తగిన ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిసింది.

# బ్రహ్మోస్ కదిలితే పాక్ మసి

>> సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారిందన్నారు. ఇది దేశ విశ్వాస సామర్థ్యాన్ని పెంచిందన్నారు. కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో తయారీ అయిన ఫస్ట్ బ్యాచ్ క్షిపణులకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పచ్చజెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నుంచి ఫస్ట్ బ్యాచ్ మిస్సైల్ సిస్టమ్ విజయవంతంగా తయారీ అయ్యినట్లు తెలిపారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను మే 11వ తేదీన ప్రారంభించారు. మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. విజయవంతంగా టెస్టింగ్ జరిగిన తర్వాత, ఆ మిస్సైళ్లను భారత సైనిక దళాలు మోహరించనున్నాయి. లక్నోలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాఠక్, మంత్రి నంద గోపాల్ గుప్తా నంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పండుగలా ధాన్యం సేకరణ

>> ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గన్ని బ్యాగులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గన్ని బ్యాగ్స్ సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక ఓపీశి విడుదల చేస్తామని తెలిపారు. ఎస్ఓపీ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులను మంత్రి తెలిపారు.. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. పీడీఎస్ కు 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షి స్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం "ఫార్మర్ ఫ్రెండ్లీ" విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు. రైతులు సులభంగా వాట్సాప్‌లో హాయ్" పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుండి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ , సివిల్ సప్లై కార్పొరేషన్ జుది లీదీ ఢిల్లీ రావు వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, విజయ్ కుమార్ యాదవ్, ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై , వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పిజి వైద్యవిద్యలో కొత్తగా 106 సీట్లు

>> చివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి) కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్26, ఎనస్థీషియా 12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసి మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీజీ సీట్లు తొలిసారిగా వచ్చాయి. మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల16, రాజమహేంద్రవరం16, విజయనగరం12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్ఎంసి కేటాయించింది. గుంటూరు మెడికల్ కళాశాలలో రేడియోలజీ 4, ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్ లో 4 చొప్పున సీట్లు వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు 15, కడప 7, కర్నూల్ 4, శ్రీకాకుళం కళాశాలకు 8 చొప్పున సీట్లు అదనంగా వచ్చాయి. రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కు కేంద్ర ప్రభుత్వంతో ఉన్న పరిచయాలు కూడా రాష్ట్రానికి అధిక సంఖ్యలో సీట్లు వచ్చేందుకు దోహద పడ్డాయి.తిరుపతి స్విమ్స్ మరో 13 పీజీ వైద్య విద్యలో సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం తెలిపింది. ఎనస్తీషియా, ఈఎన్టీ, గైనిక్, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్ కోర్సుల్లో ఈ సీట్లు ఉన్నాయి.

## అఫ్ఘాన్‌పాక్ యుద్ధం ఆపడంనాకో లెక్కకాదు: ట్రంప్

**వాషింగ్టన్, అక్టోబరు 18:** అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రతరమయ్యాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్ అఫ్ఘాన్‌పై వైమానిక బాంబు దాడులు చేసింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. రెండుదేశాలమధ్య యుద్ధం ఆపడం దాడులు కట్టడిచేయడం తనకో లెక్కకాదని చాలా సులువు అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే డ్యురాండ్ లైన్ వెంబడి అఫ్ఘాన్‌లోని పాక్టికా ప్రావిన్స్‌లోని పలు ప్రాంతాల్లో పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు అఫ్ఘాన్ దేశవాళి క్రికెటర్లు సహా మొత్తం పది మంది మరణించారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.

## వారం - వర్జ్యం

19-10-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
త్రయోదశి మ.1.54
ఉత్తరఫల్గుణి సా.5.51
వర్జ్యం : రా.3.07-తె.4.52
దు.సా.4.07-సా.4.54
శుభసమయం:ఉ.6.00-7.00,సా.7.00-8.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. తొందరపాటు వద్దు.

**వృషభం:**కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ఃవాహసౌఖ్యం.

**మిథునం:** సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు.

**కర్కాటకం :**పరిశ్రమలలో ఎదురైన ఆటంకాలు పరిష్కార దశకు వస్తాయి.

**సింహం:**క్రయ విక్రయాలలో ఃలాభాలు రావు. ఉద్యోగులకు బదిలీలు.

**కన్య :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల :** బాధ్యతాయుతంగా ప్రవర్తించి కార్యాలయంలో గౌరవాన్ని పెంపొందించుకుంటారు.

**వృశ్చికం:** జీవితభాగస్వామితో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి.

**ధనుస్సు:** తరచు దూర ప్రాంత ప్రయాణాలు చేయవలసి రావడం వలన శ్రమ అధికమవుతుంది.

**మకరం:** నిలకడ లేని గెలుపు కన్న దైవాన్ని బాగా నమ్ముకొని లాభపడుతారు.

**కుంభం:** మిత్ర వర్గంతో కలిసి చర్చలు సాగిస్తారు, వ్యాపారానుకులత బాగుంటుంది.

**మీనం :** అధిక సర్దుబాటులు ఎంతో నేర్పుగా చేస్తారు. అనేక విషయాలలో సంయమనం పాటిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వచ్చే నెల డిఎ

>>రాష్ట్రాన్ని తదుపరి అభివృద్ధి స్థాయికి తీసుకెళ్లగలం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మరోవైపు సీఎంతో భేటీకి ఏపీఎన్జీవో, ఏపీజేఏసీ అమరావతి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, సచివాలయ ఉద్యోగ సంఘం సహా ఉపాధ్యాయ సంఘాల నేతలు హాజరయ్యారు. అటు మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహార్, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## అల్పపీడనం

>> ఉందన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శనివారంసాయంత్రం 5గంటలకు విజయనగరం(జి) నెల్లిమర్లలో 49.7మిమీ, కృష్ణా(జి) ఘంటసాలలో 44.7మిమీ, తిరుపతి(జి) 27.7మిమీ వర్షపాతం నమోదైందని తెలిపారు.

## నాగార్జునసాగర్‌లో గవర్నర్ నజీర్ పర్యటన

>> త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్‌లు గవర్నర్ దంపతులకు పుష్పగుచ్చమిచ్చి ఘన స్వాగతం పలికారు ఆ తర్వాత వీరు పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం నేరుగా స్థానిక లాంచి స్టేషన్ కు బయలుదేరి నాగార్జున కొండను సందర్శించి అక్కడ పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం తెలంగాణ పర్యాటక శాఖ విజయ విహార్ గెస్ట్ హౌస్ లో బస చేసి తిరిగి ఆదివారం ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుద్ధవనాన్ని సందర్శించి మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్రప్రదేశ్ బయలుదేరనున్నారు.

## పిఎం కిసాన్ పక్కదారి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ కింద ఇచ్చే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది లబ్ది పొందుతున్నారు. ఇప్పటికే 20 సార్లకు పైగా కేంద్రం ఈ నిధుల్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. కేంద్రం ఇస్తున్న డబ్బులకు తమ వంతుగా కొంత డబ్బులు జమ చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇస్తున్నాయి. అయితే ఇందులోనూ అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో కేంద్రం అప్రమత్తమైంది. దీంతో పీఎం కిసాన్ నిధుల లబ్దిదారుల ఖాతాల్ని పరిశీలిస్తోంది. ఇందులో 31 లక్షల ఖాతాలపై కేంద్రం అనుమానాలు వ్యక్తం చేసింది. వీటిలో తాజాగా దాదాపు 19.02 లక్షల మంది లబ్దిదారుల ఖాతాల్ని తనిఖీ చేయగా వీటిలో దాదాపు 93 శాతం ఖాతాల్లో అంటే 17.87 లక్షల మంది అనర్హత లేని భార్యా భర్తలైన లబ్దిదారులు ఇద్దరూ వేర్వేరుగా ఈ పథకం కింద వస్తున్న డబ్బుల్ని అక్రమంగా తీసుకుంటున్నట్లు తేలింది.



# స్వచ్ఛతలో దేశంలోనే ఉత్తమం శ్రీకాకుళం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధి అసరవల్లి నుండి ఖాజీపేట రహదారిలో స్వచ్ భారత్, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలసి పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్డును ఆనుకుని మొక్కను నాటారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం మొత్తం మూడవ శనివారం స్వచ్ఛంధ్ర కార్యక్రమం పంచాయితీ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ జరుగుతూ లక్ష్యాల సాధన దిశగా సాగుతోందని స్పష్టం చేశారు. స్వచ్ఛత మన నిజ జీవితంలో భాగం కావాలని మన ప్రతీ ఆలోచనలో కూడా స్వచ్ఛత ఉండాలని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. నేడు వాయు కాలుష్య నివారణ థీమ్‌తో స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరుగుతోందని, పట్టణీకరణ పెరిగిన నేపథ్యంలో వాయు కాలుష్యం కూడా పెరుగుతూ ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఢిల్లీ ఈ తరహా వాయు కాలుష్య ఇబ్బందితో బాధపడుతూ ఉందని తెలిపారు. ఇప్పటికే ఈ సమస్యపై మేల్కొని కాలినడక, సైకిల్ వాడకంపై దృష్టి సారించాలని కోరారు. డస్ట్ పొల్యూషన్ కూడా వాయు కాలుష్యానికి మరో కారణం అని, నిర్మాణాలు చేపట్టే సమయంలో చుట్టూ పరదాలతో కప్పి ధూళిని నియంత్రించాలని కోరారు. తల్లి పేరుపై ఓ చెట్టు నాటాలి అనే బృహత్తర కార్యక్రమానికి ప్రధాని మోదీ పిలుపునిచ్చారనీ, మన కుటుంబాలలో జరిగే శుభకార్యాలలో సైతం పర్యావరణ హితమైన కార్యక్రమాలు చెయ్యడం అలవాటు చేసుకోవాలని కోరారు. గత సీజన్లో శ్రీకాకుళంలో ఇరవై ఐదు లక్షలలో పైగా మొక్కలను నాటడం జరిగిందని, ఇవి సమీప భవిష్యత్తులో మంచి ఫలితాలు ఇస్తాయని స్పష్టం చేశారు. శనివారం అరసవల్లి పరిసరాల్లో స్వచ్ఛతహి సేవ కార్యక్రమం ద్వారాఇటు పర్యావరణం బాగు అవ్వడంతో పాటు మైదానం కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దేశంలోనే టాప్ 10లో శ్రీకాకుళం నిలవాలనే లక్ష్యంతో ముందుకు వెళ్దామని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలో సైక్లింగ్ ట్రాక్‌లు అందుబాటులోకి తీసుకువచ్చి ఇటు పర్యావరణానికి, అటు ఆరోగ్యానికి మేలు కలిగేలా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సండేను అందరూ సైకిల్‌డేగా మార్చుకోవాలని కోరారు. గూగుల్ విశాఖకు రావడం చారిత్రాత్మకం అన్న రామ్మోహన్ నాయుడు ఈ విషయంలో కొందరు విమర్శలు చేస్తుండటం బాధాకరం అని అన్నారు. ఇండస్ట్రియల్ హబ్‌గా మారడం ద్వారా పవర్ ఇండస్ట్రీ, ఫుడ్ ఇండస్ట్రీ, టూరిజం ఇండస్ట్రీలు కూడా ఏర్పాటు అవుతాయని, తద్వారా 1.88 వేల మందికి ఉద్యోగాల కల్పన సాధ్యం అవుతుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. అన్ని జిల్లాలకు సమాంతరంగా ఐటి విప్లవం విస్తరిస్తోందని, నా వరకు కూడా జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పలాస విమానాశ్రయ ఏర్పాటు కోసం అందరితో కలసి ముందుకు వెళ్తున్నామని అందరికీ న్యాయం చేసే అడుగు ముందుకు వేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఈఓ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం సూత్రధారులు, పాత్రధారులకు చుక్కలు చూపిస్తాం : మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మద్య నిషేధం అమలు చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని చెప్పి, కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైకాపాదని ధ్వజమెత్తారు. పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదన్నారు. రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం అతని అజ్ఞానానికి నిదర్శనమని దుయ్యబట్టారు. డిజిటల్ పేమెంట్లు ఎవరి హయాంలో లేకుండా చేశారో ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఇండెంట్ ప్రకారమే మద్యం సరఫరా చేస్తారనే కనీస జ్ఞానం లేదా? అని ప్రశ్నించారు. గత ఐదేళ్ళు కల్తీ మద్యం అమ్మిందెవరో ప్రజలు గుర్తించే వైకాపాను తరిమికొట్టారని తెలిపారు. ములకల చెరువు, ఇబ్రహీంపట్నం ఘటనల విచారణ పారదర్శకంగా జరుగుతోందని వెల్లడించారు. సిట్ విచారణను కూడ తప్పుదోవ పట్టించేలా వైకాపా సోషల్ మీడియా కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు అంగీకరించాడన్నారు. ప్రభుతాన్ని అస్థిరపర్చేందుకే కల్తీ మద్యం తయారుచేసినట్లు అంగీకరించాడని వ్యాఖ్యానించారు. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం 2014-19లోనే తీసుకొచ్చామని గుర్తు చేశారు.

## ఎపిఎస్ఐడిసిలో 8 సబ్ డివిజన్ల మూసివేత

### ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విజయవాడ,అక్టోబరు 18,పభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ పరిధి లోని 8 సబ్‌డివిజన్‌లను మూసివేసేందుకు వీలుగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇందులో పనిచేస్తున్న రెగ్యులర్ సిబ్బంది ఎస్ఈ క్యాడర్ వరకు ఉన్నవారిని, పొరుగుసేవల సిబ్బందిని జలవనరుల శాఖ ఛీఫ్ ఇంజనీర్ (సీఈ)లకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కొవ్వూరు, రాజమహేంద్రవరం, మాచర్ల, చిలకలూరిపేట, నందిగామ, జగ్గయ్యపేట, అనంతపురం, నందికొట్కూరు సబ్ డివిజన్లను మూసేస్తారు. ఈ కార్యాలయాలన్నీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. కార్పొరేషన్‌కు బడ్జెట్ లేకపోవడంతో పాటు ఆయా పథకాలు చేపట్టే సమయంలో అందులో 15% నిర్వహణ వ్యయం కింద ఈ కార్పొరేషన్‌కు చెల్లిస్తారు. ప్రస్తుతం ఆ రూపేణా నిధులు రాకపోవడంతో సిబ్బందికి జీతాలు ఇవ్వడం కష్టమైంది. చాలా నెలలుగా వీరికి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ డివిజన్ల పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాలనూ సీఈల పరిధిలోకి తీసుకువస్తున్నారు. ఈ సిబ్బందికి అవసరమైన జీతాలు, నిర్వహణ ఖర్చులు ఏడాదికి రూ.12 కోట్లు చిన్న నీటిపారుదల విభాగం సీఈ నుంచి బడ్జెట్ కేటాయించేలా ఏర్పాటు చేసేందుకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులిచ్చారు. ఈ కార్పొరేషన్‌ను 1974లో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ కింద 1,007 ఎత్తిపోతల పథకాలున్నాయి. 8.31 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఇవి నీరందిస్తాయి.

కార్పొరేషన్‌లో 22 మంది రెగ్యులర్ సిబ్బంది, మరో 155 మంది పొరుగుసేవల సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ కార్పొరేషన్ చేసే పనుల విలువలో 15% నిర్వహణ ఖర్చులకు వినియోగిస్తున్నారు.

ఈ కార్పొరేషన్ ఎండి అధ్వర్యంలో రిజిష్టర్ కార్యాలయాన్ని సంబంధిత సిబ్బందితో కొనసాగిస్తారు. 2014 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ ప్రకారం తుది విభజన జరిగే వరకు ఈ సంస్థలో సాంకేతిక, పాలనాపరమైన కార్యకలాపాలు కొనసాగుతాయి. చిన్న నీటిపారుదల, మధ్యతరహా నీటిపారుదల విభాగం చీఫ్ ఇంజినీరు వై.శ్రీనివాస్‌కు ఏజీ విజిలెన్స్ కమిషన్ లోని చీఫ్ టెక్నికల్ అధికారిగా అదనపు భాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు.

## బ్రహ్మోత్సవ బహుమానం పెంపుపై వీడని సందిగ్ధత!

### - రూ.18వేలు ఇవ్వాలంటున్న ఉద్యోగ సంఘాలు



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి::** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరునికి ఏడాదిలోవరుసగా తొమ్మిదిరోజులు జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఇటీవల దిగ్విజయంగా ముగిశాయి. అశేష సంఖ్యలో దేశం నలుమూలల నుండి తరలి వచ్చిన భక్తులకు చిన్నపాటి అసౌకర్యం, లోటుపాట్లు లేకుండా చక్కటి ఏర్పాట్లుచేసిన టిటిడి యంత్రాంగం ,ఉద్యోగులు, జిల్లా యంత్రాంగం పనితీరును స్వయంగా సిఎం చంద్రబాబు నాయుడు కూడా ప్రశంసించారు. ఇదే సమయంలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాల బహుమానం కూడా టిటిడి ఉద్యోగులకు 18వేల రూపాయలు మంజూరు చేయాలనేది టిటిడి ఉద్యోగ సంఘాల విజ్ఞప్తులు. గత ఏడాది 15,400 రూపాయలు బ్రహ్మోత్సవ బహుమానం అధికారులు మంజూరుచేశారు. ఈ ఏడాది టిటిడి ధర్మకర్తలమండలి ఉండటంతో తమకందరికీ, తమ సేవలకు గుర్తింపుగా కొంత వరకు పెంచి బహుమానం ఇవ్వాలని ఉద్యోగ సంఘాల నాయకులు చీర్లకిరణ్, నాగార్జున, వెంకటేశ్, రవికుమార్, పవన్ తదితరులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి ఏడాడి బ్రహ్మోత్సవాల అనంతరం ఉద్యోగులకు గౌరవార్ధంగా ఆన వాయితీగా బహుమానం మంజురుచేయడం జరుగుతుంది. ఈ ఏడాది తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో 16 వాహనసేవలను, మూలవిరాట్టును లక్షలాదిమంది భక్తులు ప్రశాంతంగా, సంతోషంగా వీక్షించడంలో ఉద్యోగుల సేవలు అనిర్వచనీయమనేది ఉద్యోగుల నేతలు నొక్కివక్కాణిస్తున్నారు. సెప్టెంబర్ 24వతేదీ నుండి అక్టోబర్ 2వరకు తొమ్మిదిరోజులు పాటు 7.30లక్షల మంది భక్తులు మూలవిరాట్టును, వాహనసేవలను దర్శనం చేసుకున్నారు. కానుకల ద్వారా హుండీ ఆదాయం 30.51కోట్ల రూపాయలు చేకూరింది. గరుడసేవరోజుమాత్రమే మూడులక్షలమంది భక్తులు గరుడసేవను గ్యాలరీల్లోఉండి వీక్షించడం ప్రత్యేకత. 26లక్షలమందిపైగా భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీచేశారు.

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను సమష్టిగా అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామనేది టిటిడి బోర్డు, అధికారులు అభిప్రాయం. టిటిడిలో 6,800మంది వరకు వివిధ హోదాల్లో శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు.

## పరకామణి చోరీ కేసు వివాదం

### ఎందరికి గుదిబండో!? - సిఐడి విచారణకు దిగితే ఏం జరగనుందో!? - టిటిడి, పోలీస్, విజిలెన్స్ వర్గాల్లో అంతర్మథనం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకలుగా హుండీకి సమర్పించుకునే కరెన్సీనోట్లు, నాణేలు వేరుచేసి లెక్కించే పరకామణిలో 2023లో జరిగిన చోరీ ఉదంతం ఇప్పుడు ఎందరికి గుదిబండగా మారనుందనే ఆందోళన సర్వత్రా చర్చ మొదలైంది. ఈ వ్యవహారంలో తొలినుండి అటు టిటిడి విజిలెన్స్, గత టిటిడి బోర్డుపెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి క్రిమినల్ కేసును లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం జరిపి రాజీకుదుర్చడం వెనుక పెద్ద తతంగమనే నడిచిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు వందకోట్లరూపాయలుపైగానే పరకామణిలోనుండి అమెరికా విదేశీ డాలర్లు చోరీ చేసి అక్రమంగా ఆస్తులు కూడగట్టినట్లు ఆరోపణలు వినిపించడం, ఇందులో కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి వేంకటేశ్వరస్వామికివిరాళంగా అందించామని బోర్డులో తీర్మానం చేయడం వంటివి ఇప్పుడు హైకోర్టు ముందు కీలకంగా రానున్న చర్చ. ఈ బాగోతంపై హైకోర్టు న్యాయమూర్తి తీర్పు ఎలా ఉండబోతోందనేది అందరిలోనూ అంతర్మథనం మొదలైంది. సాధారణంగా దేవుని సొమ్మును కాజేసిన వాడెవడైనా చట్టప్రకారం శిక్షించాల్సిన బాధ్యత పోలీసుశాఖపై ఉంది. అయితే 2023లో తిరుమలలో విజిలెన్స్ విభాగం కూడా అప్పటి చోరీ కేసు సిసిపుటేజీలు మాయం చేశారనేది ఇప్పుడు గుప్పుమంటోంది. హైకోర్టు ఈ కేసును తిరిగి దర్యాప్తుకు సిఐడికి అప్పగిస్తే ఎవరెవరినీ విచారణ చేయనున్నారు?ఎందరి హస్తం ఉందనేది ?ఒక్కొక్కరు ఏ మేరకు నిందితుడు రవికుమార్ నుండి లాభపడ్డారనేది కూడా వెలుగుచూడనుంది.. పరకామణి కుంభకోణంపై తొలినుండి వివాదమే రగులుతున్నా గత వైసిపి ప్రభుత్వంలో, టిటిడి బోర్డులో పెద్దల అండతో ఏమీ పట్టించుకోలేదనేది ప్రధాన ఆరోపణలు. ఇటీవల కొందరు ఈ వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో పోలీసుల నుండి రికార్డులు స్వాధీనం చేసుకుని హైకోర్టుకు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశాలను పట్టించుకోకపోవడం కూడా విమర్శలకు తావిస్తోంది.

## నేటి నుంచి సీమ మీదుగా ఇంకొన్ని పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 18, ప్రభాత వార్త:** ప్రస్తుత పండుగల సీజన్ లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయలసీమ జిల్లాల మీదుగా వివిధ ప్రాంతాలకు నేటి నుంచి పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి గుల్బర్గా నుంచి ధర్మవరం యశ్వంతపూర్ వెళ్ళే నెంబర్ 06204 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈనెల 19న ఆదివారం ఉదయం 09:35 గంటలకు గుల్బర్గా నుంచి బయలుదేరి అదే రోజు రాత్రి 08:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలు యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్, షాహాబాద్ స్టేషన్లలో నిలుస్తోంది.

**యశ్వంతపూర్‌బనారస్ ప్రత్యేక రైళ్లు:**

19,26 తేదీల్లో ఆదివారాల్లో యశ్వంతపూర్ నుంచి బనారస్ కు బయలుదేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ యశ్వంతపూర్ నుంచి ఉదయం 07:00 గంటలకు బయలుదేరి, బనారస్‌కు 05:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బనారస్ నుంచి బెంగళూరు కంటోన్మెంట్‌కు బయలుదేరే ప్రత్యేక రైలు 22,29 తేదీల్లో బనారస్ నుంచి బయలుదేరి, బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది.

## పరిశుభ్రత జీవన విధానంలో భాగం కావాలి

### - సమాచార పౌర సంబంధాల సంచాలకుడు కె ఎస్ విశ్వనాథన్



స్వచ్ఛమైన గాలిపై ప్రతిన చేయిస్తున్న సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుడు విశ్వనాథన్

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివృత్తంతో శనివారం నగరంలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత, మనం కూర్చునే ప్రదేశంలో స్వచ్ఛతను ఉద్యోగులు విధిగా పాటించటం వల్ల రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా మారుతాయన్నారు. దీనివల్ల ఆఫీసు ఆవరణలో మంచి గాలి, వెలుతురు లో పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. పేపర్ రహిత విధానంలో కార్యాలయ కార్యకలాపాలు నిర్వహించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని దీనివల్ల పేపర్, ప్లాస్టిక్ వాడకం తగ్గించటం వల్ల పర్యావరణహితానికి తోడ్పడిన వాళ్లమోతామన్నారు. కార్యాలయ పరిసరాల్లో వినియోగంలో లేని ఎలక్ట్రానిక్ పరికరాలను అవసరమైతే చిన్నపాటి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సాధ్యంకాని పక్షంలో తొలగించాలన్నారు. వినియోగంలో లేని పాత కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి ఈ వేస్ట్ ను శాస్త్రీయ పద్ధతిలో తొలగించాలన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ప్రభుత్వ విధి విధానాలపై స్పష్టత - జాబ్ చార్ట్ విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ప్రభుత్వ విధి విధానాలపై స్పష్టతను ఇచ్చింది. వారి పని ఒత్తిడి తగ్గించే దిశలో జాబ్ చార్ట్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో క్షేత్రస్థాయిలో ప్రజలకు 24 అందుబాటులో ఉండే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతోంది. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు వారికి పనులు చెబుతున్నారు. ఇది ఒత్తిడి పెంచుతోంది. దీని నుంచి వారిని బయటపడేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏఏ పనులు చేయాలనే విషయాలపై క్లారిటీ ఇస్తూ జాబ్ చార్ట్‌ను విడుదల చేసింది. అంతకు మించి పనులు ఇస్తే వాటిని రద్దు చేయొద్దని కూడా పేర్కొంది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. వారి వద్ద ఆ ప్రాంత డేటా ఉంటుందన్న కారణంతో అన్ని శాఖల అధికారులు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిపై ఆధారపడుతున్నారు. దీంతో వారు ఒకే సమయంలో వివిధ శాఖల పనులు చేయాల్సి వస్తోంది. ఇది వారిని మానసికంగా కుంగదీయడమే అన్నారు.

# తిరుమల సమాచారం

## రేపు ఆలయంలో దీపావళి ఆస్థానం - ఆర్జిత సేవలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీపావళి ఆస్థానం సోమవారం (రేపు)ఆగమోక్తంగా నిర్వహిస్తున్నారు. దీపావళిపండుగ సందర్భంగా ఈ వైదిక కార్యక్రమం చేపడతారు. దీపావళిరోజు సోమవారం ఉదయం బంగారువాకిలిలో ఘంటా మండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఆస్థానంలో భాగంగా మలయప్పస్వామి శ్రీదేవిభూదేవులతో కలసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు. సేనాధిపతి విశ్వక్సేనులు స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు. ఆ తరువాత స్వామికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. సాయంత్రం ఉత్సవర్లు సహస్రదీపాలంకారసేవలోపాల్గోని ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. కాగా సోమవారం దీపావళి ఆస్థానం సందర్భంగా ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలు రద్దయ్యాయి. సుప్రభాతం, అర్చన, తోమాల సేవలు ఏకాంతంగా జరుగుతాయి.

## ముద్రణాలయంలో ఆయుధపూజ




**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** దార్మికసంస్థ టిటిడి సమాచార విభాగంలో కీలకమైన ముద్రణాలయంలో శనివారం ఉదయం ఆయుధపూజ ఘనంగా జరిగింది. టిటిడి పరిపాలన భవనం ఎదురుగా ఉన్న ఈ ముద్రణాలయాన్ని అందంగా అలంకరించి అర్చకులు పూజలు చేశారు. అనంతరం డిటిపి, ఆఫ్‌సెట్; మిషన్‌సెక్షన్, ఆర్టిస్టు, బైండింగ్ విభాగాల్లోని యంత్రాలకు పూజలు నిర్వహించారు. ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ముద్రణాలయం డిప్యూటీ ఇఒ విజయకుమార్, పిఆర్ఒ నీలిమ, యూనియన్‌నాయకులు శ్రీనివాసన్, వికె శ్రీనివాసులు, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందరిపై ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. పెరటాసిమాసం చివరిశనివారం ఉదయం తిరుమలకు వచ్చిన పలువురు ప్రముఖులు కేంద్ర సహాయమంత్రి ఎల్.మురుగన్, ఎమ్మెల్యేలు కళావెంకట్రావు, జైసూర్య, కర్నాటక బెంగుళూరు ఎమ్మెల్సీ గోవిందరాజు కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దళారులను నమ్మొద్దు - అనుమానం వస్తే 155257కు చేయండి!




**తిరుమల, అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలు, వసతి కల్పిస్తామని దళారులు ఎవరైనా మాయమాటలు చెప్పినా నమ్మొద్దని, అనుమానం వస్తే 155257 టోల్‌ఫ్రీనంబర్‌కు తెలియజేయాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. టిటిడి ఉద్యోగులు, అర్చకులపేరుతో కొందరు దళారులు మాయమాటలు చెప్పి భక్తులను మోసం చేస్తున్నారనేది ఫిర్యాదులు అందాయన్నారు. టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు అందిన ఫిర్యాదులతో భక్తులు ఎవరూ కూడా శ్రీవారి దర్శనం, ఆర్జితసేవలు, వసతి కోసం దళారులను నమ్మిమోసపోవదద్దని కోరారు. నకిలీ వ్యక్తుల నుండి భక్తులు డబ్బులు ఇవ్వరాదని, దళారులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తులు దర్శనం, వసతి, ఆర్జితసేవలకు "టిటిదేవస్థానమ్స్.ఏపి.జివొవి.ఇన్‌లోనే బుక్‌చేసుకోవాలన్నారు. తిరుమలను శుభ్రంగా ఉంచడానికి అందరూ సహకరించాలని కోరారు. ఇటీవల అశోక్ అనే దళారీ తెలంగాణ భక్తుల నుండి నాలుగులక్షలు రూపాయలువసూలుచేసి పరారైన ఉదంతంతో టిటిడి విజ్ఞప్తిచేసింది.

## 21 నుంచి 31 వరకు పోలీసు సంస్మరణ దినోత్సవాలు : డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

### - విజయవాడలో ఓపెన్ హౌస్ (ఎగ్జిబిషన్) పేరుతో అవగాహన కార్యక్రమాలు

**విజయవాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్తప్రతినిధి::** దేశ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం శాంతి భద్రతల పరిరక్షణలో అసాంఘిక శక్తులతో ప్రతి రోజూ ధైర్యంగా పోరాడుతూ తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీసు సిబ్బందికి నివాళులర్పించేందుకు అక్టోబర్ 21వ తేదీని "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం"గా నిర్వహిస్తున్నట్లు ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ దినం పోలీసు సేవలో అత్యున్నత త్యాగం చేసిన వీర జవాన్లను స్మరించుకునే రోజు మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి వారు చూపిన సేవా భావానికి చిహ్నం. 1959 అక్టోబర్ 21న లడాఖ్ ప్రాంతంలోని హాట్ స్ప్రింగ్స్ వద్ద భారత సరిహద్దులను కాపాడుతున్న దిళిశినీ విభాగానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ కరమ్ సింగ్ నేతృత్వంలోని పెట్రోల్ పార్టీపై చైనా దళాలు ఆకస్మికంగా మెరుపుదాడి చేశాయి. ఆ సమయంలో అత్యంత ప్రతికూల వాతావరణంలో, సముద్రమట్టానికి 16,000 అడుగుల ఎత్తులో, ఆ పార్టీకి చెందిన పది మంది ధైర్యవంతమైన జవాన్లు శత్రువుతో చివరి శ్వాసవరకు పోరాడి వీరమరణం పొందారు. వారి అమరత్యాగాన్ని స్మరించుకునే సూచకంగా అక్టోబర్ 21వ తేదిని దేశం మొత్తం "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం"గా పాటించడం జరుగుతోంది. ఈ నెల21 న ప్రారంభమయ్యే సంస్మరణ కార్యక్రమాలు జాతీయ ఐక్యతా దినోత్సవం ఈ నెల 31న ముగుస్తాయి. అన్ని పోలీసు జిల్లాలు/కమిషనరేట్లు, బెటాలియన్లు మరియు శిక్షణ కళాశాలలు/కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. 2. దేశ భద్రత కోసం వారు చేసిన త్యాగాల గురించి సమాజంలో అవగాహన కల్పించేందుకు అమరవీరుల స్మారకార్థం పోలీసు సిబ్బంది ఈ రోజుల్లో వరుస కార్యక్రమాలను చేపడతారు. అక్టోబర్ 21వ తేదీన 6వ బెటాలియన్, మంగళగిరిలో స్మృతి పరేడ్ నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా దేశంలో గత సంవత్సరంలో ప్రాణాలను అర్పించిన సిబ్బంది అందరి వివరాలను చదివి శ్రద్ధాంజలి ఘటిస్తారు. స్మృతి పరేడ్ ఆవరణలో అసువులు బాసిన అమరుల చిత్రపటాలను ప్రదర్శించడంతో పాటుగా వారు ప్రజా శ్రేయస్సు కోసం



శాంతిభద్రతల స్థాపనకోసం చేసిన కృషిని కథనాల రూపంలో ప్రదర్శించడం జరుగుతుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ అధికారులు రోజువారీ విధుల్లో, రెస్క్యూ ఆపరేషన్లలో, ప్రకృతి విపత్తులలో చేసిన ఉత్తమ పనితనాన్ని కూడా ఫోటోల రూపంలో ప్రదర్శించడం జరుగుతుంది. అలాగే పోలీస్ అధికారులు తమ అధికార పరిధిలోని అమరవీరుల పోలీసు సిబ్బంది గ్రామాలు/పట్టణాలు/పాఠశాలలను సందర్శిస్తారు మరియు అక్టోబర్ 22 నుండి 30 మధ్య కాలంలో సంబంధిత పోలీస్ స్టేషన్లలో వారి ఫోటోలను ఉంచడం, అమరులయిన పోలీసుల త్యాగాలను, వారు సమాజహితం కోసం చేసిన గొప్ప పనులను స్థానిక ప్రజానీకానికి వివిధ మాధ్యమాల ద్వారా తెలియజేస్తారు. పోలీసు అమరవీరుల త్యాగాలను తెలియజేస్తూ అక్టోబర్ 22 నుండి 31 వరకు విజయవాడలో "ఓపెన్ హౌస్" (ఎగ్జిబిషన్) పేరుతో అవగాహన కార్యక్రమం.

# వరుస ఎన్‌కౌంటర్లు... భారీగా లొంగుబాట్లు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

విప్లవాల యుగం మనది విప్లవిస్తే జయం మనది" అంటూ భూమికోసం, భుక్తికోసం, పీడిత జనం విముక్తి కోసం అడవిబాట పట్టిన అన్నలపై పెరిగిన రాజ్య హింసతో అడవిలో అలజడి మొదలైంది. ప్రభుత్వం అడువుల్లో సైనిక క్యాంపులు పెట్టి డ్రోన్స్ అత్యాధునిక పద్ధతిలో ఏరివేతకు దిగడంతో ఏడాదిగా నక్సలైట్లకు వరుస దెబ్బలు తగులుతున్నాయి. వచ్చేఏడాది మార్చి నాటికి భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మారుస్తామని కేంద్రం ప్రకటించి అందుకు తగినట్లుగా ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తుండగా దీని కారణంగా ఓవైపు వరుస ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో నక్సలైట్లు మరణిస్తుండగా ఇంకోవైపు అంతకు రెట్టింపు సంఖ్యలో మావోయిస్టులు పోలీసులకు లొంగిపోతున్నారు. తమపై పోరాటం ఆపితే చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించగా వారికి మద్దతుగా ప్రజా సంఘాలు సైతం ఆందోళన చేసినా కేంద్రం ససేమిరా అనడంతో పోలీసుల కూంబింగ్ నిరంతరంగా కొనసాగుతూనే వుంది. ఈ క్రమంలో ఒకప్పుడు దేశంలోని అనేక రాష్ట్రాల్లో సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టులు నేడు ఉనికి కోసం పోరాటం చేయాల్సి వస్తోందని నిపుణులు అంటున్నారు. ఇదే సమయంలో వేల నుంచి వందలకు పడిపోయిన నక్సలైట్ల సంఖ్య పోలీసు గణాంకాల ప్రకారం పదులకు చేరింది. మావోయిస్టు పార్టీ గురించి దేశంలో అందరికి తెలిసిందే. ఒకప్పటి పీపుల్స్ వార్‌గా వుండి ఆ తరువాత సిపిఐ (ఎంఎల్)తో కలిసి మావోయిస్టుగా ఏర్పాటయ్యాక మావోయిస్టు పార్టీ ఓ వెలుగు వెలిగింది. 2004లో మావోయిస్టు పార్టీ ఏర్పాటవగా దాని తరువాత ఆ పార్టీ దేశంలోని అనేక రాష్ట్రాలలో తమ పట్టును కొనసాగించింది. ఆ సమయంలోనే ఉమ్మడి ఎపి సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి మావోయిస్టులతో జరిపిన చర్చలు దేశ వ్యాప్తంగా సంచలనం రేపడంతో పాటు తీవ్రచర్చకు దారితీసింది. 1960లో బెంగాల్‌లో చారు మజుందార్ నాయకత్వంలో నక్సలైట్ల ఉద్యమం మొదలయ్యాక అనేక మార్పులకులోనైన మావోయిస్టు పార్టీ 2004లో పటిష్టమై ఆ తరువాత ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో వరుసగా ఎదురు దెబ్బలు తినాల్సి వచ్చింది. 2004కు ముందే నక్సలైట్ల ఏరివేతకు ఏర్పాటైన గ్రే హౌండ్స్ చర్చల విఫలం తరువాత మావోయిస్టులపై వరుసగా దాడులు చేస్తూ వారి ఉనికిని ఉమ్మడి ఎపిలో నామమాత్రంగా చేయడంలో సఫలమయ్యింది. టెక్నాలజిని, ఉపగ్రహాలను వాడి పోలీసులు నక్సలైట్లపై పైచేయి సాధించారు. ఈ నేపథ్యంలోనే ఒకప్పుడు ఉమ్మడి ఎపిలో నల్లమలఅడవుల్లో పూర్తి ఆధిపత్యం కనబరచిన మావోయిస్టులు ఆతరువాత పట్టును



కోల్పోయి ప్రస్తుతం ఛత్తీస్‌ఘడ్, ఝూర్ఖండ్, మహారాష్ట్రలకు వలసవెళ్లారు. ప్రస్తుతం నక్సలైట్ల ప్రభావిత జిల్లాలు ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్, సుకుమా, నారాయణపూర్‌లకే పరిమితమయ్యాయి. 2004 తరువాత మావోయిస్టులు కొంతకాలం ఉమ్మడి ఎపిసహా పలు ఒడిషా, బెంగాల్‌లలో పోలీసులపై దాడులకు పాల్పడ్డా 2014లో ఆపరేషన్ గ్రీన్ హాంట్ మొదలవడంతో నక్సలైట్లపై పోలీసులు పైచేయి సాధించారు. ఈ సమయంలోనే సిఆర్‌పిఎఫ్‌లో కోబ్రా పేరిట ప్రత్యేక బలగాన్ని ఏర్పాటు చేసినక్సలైట్ల ఏరివేతకు రంగంలో దించారు. ఆపరేషన్ గ్రీన్‌హాంట్‌ను రద్దుచేశాక ప్రస్తుతం కగార్ కొనసాగుతోంది. మావోయిస్టుపార్టీ గురించి పోలీసులవద్ద వున్న గణాంకాల ప్రకారం ఛత్తీస్‌ఘడ్‌లోనే వారి ఉనికి వుంది. దీని తరువాత మహారాష్ట్ర, ఝూర్ఖండ్‌లో కొంతమేర వుంది. ఉమ్మడి ఎపి సహా ఒడిషాలో వారి సానుభూతిపరులు కొంతమేర వున్నారు. అయినప్పటికీ ఈ మూడు రాష్ట్రాలలో నక్సలైట్ల వ్యతిరేక విభాగం బలంగానే వుండడంతో పాటు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో నిత్యం కూంబింగ్ చేస్తూనే వున్నారు. మావోయిస్టు పార్టీ గురించి పోలీసుల వద్ద వున్న రికార్డుల ప్రకారం కేంద్ర కమిటీలో 18 మందివరకు వుండగా ఇందులో తెలంగాణకు చెందిన వారు 12 మంది వున్నారు. వీరిలో పార్టీలో ఇటీవల తీవ్రంగా విభేధించిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్, అలియాస్ భూపతితోపాటు మరో సీనియర్ నాయకుడు తక్కెళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్నలు తమ అనుచరులతో కలిసి ఆయుధాలతోసహా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ పోలీసులకు లొంగిపోయారు. ఇదే సమయంలో మావోయిస్టు పార్టీ దివంగత నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ సతీమణి పోతుల సుజాత సహా మరో ముగ్గురు ముఖ్య నాయకులు తెలంగాణ పోలీసులకు లొంగిపోయారు. వీరిబాటలో మరో 200మంది నక్సలైట్లు త్వరలో లొంగిపోతున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీలో ప్రకటించారు. ఇక మావోయిస్టు పార్టీ ప్రస్తుత కార్యదర్శి తిప్పిరి తిరుపతి నియమితు డైనట్లు వార్తలు వచ్చినా దీనిని పోలీసులు ఇంకా ధృవీకరించలేదు. తిరుపతి నియామకాన్ని మల్లోజుల వేణుగోపాల్ రావు వ్యతిరేకించినట్లు వార్తలు రావడంతో ఈ కారణంగానే ఆయన తన అనుచరులతో ఆయుధాలతో సహా లొంగిపోయినట్లుగా పోలీసులు చెబుతున్నారు. ఆ పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాళ్ల కేశవరావు అలియాస్ బసవరాజ్ రెండు నెలల క్రితం ఛత్తీస్‌ఘడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయాక ఆయన స్థానం చాలా రోజుల పాటు ఖాళీగా వుంది. గతంలో నక్సలైట్ల ఉద్యమం మొదలైన తొలినాళ్లలో పార్టీ అగ్రనేతగా వున్న చారు మజుందార్ పోలీసు కాల్పుల్లో మరణించగా ఆ తరువాత ఆ స్థాయి నాయకుడుగా వున్న బసవరాజ్ ఎదురుకాల్పుల్లో మరణించారు. మావోయిస్టు పార్టీ తెలంగాణ యూనిట్ వరకు వస్తే 72మంది వున్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా పార్టీలో వున్న వారి సంఖ్య 400 లోపేనని గణాంకాలు చెబుతున్నాయి. దీనిని మావోయిస్టు పార్టీఖండించడం గమనార్హం. అయితే ఛత్తీస్‌ఘడ్‌లో ఆ పార్టీ ఉనికి ఇంకా బలంగానే వుందని పోలీసులు చెబుతున్నారు. ఛత్తీస్ ఘడ్‌తో పాటు మహారాష్ట్రలోని గడ్చిరోలిలో కొంతభాగం కలిపివున్న నక్సలైట్ల కోట అబూజ్‌మడ్‌లో పోలీసులు ఇప్పటికేచాలా భాగాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అబూజ్‌మడ్ పరిధిలో దివంగత మావోయిస్టు అగ్ర నాయకులు అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ సహా అనేకమంది స్తూపాలు వుండగా వాటిని పోలీసులు బుల్డోజర్లతో కూల్చి వేశారు. ఈ ప్రాంతంలో పదుల సంఖ్యలో పోలీసు క్యాంపులు ఏర్పాటు చేసి వేల సంఖ్యలో పారా మిలటరీ బలగాలను మొహరించారు. ఒకప్పుడు ఇదే అబూజ్‌మడ్‌లో జనత సర్కారు పేరిట మావోయిస్టు పార్టీ దశాబ్దాల పాటు సమాంతర సర్కారు నిర్వహించడం విశేషం. ఇప్పుడు ఇదేప్రాంతంలో వారు ఉనికి కోసం పోరాటం చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. అబూజ్‌మడ్‌లో నక్సలైట్ల ఏరివేతకు పోలీసులు డ్రోన్లను వాడడంతో పాటు స్థానికులతోకలిసి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడం గమనార్హం. ప్రస్తుతం ఆపరేషన్ కగార్ ఛత్తీస్‌ఘడ్‌తో పాటు మహారాష్ట్ర, ఝూర్కండ్‌లో వేగంగా సాగుతోంది. వచ్చే ఏడాది మార్చి నాటికి ఈ ప్రాంతంలో నక్సలైట్లు లేకుండా చేయాలని కేంద్రం నిర్ణయించడంతో దానికి అనుగుణంగా పోలీసు బలగాలు ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఓవైపు నక్సలైట్ల ఏరివేతకు కూంబింగ్ నిర్వహిస్తూనే మరోవైపు పార్టీలోవున్నకొద్దిమంది అగ్రనాయకులను కూడా జనజీవన స్రవంతిలోకి వచ్చేలా వారి కుటుంబ సభ్యులు, స్నేహితులచేత ఒత్తిడి తీసుకువచ్చేందుకు పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించింది. చిన్నాచితక నాయకులకన్నా ముఖ్య నాయకులుగా వయోభారంతో వున్న సెంట్రల్ కమిటీ సభ్యులు, రాష్ట్రస్థాయి నాయకుల లొంగుబాటుకు పోలీసుశాఖ తెరవెనుక వ్యూహాలను అమలుచేయసాగింది. లొంగిపోయిన నేతలకు భారీ పునరావాసప్యాకేజి అందించడంతోపాటు అవసరమైతే వారువిదేశాల్లో నివసించేందుకు ఏర్పాట్లు చేసేందుకు కూడా కేంద్రం అంగీకరించిందని తెలుస్తోంది. మావోయిస్టు పార్టీపై ఆపార్టీకిచెందిన వారిచేత విమర్శలు చేయించడం, లొంగిపోయిన వారిచేతపార్టీ తప్పిదాలను చెప్పించడం వంటివి చేయించాలని కేంద్రంవ్యూహాల్లో భాగంగా కనిపిస్తోంది. ఈ విషయంలో పోలీసుబలగాలు ఇప్పటికే కొంతమేరవిజయం సాధించగా దీనిని మరింతగా అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ●

మావోయిస్టుల కట్టడికి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తనవంతుగా పోలీసు విభాగాలకు సహాయం అందించడం మరో విశేషం. ఈ విషయంలో తెలంగాణ పోలీసు తరపున మొదటి అడుగు పడగా ఆ తరువాత ఇతరరాష్ట్రాలు కూడాలబ్ధిపొందాయని చెప్పాలి. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిషా, ఛత్తీస్‌ఘడ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా వుండగాఈ సమస్య నుంచి గట్టేందుకు ఆయా రాష్ట్రాలు అనేక ఇబ్బందులు పడ్డాయి. అయితే వై.ఎస్‌రాజశేఖర్ రెడ్డి ఉమ్మడిఎపికి సిఎంగావున్న సమయంలో జరిగిన చర్చలు, అనంతర పరిణామాల నేపథ్యంలో నక్సలైట్ల ఉనికి చాలావరకు తగ్గింది. ఇదే సమయంలో నల్లమల అడవుల్లోని అనేక



ప్రాంతాలలో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో అనేకమంది మావోయిస్టుఅగ్రనాయకులు హతమవడం, ఇదే సమయంలో చాలామందిమావోయిస్టులు లొంగిపోవడం జరిగాయి. ఇలా జరగడానికి అప్పట్లో ఉమ్మడి ఎపి పోలీసు విభాగం ఉపగ్రహాల సహాయం తీసుకోవడం కారణమని హక్కులసంఘాలు వెల్లడించాయి. ఉపగ్రహాల సహాయంతో నక్సలైట్ల కదలికలపై నిఘా వుంచి వారిని మట్టుపెట్టారని ఆరోపణలు వచ్చాయి. నక్సలైట్ల కదలికలపై ఎప్పటికప్పుడు వివరాలు సేకరించేం దుకు ఇస్రోకు సంబంధించిన ఫోటోలను వాడుకోవాలని నిర్ణయించిన పోలీసు బలగాలు ఈ విషయంలో మెరుగైన ఫలితాలు అందుకున్నాయి.

బీహార్

# కింగా! మేకరా?

**ఎ.వి.వి ప్రసాద్**

ఇప్పుడు దేశంలో అందరి దృష్టి బీహార్ ఎన్నికల పైనే. అటు అధికార ఎన్డీయే కూటమి, ఇటు విపక్ష మహాఘట్ బంధన్ హోరాహోరీ పోరు నడుమ 'జన్ సురాజ్' అనే కొత్త పార్టీ రంగంలోకి ప్రవేశించడమే అందుకు కారణం. ఆ పార్టీ వ్యవస్థాపకుడైన ప్రశాంత్‌కిశోర్ (పికె)కు 'ఎన్నికల వ్యూహ కర్త' గా దేశమంతా పేరు రావడంతో ఆయన పార్టీ కూడా 'ఆప్' తరహాలోనే ప్రారంభంనుంచే సంచలనం సృష్టించింది. అయితే ఆయన వ్యక్తిగతంగా తెచ్చుకున్న పేరు ఎన్నికల్లో పార్టీకి ఎన్నిఓట్లు, సీట్లు సాధించగలదన్నదే ప్రశ్న. సుదీర్ఘ పాలనానుభవం గల నేతగా జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ మరోసారి సిఎం కావడానికి యధాశక్తి ప్రయత్నిస్తుండగా, మహాఘట్ బంధన్‌లోని ఆర్జేడీ నేత, లాలూ కుమారుడైన తేజస్వి యాదవ్ కూడా ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. అయితే ఆ కూటమిలోని కాంగ్రెస్ ఆలోచనలు భిన్నంగా కనిపిస్తున్నాయి. రాహుల్ జరిపిన ఓట్ అధికార యాత్ర తరువాత ఆ పార్టీ పరిస్థితి కొంత మెరుగుపడినట్లు కనిపించినా మొత్తంమీద గత ఎన్నికల్లో వచ్చిన19సీట్ల కంటే మించకపోవచ్చునీ, రెండు మూడు సీట్లు అదనంగా వస్తే రావచ్చునీ పరిశీలకులు భావిస్తున్నారు. ఆర్జేడీకి 75, బిజెపికి 74 సీట్లు ఉండడంతో ఈసారి కూడా అదే తరహాలో పోటీ ఉండవచ్చునుకొంటున్నారు. దానికి ముందు 2015 ఎన్నికల్లో ఆర్జేడీకి 80రాగా, జెడియుకు 71, కాంగ్రెస్‌కు 27సీట్లు లభించాయి. అదే 2024 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి, జెడియుకు సమానంగా చెరో 12 సీట్లు లభించగా, ఆర్జేడీకి 4, కాంగ్రెస్‌కు 3 మాత్రమే లభించాయి. దీనిని బట్టి చూస్తే బిజెపి, జెడియు ఒక పక్క, ఆర్జేడీ, కాంగ్రెస్ మరో పక్క తమ బలాబలాలు తేల్చుకోవడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు స్పష్టమవుతుంది. బిజెపి, జెడియుకు కొన్ని పర్యాయాలు సీట్లలో హెచ్చు తగ్గులు ఉన్నా స్పష్టమైన ఓటుబ్యాంకు ఉంది. అలాగే ఆర్జేడీ, కాంగ్రెస్‌కు కూడా నికరంగా లభించే ఓట్లు ఉన్నాయి. ముఖ్యంగా అధికశాతం ఉన్న యాదవ ఓట్లు ఆర్జేడీకే ఎక్కువగా లభించడం గత ఎన్నికల్లో కనిపిస్తుంది. దశాబ్దాలుగా బీహార్ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఓబిసిల్లో యాదవులు అత్యధికంగా దాదాపు 15 శాతం ఉన్నారు. తర్వాత కోయిరీలు దాదాపు 5 శాతం ఉన్నారు. ముస్లింలు దాదాపు 18 శాతంతో కీలకపాత్ర వహిస్తున్నారు. 2020 ఎన్నికల్లో ముస్లిం ఓట్లను ఆర్జేడీ కూటమి 74శాతం పొందగా, ఎన్డీయే కూటమికి 5 శాతం లభించాయి. అంటే ముస్లిం ఓట్లు ఎటువంటి కీలకపాత్ర పోషిస్తున్నాయో అర్థమవుతుంది. బహుశా అందుకే



ప్రశాంత్ కిశోర్

కావొచ్చు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఈసారి 100 సీట్లలో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరిస్థితిలో జన్ సురాజ్ పోషించే పాత్ర ఏమిటన్నదే ప్రశ్నార్థకంగా మారింది. 18 యేళ్లుగా అధికారంలో ఉన్న నితీశ్ కుమార్‌వల్ల బీహార్ సాధించిన అభివృద్ధి ఏమీ లేదనీ, నిరుద్యోగం, వలసలు పెరిగిపోయాయనీ పికె తన ప్రచారంలో ప్రధానంగా ఆరోపిస్తున్నారు. కులం, కుటుంబ రాజకీయాల నుంచి బీహార్‌కు విముక్తి కలిగించవలసిన సమయం ఆసన్నమైందంటున్నారు. ఊరూరా పాదయాత్రలు చేస్తూసుపరిపాలన, సామాజిక న్యాయం, యువత, మహిళా సాధికారత వంటి అంశాలపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. ఆయన సొంత పార్టీ జన్ సురాజ్ ను స్థాపించి యేడాది మాత్రమే అయింది. గత సంవత్సరం అక్టోబర్ 2న పార్టీ ప్రారంభించినప్పటి నుంచి సామాజిక వేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకం చేసే ప్రయత్నం చేశారు. అధికార, విపక్షాలకంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. అన్ని స్థానాలకు పోటీ చేయడంతో పాటు 150 సీట్లు తమకు కచ్చితంగా వస్తాయంటున్నారు. అభ్యర్థుల జాబితాలో వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూలు కులాల వారు ఎక్కువ. ఎటువంటి నేరచరిత్ర లేనివారికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. తానుపోటీ చేయడంలేదనీ, పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యమనీ అంటున్నారు. తాను ఏ పార్టీతో జతకట్టబోనని పికె ప్రకటించినా, ఆర్జేడీ, కాంగ్రెస్‌తో ఆయన లోపాయికారీగా ఒక అవగాహనకు వచ్చారనే అభిప్రాయం వినిపిస్తోంది. అదేనిజమైతే అధిక సీట్లు సాధించి కింగ్ కావడం కంటే, ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమిని అధికారంలోకి తేవడానికి ప్రశాంత్ కిశోర్ కీలక పాత్ర పోషించగలరని తెలుస్తోంది. ఆయన చెబుతున్నట్లుగా జన్ సురాజ్‌పార్టీకి 150 సీట్లు వచ్చే పరిస్థితి లేకపోయినా మూడులేదా నాలుగుశాతం ఓట్లతో 20 నుంచి 25 సీట్లు సాధించగలదని అంటున్నారు. గతంలో ప్రధాని మోడీకి చాలా సన్నిహితంగా ఉన్న పికెతర్వాత విభేదాలు వచ్చినా తిరిగి చేతులుకలపడానికి కూడా అవకాశాలున్నాయి. రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే. పికె ఇప్పుడు సొంతపార్టీ రాజకీయవ్యూహంతో సాగుతున్నారు గనుక ఎన్నికల అనంతరం సమీకరణాలు ఎలామారినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఆర్జేడీ, బిజెపిమధ్య బలాబలాలు తేలవలసివచ్చినప్పుడు పికె ఎటు మొగ్గుచూపుతారనే అంశంపైనే కొత్త ప్రభుత్వం ఆధారపడి ఉంటుందనవచ్చు. రాహుల్ గాంధీ కూడా ఓట్ల చోరీ ప్రచారంతో కొంత సంచలనం సృష్టించినా, చెప్పిన ' హైడ్రో జన్ బాంబు' ఇప్పటికీ పేల్చకపోవడంతో ఆయన మాటలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతున్నట్లే కనిపిస్తోంది. అంటే కాంగ్రెస్ కంటే జన్ సురాజ్ పార్టీయే ఎన్నికల అనంతరం కీలక పాత్ర పోషించవచ్చనీ, పికె కింగ్ మేకర్ పాత్రకే ప్రాధాన్యమిస్తారనీ భావిస్తున్నారు. బీహార్ రాజకీయాల్లోకి వేటగానిగా ప్రవేశించాననని చెప్పిన పికె ఎంత వేటాడుతారో, లేక ఆయన్నే మిగిలిన పార్టీలు ఆడుకుంటాయో చూడాలి. బీహార్ ప్రజలు కూడా ఈసారి ఎవరిని విశ్వసించాలో తెలియని అయోమయంలో పడినట్లు కనిపిస్తోంది. ఈసారి అంచనాలకు భిన్నమైన ఫలితాలే లభించగలవని పరిశీలకులు అంటున్నారు. ●

పెరూ

# కొత్త అధ్యక్షుడికీ 'జెన్‌జడ్' సవాళ్లు!

**గన్ని మోహన్**

దక్షిణ అమెరికా ఖండంలో చిన్నదేశం అయిన పెరూలో కూడా ఇప్పుడు జన్‌జడ్ ఆందోళనలు మిన్నంటాయి. ఫలితంగా ఉన్న అధ్యక్షురాలు పరారై ఇతర దేశానికి ఆశ్రయంకోసం పోవాల్సి వచ్చింది. ప్రస్తుత అధ్యక్షుడు జోస్ జెరీ కూడా రాజీనామా చేయాలన్నఆందోళనలు జెన్‌జడ్ కొనసాగిస్తోంది. పట్టుమని పదిరోజులు కూడా కాకముందే కొత్త అధ్యక్షుడికి జెన్‌జడ్ నిరసనల సెగ తీవ్రస్థాయిలోనే ఎదురైంది. నేపాల్, ఫిలిప్పీన్స్, ఇండోనేసియా, కెన్యా, మొరాకోల్లో భారీఎత్తున ఎగిసిపడిన ఈ జన్‌జడ్ ఆందోళనలు పెరూను కూడా చుట్టుముట్టాయి. ఆందోళనకారులు నల్ల జెండాలు ధరించి వీధుల్లోకి వచ్చి నినాదాలు ర్యాలీలతో హోరెత్తిస్తున్నారు. ఒకప్పుడు శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో చోటు చేసుకున్న ఘర్షణలు హింసాత్మక సంఘటనలే ఇప్పుడు పెరూలో కూడా నెలకొన్నాయి. సుమారు వందమందికిపైగా గాయపడ్డారు. వీరిలో 80 మందివరకూ పోలీసులు పదిమంది జర్నలిస్టులు కూడా ఉన్నారు. మంచి వేతనాలు, పింఛన్లు అమలుచేయాలని, అవినీతిని అరికట్టాలని, అవినీతిని నిర్మూలించలేని ప్రభుత్వం మాకొద్దు అంటూ జన్‌జెడ్ యువతరం తమ ఆందోళనలు కొనసాగిస్తోంది. ఇందులో భాగంగానే దశాబ్దకాలంలో ఏడో అధ్యక్షుడు కొద్దిరోజుల క్రితమే ప్రమాణం చేసిన జోస్‌జెరీ కూడా రాజీనామా చేయాలంటూ నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో అతడు ఒక మహిళపై లైంగిక దాడి చేసాడని, పదవిలో కొనసాగేందుకు ఎంత మాత్రం అర్హుడు కాదని, అలాగే సంక్షేమకారక ప్రభుత్వం దిశగా తాను పనిచేస్తానని చెప్పినా నిరసనకారులు విశ్వసించడంలేదు. ప్రమాణం చేసిన వారం రోజుల్లోపే ఆయనతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు మొత్తం దిగిపోవాలంటూ నిరసనకారులు మరింత రెచ్చిపోతున్నారు. అవినీతిని సమూలంగా నిర్మూలించే ఆరుచట్టాలను నిర్వీర్యంచేసారని తక్షణమే ప్రస్తుత ప్రభుత్వం దిగిపోవాలంటూవారు డిమాండ్ చేస్తున్నారు. నేరాలను కట్టడిచేయాలని, తుదముట్టించేందుకు తనకు కొన్ని విస్తృత అధికారాలు కావాలని పార్లమెంటులోకూడా ప్రసంగించేందుకు వచ్చిన జోస్‌జెరీ ఆందోళనకు జడిసేది లేదని, రాజీనామా చేసే ప్రసక్తేలేదని మొండికేసారు. అయితే ఆందోళనల్లో కాల్పుల సంఘటనపై విచారణ జరిపిస్తామని హామీ మాత్రం ఇచ్చారు. చనిపోయింది హిప్‌హాప్ గాయకుడు ఎడ్యురాడో రూయిజ్ కావడంతో నిరసనలు మరింతపెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో చెలరేగిన యువతరం ఆందోళనలతరహాలోనే ఇప్పుడు పెరూలో కూడా ఉన్నాయి. ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్, ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం ఉన్న దేశంగా నిలిచింది. అయితే దేశంలో



జోస్ జెరీ

ప్రజ్వరిల్లిన ఈ ఉద్యమం మళ్లీ ప్రభుత్వాన్ని కుప్పకూల్చే స్థితికితెచ్చింది. బ్రెజిల్ అర్జంటీనాల తర్వాత దక్షిణ అమెరికా ఖండంలో మూడో అతిపెద్ద దేశం అయినా ఇటీవలికాలంలో చెలరేగిన హింస గతంలో ఎన్నడూ కూడా సంభవించ లేదు. కారణం ప్రభుత్వాల్లో పారదర్శకత ఉండా లని, ప్రజల సంక్షేమం, ఉపాధికల్పన వంటివి రానురాను కనుమరుగవుతున్నాయన్న ఆక్రోశం అక్కడి యువతలో పేరుకునిపోయాయి. గత అధ్యక్షురాలు డినా బోలువార్టేను పెరూకాంగ్రెస్ తొలగించి ఆయన స్థానంలో 38ఏళ్ల న్యాయవాది జోస్‌జెరీని నియమించింది. నేరాలను కట్టడి చేయడంలో డెన్ బోలువార్టే ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వంలో ఎంతమాత్రం కొనసాగేందుకు వీలులేదంటూ ప్రవేశపెట్టిన పదవీచ్యుతి తీర్మానం మెజార్టీ సభ్యులు ఆమోదించడంతో వెంటనే తొలగించడం, ఆపై జోస్‌జెరీ నియామకం చకచకా జరిగిపోయాయి. అయితే జెరీ నాయకత్వంపై జెన్‌జెడ్‌కు నమ్మకంలేదు. ఎందుకంటే దేశంలో ప్రజలను బెదిరించి దోపిడీ చేస్తున్న ఫిర్యాదులు 15,989కిపైగా వచ్చాయి. గత ఏడాదికంటే 28శాతం పెరిగిపోయాయి. రెండేళ్ల క్రితం కూడా ఇలాంటి ఉద్యమమే నడిచింది. అయితే ఆనాటి ఉద్యమాన్ని ప్రభుత్వం అణిచివేసింది. ప్రభుత్వం అధికార దమనకాండ నిర్వహించిందన్న విమర్శలు కూడా ఉన్నాయి. 50మందికిపైగా ఆనాడు చనిపోయారు. అయితే ఇప్పటి ఆందోళన వేరుగాఉంది. అవినీతి, నేరాలను సమూలంగా కట్టడిచేసే ప్రభుత్వం కావాలని, అలాగే యువతరానికి ఉపాధి భరోసాతోపాటు పింఛన్లు కూడా కల్పించాలంటూ ఆందోళనలు కొనసాగాయి. కొత్త ఉద్యమం నెలరోజులనుంచే ప్రారంభమైనా పెరూలో కొత్తఅధ్యక్షుడికి సైతం ఈనిరసన సెగలు తగిలాయి. అందుకు కారణాలు కూడా అనేకం కనిపిస్తున్నాయి. జోస్‌జెరీదికూడా నిరంకుశ మనస్తత్వమేనని, గతంలో ఒక మహిళపై అత్యాచారం చేసారన్న ఆరోపణలున్నాయి. పెరూలో లైంగిక హింస ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తారు. అందువల్లనే ఇప్పుడు జెన్‌జడ్‌తరం ప్రస్తుత అధ్యక్షుడు కూడా దిగిపోవాలని, అసలు మొత్తంప్రభుత్వం రాజీనామాచేసి తిరిగి ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌తో ఉన్నారు. అంతేకాకుండా జోస్‌జెరీ రద్దుచేసిన చట్టాలను పునరుద్ధరించాలని, నేరాలను కట్టడిచేయాలంటే ఈచట్టాలే ముఖ్యమని ఆందోళనకారులు చెపుతున్నారు. వీటిని రద్దుచేయడంవల్ల క్రిమినల్ ముఠాలకు మద్దతిచ్చినట్లయిందని జోస్‌పై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు జెన్‌జడ్ నిరసనల్లో పాల్గొంటున్న మహిళలే అధికశాతం జోస్‌ని అంగీకరించడంలేదు. రేపిస్ట్ జెరీ అని నినాదాలుచేస్తూ చప్పట్లుకొడుతూ దిగిపోవాలంటూ డిమాండ్ చేస్తుండటం కొత్త అధ్యక్షుడికి ఆదిలోనే సవాళ్లు ఎదుర్కొనక తప్పడంలేదు. కేవలం పింఛన్‌ఒక్కటే కాకుండా ఇతరత్రా ప్రజల్లో అభద్రతాభావం పెరిగింది. ప్రభుత్వ సామర్థ్యంపై అపనమ్మకం ఏర్పడింది. అవినీతిని కట్టడిచేయలేని ప్రభుత్వం మాకొద్దు అంటూ ఈయువతరం వీధుల్లోకి రావడంతో ఇపుడు పెరూ మొత్తం అసంతృప్తిజ్వాలల్లో రగిలిపోతున్నది. రాజీనామాకు మొండికేసిన కొత్త అధ్యక్షుడు జోస్‌జెరీ ఈసవాళ్లను ఎలా ఎదుర్కొంటారన్నదే ఇప్పుడు ఆదేశంలోరాజకీయ పరిశీలకులకు అంతుబట్టకుండా ఉంది. ●

# బిసి రిజర్వేషన్ల రక్షణ కవచం తొమ్మిదో షెడ్యూల్

**పుల్లెంల గణేష్**

భారతీయ పౌర సమాజంలో ప్రస్తుతం అంతర్గతంగా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలల్లో అతిపెద్దది కుల గణనతో కూడిన జనగణన. మరీ ముఖ్యంగా చెప్పాలంటే బీసీ కులాల సమస్యలే నేడు దేశసమస్య. మరిఇంత పెద్ద సమస్యకి శాశ్వత పరిష్కార మార్గం చూపించకుండా, అగ్రకుల పాలకవర్గాలు తరతరాలుగా బీసీల స్థితిగతులను మార్చడానికి పాటుపడడం లేదు అంటే ఉద్దేశపూర్వకంగానే ఆయా రాష్ట్రాలను, కేంద్రాన్ని పాలిస్తున్న అగ్రకుల పాలక వర్గాలు పార్టీలకతీతంగా బీసీ కులాల అభివృద్ధి వ్యతిరేకులుగా నిరూపించుకుంటున్నారు కదా. ప్రస్తుతం తెలంగాణ రాజకీయ సమకాలీన అంశాల్లో బీసీకులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్స్ కల్పించాలనే అంశం విపరీతంగా చర్చకు వస్తున్నది. అందుకు ప్రధాన కారణం 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి కమిటీ తీర్మానంలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తదనంతరం బీసీ కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. అందులో భాగంగా ముందుగా వివిధ సామాజిక వర్గం వారీగా కులగణన చేపట్టి 56 బీసీ కులాలు, 18ఎస్సీ కులాలు, 12ఎస్టి కులాలు, 15అగ్రకులాలు ఉన్నాయని లెక్కించడం జరిగింది. ఐతే భారత రాజ్యాంగంలో 50 శాతం పైబడి రిజర్వేషన్లు దాటకూడదని ఎక్కడ లేనప్పటికీ ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పులో(1992) ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు మించకూడదని తీర్పునివ్వగా, నేడు స్థానిక సంస్థల్లో కూడా 50 శాతం రిజర్వేషన్స్ మించకూడదని ఆధునిక అనాగరిక చర్యకు నిదర్శనం. ఎందుకంటే భారతదేశం అంటేనే విభిన్న సంస్కృతుల సమ్మేళనం కాబట్టి జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి వారి జనాభా ప్రకారం సామాజిక, రాజకీయ, ఆర్థిక ఇలా సమస్తరంగాల్లో సమాన వాట దక్కాలి. అదే స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య పార్లమెంటరీ ప్రభుత్వంతో కూడిన స్వాతంత్ర, గణతంత్ర రాజ్యానికి నిదర్శనం. కాబట్టి భారతీయ కుల, మత అసమానత సమాజంలో సామాజిక రుగ్మతలని రూపుమాపడానికి సమసమాజ నిర్మాణంలో భాగంగా భారత రాజ్యాంగంలో రిజర్వేషన్స్ పొందుపరచబడం వాటి ఉద్దేశం తప్ప, ఆర్థికంగా వెనుకబడ్డారని నెపంతో రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ మౌలిక సూత్రానికి విరుద్ధం, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా అగ్రకులాలని ఆకర్షించడానికి 5 శాతంకూడా లేని అగ్రకుల పేదల కోసం ఆర్థిక అంశాల పేదరికన్ని జోడించి ఈ ఈ బ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకురావడం అంటే ఒక రకంగా దేశంలో తరతరాలుగా ఏ ఆధారం లేక కడు పేదరికంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటున్నాయి. అగ్రకులాల నుండి ఎలాంటి సామాజిక రాజకీయ పోరాటలు జరగనప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం రెండవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తదనంతరం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చి, ఒకవిధంగా అణగారిన వర్గాల రిజర్వేషన్స్ పెంచకుండా అగ్రకులాల అభివృద్ధికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు మరింత ఉపయోగకరంగా ఉండడం గమనర్హం. ఇకపోతే నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్స్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసిలకి ఇస్తామని జీవో.9 ను తీసుకురవడం గమనార్హం. కానీ ఈ ఒక్క జీవో హైకోర్టులో టెక్నికల్‌గా బలపడలేక కోర్టు ఈ ఒక్క అంశంపై స్టే ఇవ్వడం జరిగింది. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లినా అక్కడ కూడా హైకోర్టు తీర్పును సమర్థించడం అంటే, తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ బీసిల 42 శాతం రిజర్వేషన్ల పట్ల నిబద్ధతతో లేదని నిరూపించుకుంది. నిజంగా కాంగ్రెస్ పార్టీకి, అగ్ర నాయకత్వం అయిన రాహుల్ గాంధీ, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల అభివృద్ధిపట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఉంటే కేంద్రప్రభుత్వంపై సామాజిక, రాజకీయ పోరాటం చేసి పార్లమెంటు చట్టం ద్వారా 9వ షెడ్యూల్లో బీసీ




రిజర్వేషన్ల అంశాన్ని పెట్టించి శాశ్వత పరిష్కార మార్గం చూపే వజ్రకవచం లాంటి రక్షణ చట్టాన్ని తేవాల్సి ఉండే, కానీ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం, రాష్ట్ర నాయకత్వం బీసీల అభివృద్ధి పట్ల నిబద్ధతో లేదని స్పష్టంగా నిరూపితం అవుతున్నది. అదేవిధంగా రాష్ట్రంలో సామాజిక, రాజకీయ పోరాటం చేసే బీసీ సంఘాలు, నాయకులు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకి 42 శాతంరిజర్వేషన్స్ ఇవ్వాలనే అంశంపై దృష్టి పెడుతున్నారు తప్ప, విద్యా, ఉద్యోగ అంశాల్లో కూడా సమాజంలో 56 శాతం ఉన్న బీసీలకు కనీసం 42శాతం ఐన విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఇవ్వాలనే అంశంపై పోరాటం చేయకపోవడం రాష్ట్రంలో బీసీ సమాజంలో సరైన అవగాహన, చైతన్యం లేదని చెప్పడానికి నిదర్శనం. నాడు స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా అంబేద్కర్ వెంట ఎస్సీ, ఎస్టీలు ఉండబట్టి రాజ్యాంగబద్ధ విద్యా, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు దక్కాయి. కానీ అంబేద్కర్ వెంట నడవకుండా, అగ్రవర్ణ నాయకుల పెత్తనం ఉండే కాంగ్రెస్‌లోని పెద్దల మాయలోపడి నాడు బీసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు సాధించుకోలేకపోయారు. తర్వాత మండల కమిషన్ ఉద్యమంలో బీసీలు అధికంగా పాల్గొని జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్స్ సాధించుకోలేకపోయారు. గతంలో మండల కమిషన్ సిఫారసులని అమలు చేయాలని మాన్యశ్రీ కాన్షీరాం దాదాపు రెండు నెలల పాటుపార్లమెంట్ ముందు టెంట్ వేసుకొని ధర్నా చేయడం మూలంగా వి.పి.సింగ్ ప్రభుత్వం ఓబిసిలకి విద్య, ఉద్యోగాల్లో 27 రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టం చేయడం గమనించడం. అందులో భాగంగానే ఆయా రాష్ట్రాల్లో ఉన్న బీసీకులాలకు తగిన విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఇవ్వగలుగుతున్నాయి. కానీ ఒక తమిళనాడు రాష్ట్రంలో మాత్రం ఆ రాష్ట్రంలో ఉన్న సామాజిక, రాజకీయ చైతన్యం మూలంగా పార్టీలకతీతంగా నాటి ముఖ్యమంత్రి ఐన జయలలిత కేంద్ర ప్రభుత్వంతో పోరాడి బీసీల కోసం 69 శాతం రిజర్వేషన్స్ సాధించుకొని రక్షణ కవచం లాంటి 9వ షెడ్యూల్లో పెట్టించుకోవడం గమనార్హం. తమిళనాడు రాష్ట్రం మాదిరిగా తెలంగాణలో కూడా 9 వ షెడ్యూల్లో బిసి రిజర్వేషన్స్ అంశాన్ని పెట్టించి బలమైన రక్షణ కవచం తీసుకురావాలని కొందరు పెద్దలు 42 శాతం రిజర్వే షన్స్ సాధన సమితి పేరుతో బలమైన సామాజిక, రాజ కీయ పోరాటలు చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కానీ బీసీల విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతంరిజర్వేషన్స్ సాధించడం కోసం పార్టీలకి అతీతంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోవడం అంటే అగ్రకుల పార్టీలలో ఉండే ఆధిపత్య పాలక వర్గాల మధ్య ఉండే సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక స్వార్థ స్వభావం ఏవిధంగా ఉందో బహిర్గతంగా నిరూపణ కబడుతున్నది. కానీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకి, బిఆర్ఎస్ నాయకులకు, బిజెపి నాయకులకు బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఉంటే ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై బలమైన సామాజిక రాజకీయ పోరాటాలుచేసి బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్స్ సాధించలేకపోతున్నారు. ఇందులో ఉన్న సత్యాన్ని గ్రహించి 56 శాతం ఉన్న బీసీ సమాజం అగ్రకుల నాయకులకు అభిముఖంగా స్వశక్తిగా, స్వధర్మంతో స్వీయ రాజకీయ వేదికతో పోరాటం చేసి బీసీ సమాజమే తమ హక్కులను సాధించుకోవాలి తప్ప, అగ్రకుల పార్టీ నాయకులపై ఆధారపడడం అంటే, బలమైన జనబలాన్ని కలిగిఉండి, తమశక్తిని తాము తెలుసుకోకపోవడం అంటే బీసీలు స్వీయ పరీక్ష చేసుకోవాలి. ఇకనైనా బిసి సమాజం ఈ అగ్రకుల పాలక వర్గాలైన రెడ్డి, వెలమ, కమ్మ భూస్వామ్య రాజకీయ, పెట్టుబడిదారుల క్షుద్ర రాజకీయాలను గమనిస్తూ స్వీయ రాజకీయ పార్టీ వేదికగా స్వశక్తి, స్వధర్మ రాజకీయాలు చేస్తూ.. ఉత్తరప్రదేశ్, బీహార్, తమిళనాడు వంటి బీసీ నాయకత్వం కలిగిన ప్రభుత్వాలని ఆదర్శంగా తీసుకొని తెలంగాణరాష్ట్రంలో కూడా బీసీ కులాల ఆధ్వర్యంలో బలమైన నాయకత్వాన్ని నడిపిస్తూ, రాష్ట్రంలో అగ్రకులాలకి అభిముఖంగా బీసీలసామాజిక, రాజకీయ, సాంస్కృతిక చైతన్యాన్ని, ఐక్యతని ప్రదర్శించి రాష్ట్రం, కేంద్రంలో బీసీల నాయకత్వాన ప్రభుత్వాలనిఏర్పా టు చేసినప్పుడే ఒక్క బీసీలవే కాదు, ఎస్సీ, ఎస్టీల అణగారిన వర్గాల తరతరాల సకల సమస్యలకి శాశ్వత పరిష్కార మార్గం చూపబడుతాది అనే చారిత్రక సత్యాన్నిఅందరూ గ్రహించాలి. ●


# మీరు రగిలించిన నిప్పు.. మీ ఇంటినే కాలుస్తోంది!

## పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై అఫ్ఘాన్ మాజీ ఎంపి తీవ్ర విమర్శలు



**కాబూల్, అక్టోబరు 18:** పాకిస్థాన్–అఫ్ఘానిస్థాన్ మధ్య ఘర్షణలు మళ్లీ భగ్గుమన్నాయి. అఫ్ఘాన్‌లోని పాక్టికా ప్రావిన్స్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ముగ్గురు యువ క్రికెటర్లుసహా పలువురు మృతి చెందారు. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీంమునీర్‌పై అఫ్ఘాన్ మాజీ ఎంపి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ ఎగదోస్తున్న ఉగ్రవాదం అనే మంట.. ఆయన ఇంటినే (పాక్‌ను ఉద్దేశిస్తూ) కాల్చేస్తోందని వ్యాఖ్యానించారు. తాజా దాడులపై అఫ్ఘాన్ మాజీ ఎంపి మరియం సోలైమాంఖిల్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. పాక్‌ది పిరికిచర్య అంటూ దాడులను తీవ్రంగా ఖండించారు. భారత్, అఫ్ఘాన్‌లపై పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, దాని సైన్యం దశాబ్దాలుగా ఇదే హింసకు పాల్పడుతోందన్నారు. వాళ్లు చేసే దాడుల్లో యువ క్రికెటర్లు, చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకరమన్నారు. ఈ క్రమంలోనే ఆమె పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఉగ్రవాదుల్ని పెంచి, వారిని ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారన్నారు. 'మీరు ఎగదోసిన మంటే..

మీ సొంత ఇంటిని కాల్చేస్తోందని గుర్తు పెట్టుకోండి' అని వ్యాఖ్యానించారు. ఇక, అఫ్ఘాన్‌కు భారత్ మద్దతును ఆమె ప్రశంసించారు. ఇటీవల అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి ఆమీర్ ముత్తాఖీ ఇక్కడ పర్యటించిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్‌కు అఫ్ఘాన్ దగ్గరవ్వడాన్ని పాక్ సహించలేకపోతుందని విమర్శించారు. మా ఇరుదేశాల మధ్య శాంతిని చూడలేకపోతుందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా తీవ్రవాద భావజాలానికి వ్యతిరేకంగా భారత్–అఫ్ఘాన్ మధ్య బలమైన సహకారం ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం అర్ధరాత్రి అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇందులో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంక జట్లతో తలపడబోయే ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఎసిబి) ప్రకటించింది. 48 గంటపల కాల్పుల విరమణ పూర్తయిన వెంటనే ఈ దాడులు జరగడం గమనార్హం.



# అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులు

**- ముగ్గురు క్రికెటర్లతో సహా 8 మంది మృతి - మరో ఏడుగురికి గాయాలు - పిరికిపంద చర్యగా అభివర్ణించిన అఫ్ఘాన్ - భారత్ సహా ప్రపంచ దేశాలు ఖండన - దాడులు మా పనే: పాక్ అంగీకారం - తీరుమారని పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ - భారత్‌పై మళ్లీ అణు బెదిరింపులు**

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ పాకిస్తాన్, అఫ్ఘన్‌పై వైమానిక దాడులకు పాల్పడింది. ఈస్ట్రన్ పాక్టికా ప్రావిన్స్‌పై శుక్రవారం రాత్రి జరిపిన వైమానిక దాడుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగురు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు అఫ్ఘన్ క్రికెటర్లు ఉన్నారు. ఆ ముగ్గురిని కబీర్, సిగ్బతుల్లా, హారూన్‌లుగా గుర్తించినట్లు అఫ్ఘన్ క్రికెట్ బోర్డు తెలిపింది. పాక్ సరిహద్దులోని తూర్పు పాక్టికా ప్రావిన్స్‌లోని షరానా నుంచి ఉర్గున్‌కు తిరిగొచ్చి సమావేశమై ఉండగా దాడి జరిగిందని అఫ్ఘన్ అధికార వర్గాలు వెల్లడించాయి. పాక్ దాడిని పిరికిపంద చర్యగా తాలిబన్ ప్రభుత్వం అభివర్ణించింది. భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయి. ఈ దాడికి నిరసనగా, పాకిస్థాన్‌తో జరగాల్సిన త్రైపాక్షి క టీ20 సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్లు అఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు(ఎసిబి) ప్రకటించింది. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు నిర్ణయంతో నవంబర్ 5 నుంచి 29 వరకు లాహోర్, రావల్పిండిలలో జరగాల్సిన ఈ ట్రైసిరీస్ అనిశ్చితిలో పడింది. అయితే, ఆఫ్ఘన్ సరిహద్దుల్లోని టీటీపీ అనుబంధ సంస్థ అయిన హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుని కచ్చితత్వంతో కూడిన వైమానిక దాడులు చేశామని పాక్ అంగీకరించింది. ఈ ఘటనపై ఆఫ్గన్ క్రికెట్ కెప్టెన్ రషీద్ ఖాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక పాకిస్తాన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాక్ చర్యను పూర్తిగా అనైతికంగా, అమానుషంగా ఆయన పేర్కొన్నారు. పౌరులు, మహిళలు, పిల్లలు, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కంటున్న యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా అనైతికం, అమానుషమని, పాకిస్థాన్ చట్టవిరుద్ధమైన చర్యలతో మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించిందంటూ ఫైర్ అయ్యాడు. ఈ మానవ హక్కుల ఉల్లంఘనలను అంతర్జాతీయ వేదికపై లేవనెత్తాలని రషీద్ ఖాన్ డిమాండ్ చేశారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో తోక ముడిచిన పాక్ ఇప్పటికీ తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ తాజాగా మరోసారి భారత్‌ను అణ్వాయుధాల పేరుతో బెదిరించే ప్రయత్నం చేశారు. కాకుల్‌లోని పాకిస్థాన్ మిలటరీ అకాడమీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆసిమ్ మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. అణ్వాయుధ ప్రపంచంలో పోరాటాలకు తావులేదని అంటూనే భారత్‌పై విషం కక్కారు. భారత్ నుంచి రెచ్చగొట్టే చర్యలు చిన్నగా ఉన్నా పాకిస్తాన్ ఊహించని విధంగా నిర్ణయాత్మకమైన జవాబు ఇస్తుందని అన్నారు. పాక్ తన శక్తి సామర్థ్యాలను పెంచుకుంటోందని, భారత భౌగోళిక భద్రతను దెబ్బతీయగలమని అన్నారు. యుద్ధం తర్వాత పరిణామాలకు భారత్ బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. భారత్ ఏదైనా రెచ్చగొట్టే చర్యకు పాల్పడితే తమ నుంచి నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. పాక్‌లో ఉంటున్న అఫ్ఘనిస్తానీలు వెంటనే దేశాన్ని వీడాలని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తేల్చి చెప్పారు. పాక్ భూభాగం, ఇక్కడి వనరులు 250 మిలియన్‌ల మంది పాక్ పౌరులకేనని స్పష్టం చేశారు. ఆత్మగౌరవం ఉన్న ఏ దేశం విదేశీ భూమి, వనరులపై ఆధారపడదని అన్నారు. అఫ్ఘనిస్తానీల కోసం కాబుల్‌లో ఇస్లామిక్ ప్రభుత్వం ఒకటి ఉందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "ఒకప్పుడు మా ఆశ్రయంలో తలదాచుకున్న కాబూల్ పాలకులు, ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చుని మాపై కుట్ర చేస్తున్నారు. ఇకపై శాంతి చర్చలు, విజ్ఞప్తులు ఉండవు. ఉగ్రవాదం ఎక్కడి నుంచి పుట్టుకొచ్చినా, వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికే ఎనిమిది యుద్ధాలను పరిష్కరించానని, ఇప్పుడు పాకిస్తాన్– అఫ్ఘనిస్తాన్ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించడమే తన తదుపరి లక్ష్యమని ఆయన ప్రకటించారు. ఆ వివాదాన్ని పరిష్కరించడం తనకు చాలా సులువైన పని అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో లంఛ్ సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. పాక్ దాడి చేసిందో లేదా ఆఫ్గాన్ నుంచి దాడి జరుగుతుందో నాకు అర్థమైంది. నేను గానీ దానిని పరిష్కరించాల్సి వస్తే, దాన్ని పరిష్కరించడం నాకు సులభం అని వ్యాఖ్యానించారు.



# ట్రంప్‌తో భేటీ వేళ పుతిన్‌ను అరెస్టు చేస్తారా?

**వాషింగ్టన్, అక్టోబరు 18:** అమెరికా రాష్ట్రం అలాస్కాలో భేటీ తర్వాత.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి సమావేశమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్–రష్యా మధ్య యుద్ధాన్ని ముగించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోన్న ట్రంప్.. ఈసారి ఐరోపాకు చెందిన హంగరీ దేశంతో పుతిన్‌తో భేటీ కానున్నారు. దీనికి సంబంధించి ఇంతవరకు తేదీలు ఖరారు కాలేదు. ఈ సమావేశం వేళ.. అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిసి) జారీ చేసిన వారెంట్ కింద పుతిన్‌ను అరెస్టు చేస్తారంటూ వార్తలు వస్తున్నాయి. ఐసిసికి ప్రత్యేకంగా పోలీసు దళం అంటూ ఏదీ లేకపోవడంతో సొంతంగా అరెస్టులు చేయలేదు. అరెస్టు వారెంటును అమలు చేయడానికి సభ్య దేశాలపై అధారపడుతుంది. దీని ప్రకారం.. రష్యా అధ్యక్షుడి విమానం తమ గగనతలంలోకి ప్రవేశించగానే హంగరీ, దాని పొరుగు దేశాలు సెర్బియా, రొమేనియా ఆయనను అరెస్టు చేసేందుకు వీలుంటుంది. దీనికి సంబంధించి జర్మనీ నుంచి హంగరీకి రిక్వెస్ట్ కూడా వచ్చింది. ఐసిసిలో హంగరీ సభ్యదేశమే అయినప్పటికీ.. ఆ సభ్యత్వాన్ని వదులుకోవాలని ప్రధాని విక్టర్ ఒర్బన్ నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్‌లోనే దానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. అయినాసరే, అరెస్టు చేయడానికి అవకాశం ఉంటుంది. అధ్యక్షుడు ట్రంప్‌నకు ఒర్బన్ చిరకాల మిత్రుడు. అదే సమయంలో రష్యాతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పుతిన్ రక్షణకు హంగరీ హామీ ఇస్తోంది.

# రిజర్వుబ్యాంకు బంగారం నిల్వలు రూ.9 లక్షలకోట్లు!

**న్యూఢిల్లీ,అక్టోబరు 18:** భారత రిజర్వ్ బ్యాంక్ పెద్ద ఎత్తున బంగారం కొనుగోళ్లు జరుపుతోంది. ఇప్పుడు చరిత్రలో తొలిసారి భారత్‌లో బంగారం నిల్వలు 100 బిలియన్ డాలర్ల మార్కును అధిగమించాయి. చరిత్రలో ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. ఈ మేరకు ఆర్బీఐ ఇటీవల విదేశీ మారకపు నిల్వలకు సంబంధించిన డేటా విడుదల చేసింది. బంగారం ధరలు విపరీతంగా పెరుగుతుండటం వల్ల కూడా ఆర్బీఐ గోల్డ్ కొనుగోలు చేస్తోంది. మొత్తం భారత్‌లో బంగారం నిల్వలు ఇటీవల వారం వ్యవధిలోనే 3.595 బిలియన్ డాలర్లు పెరిగి విలువ అక్టోబర్ 10 నాటికి 102.365 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది భారత కరెన్సీలో చూస్తే ఏకంగా రూ. 9 లక్షల కోట్లకుపైనే ఉంటుంది. అయితే ఇక్కడ బంగారం నిల్వలు పెరిగినా ఓవరాల్‌గా విదేశీ మారకం నిల్వలు మాత్రం తగ్గాయి. ఇది 2.18 బిలియన్ డాలర్లకుపైగా తగ్గి 697.784 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మొత్తం ఫారెన్ ఎక్స్ఛేంజ్ రిజర్వ్‌ల్లో బంగారం నిల్వలు 14.7 శాతానికి చేరగా 1996–97 తర్వాత ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి కావడం విశేషం. గత దశాబ్ద కాలంలో భారత్.. బంగారం నిల్వల్ని వేగంగా పెంచుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో విదేశీ మారకంలో అప్పుడు 7 శాతంగా ఉండగా ఇప్పుడు రెట్టింపు చేస్కొని ఏకంగా 15 శాతానికి పెంచుకోవడం విశేషం. ఇది కేంద్ర బ్యాంక్ బంగారం కొనుగోలు చేయడాన్ని ధరల పెరుగుదలను ప్రతిబింబిస్తుందని చెప్పొచ్చు. ఏదేమైనా గతేడాది కంటే ఈ సంవత్సరం.. ఆర్బీఐ బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేయలేదు.

# ప్రపంచ మార్కెట్లను శాసించే సత్తా భారత్‌కే

## కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్




**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన వరల్డ్ సమ్మిట్‌లో ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు. ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం అని వివరించారు. చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్ నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి.

# 27 నెలలుగా జీతాలే లేవు..

## పంచాయితీ ఆఫీసు ముందే వాటర్ మ్యాన్ ఆత్మహత్య!



**కాలాబురాగి, అక్టోబరు 18:** 27 నెలలుగా జీతం రావడం లేదన్న మనస్తాపం ఓపక్క.. అధికారుల వేధింపులు మరోపక్క. తాళలేక ఓ వాటర్ మ్యాన్ తాను పనిచేస్తున్న పంచాయతీ కార్యాలయం ముందే ఆత్మహత్య చేసుకున్నాడు. కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. హుంగనూరు గ్రామ పంచాయతీలో 2016 నుంచి వాటర్ మ్యాన్‌గా పనిచేస్తున్న చికూస నాయక అనే వ్యక్తి, తనకు రావాల్సిన జీతాల కోసం ఏళ్లుగా పోరాడుతున్నాడు. తన ఆవేదనను వివరిస్తూ రాసిన సూసైడ్ నోట్‌లో పలు కీలక విషయాలను వెల్లడించాడు. నాకు 27 నెలలుగా జీతం రాలేదు. ఈ విషయంపై పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ), గ్రామ పంచాయతీ అధ్యక్షురాలికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. చివరికి జిల్లా పంచాయతీ సీఈఓను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేగాక పీడీఓ రామే గౌడ, పంచాయతీ అధ్యక్షురాలి భర్త మోహన్ కుమార్ తనను మానసికంగా తీవ్రంగా వేధించారని చికూస నాయక ఆరోపించాడు. సెలవు అడిగితే నా స్థానంలో వేరే వ్యక్తిని చూసుకుని వెళ్లమనేవారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆఫీసులోనే ఉండమని బలవంతం చేసేవారు. వారి వేధింపుల వల్లే నేను చనిపోతున్నాను. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూసైడ్ నోట్‌లో కోరాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. సూసైడ్ నోట్ ఆధారంగా పీడీఓ, గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు, ఆమె భర్తపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే జిల్లా పంచాయతీ సీఈఓ స్పందించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పీడీఓ రామే గౌడను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దురదృష్టకర సంఘటనపై కర్ణాటక బీజేపీ, సిద్ధరామయ్య ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఆత్మహత్యల భాగ్యంలో మరో ప్రభుత్వ ఉద్యోగి బలి అయ్యాడు.



# ఉక్రెయిన్ అధ్యక్షుడితో అమెరికా అధ్యక్షుడి భేటీ!

## అందంగా ఉన్నారంటూ జెలెన్‌స్కీకి ట్రంప్ కితాబు


**వాషింగ్టన్, అక్టోబరు 18:** గాజాపై హమాస్ ఇజ్రాయెల్‌లమధ్య ఒప్పందం పూర్తిచేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఉక్రెయిన్‌రష్యా యుద్ధంపై పూర్తిగా దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ భేటీ అయ్యారు. తోమహాక్ క్షిపణులు, ఇతర ఆయుధాల కోసం జెలెన్‌స్కీ అమెరికా చేరుకున్నారు. వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. క్యాబినెట్ రూమ్‌లో జరిగిన లంచ్ మీటింగ్‌కి జెలెన్‌స్కీ స్టైలిష్ షూట్ ధరించి వచ్చారు. ఆ సూట్ అధ్యక్షుడి దృష్టిని ఆకర్షించింది. జాకెట్ నిజానికి చాలా స్టైలిష్‌గా ఉంది. ఇందులో మీరు చాలా అందంగా కనిపిస్తున్నారు అంటూ అధ్యక్షుడు కితాబిచ్చారు. అక్కడితో ఆగకుండా అవును, చాలా అందంగా అంటూనే ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

# స్వదేశీ పరిజ్ఞానంతో శ్వాసకోశ వ్యాధులకు ఔషధం తయారీ

## కొత్త యాంటీ బయాటిక్ 'నాఫిథ్రోమైసిన్' అభివృద్ధి

**న్యూఢిల్లీ,అక్టోబరు 18:** వైద్య పరిశోధన రంగంలో భారత్ ఒక కీలక మైలురాయిని అందుకుంది. దేశంలోనే తొలిసారిగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 'నాఫిథ్రోమైసిన్' అనే కొత్త యాంటీబయాటిక్‌ను అభివృద్ధి చేసినట్టు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్ శనివారం ప్రకటించారు. మొండిగా మారిన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో ఈ యాంటీబయాటిక్ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఒక వైద్య సదస్సులో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా క్యాన్సర్ రోగులు, మధుమేహం అదుపులో లేని వారికి ఈ కొత్త ఔషధం ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ఈ ఔషధానికి సంబంధించిన ఆలోచన, అభివృద్ధి, క్లినికల్ ప్రయోగాలు అన్నీ పూర్తిగా భారత్‌లోనే జరగడం ఫార్మా రంగంలో ఆత్మనిర్భరతకు నిదర్శనమని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో, హీమోఫిలియా వ్యాధికి జన్యు చికిత్సలో కూడా భారత్ చరిత్రాత్మక విజయం సాధించిందని మంత్రి వెల్లడించారు. దేశీయంగా నిర్వహించిన తొలి క్లినికల్ ట్రయల్ విజయవంతమైందని, ఈ చికిత్స ద్వారా 60 నుంచి 70 శాతం వరకు వ్యాధిని సరిదిద్దగలిగామని ఆయన చెప్పారు. ప్రయోగాల ఫలితాలను ఖిన్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌ఖిలో ప్రచురించారని, వైద్య పరిశోధనల సత్తాను ప్రపంచానికి చాటిందని అన్నారు.

# మొజాంబిక్ తీరంలో పడవ బోల్తా ముగ్గురు భారతీయులు మృతి



**మపుటో, అక్టోబరు 18:** మొజాంబిక్‌లోని బీరా పోర్టు తీరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారతీయులతో ప్రయాణిస్తున్న ఒక బోటు బోల్తా పడటంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గల్లంతయ్యారు. ఈ దురదృష్టకర సంఘటనను మొజాంబిక్‌లోని భారత హైకమిషన్ అధికారికంగా ధ్రువీకరించింది. అసలేం జరిగిందంటే సముద్రంలో లంగరు వేసి ఉన్న ఒక ఆయిల్ ట్యాంకర్‌లోకి సిబ్బందిని తరలించేందుకు 14 మంది భారతీయులతో ఒక బోటు బయలుదేరింది. బీరా పోర్టు సమీపంలో ఈ సిబ్బంది బదిలీ ప్రక్రియ జరుగుతుండగా, అనుకోని రీతిలో బోటు నీటిలో బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.


# ప్రశాంత్‌కిశోర్‌కు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ ప్రశంసలు!

**పాట్నా, అక్టోబరు 18:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటున్న తరుణంలో జన్ సూరజ్ పార్టీ అధినేత, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌పై రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిశోర్ చేపట్టిన ఉద్యమం రాష్ట్ర రాజకీయాలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుందని, ఈ ఎన్నికల్లో ఆయన పార్టీ కచ్చితంగా కొన్ని స్థానాలను గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. హరివంశ్ మాట్లాడుతూ, ప్రధాన రాజకీయ పక్షాలు పట్టించుకోవడం మానేసిన కీలకమైన ప్రజా సమస్యలను ప్రశాంత్ కిశోర్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. అయితే, ఈ సమస్యలకు పరిష్కారం దొరకడానికి చాలా సమయం పడుతుందని అభిప్రాయపడ్డారు. పీకే లేవనెత్తుతున్న అంశాలను ప్రస్తుతం ఇతర పార్టీలు కూడా ప్రస్తావిస్తున్నప్పటికీ, వాటికి తగినంత ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ రాజకీయ విధానాన్ని ఆయన ప్రముఖ సోషలిస్టు నేతలు జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియాలతో పోల్చారు. 1967 నాటికి ఆ నేతలు లేవనెత్తిన ప్రజా సమస్యలు రాజకీయాలను ఎలా ప్రభావితం చేశాయో గుర్తుచేశారు. అదేవిధంగా, ప్రశాంత్ కిశోర్ ప్రస్తావిస్తున్న అంశాలు కూడా భవిష్యత్తులో బీహార్ రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపుతాయని ఆయన అంచనా వేశారు. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు.

# సంక్షిప్తంగా..

## విమానం గాలిలో ఉండగా లగేజీలో మంటలు

**బీజింగ్, అక్టోబరు 18:** విమానం గాల్లో ఉన్న సమయంలో ఓ ప్రయాణికుడి లగేజీలో మంటలు చెలరేగిన ఘటన చైనాలో చోటుచేసుకుంది. లగేజీలోని బ్యాటరీ పేలడంతో ప్రయాణికులంతా భయభ్రాంతులకు గురయ్యారు. విమానంలో పొగ చేరడంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఎయిర్ చైనా విమానయాన సంస్థకు చెందిన విమానం శనివారం తూర్పు చైనాలోని హాంగ్‌జౌ నుంచి కొరియాలోని సియోల్ సమీపంలోని ఇంచియాన్‌కు బయల్దేరింది.



విమానం గాలిలోకి లేచిన కొంత సేపటికే ఓ ప్రయాణికుడి లగేజీలోని లిథియం బ్యాటరీ పేలడంతో మంటలు అంటుకున్నాయి. మంటలు ఓవర్‌హెడ్ బిన్ నుంచి బయటకు రావడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.

## సమీర్ వాంఖడే కేసులో కేంద్రానికి రూ.20 వేలు జరిమానా

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఐఆర్ఎస్ ఆఫీసర్, మాజీ ఎన్సీబీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే కేసులో కేంద్రానికి 20 వేల జరిమానా విధించింది ఢిల్లీ హైకోర్టు. సమీర్ వాంఖడే ప్రమోషన్‌కు చెందిన కేసులో దాఖలు చేసిన పిటీషన్‌లో కొన్ని వాస్తవాలను దాచిపెట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఫైన్ వేసింది. జస్టిస్ నవీన్ చావ్లా, మధు జైన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. అభ్యర్థన దాఖలు చేయడానికి ముందు కేంద్రం అన్ని అంశాలను వాస్తవికంగా చెప్పాలని ధర్మాసనం పేర్కొన్నది. షారూక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్‌ను ఓ రేవ్ పార్టీ కేసులో అరెస్టు చేసిన సమయంలో సమీర్ వాంఖడే అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం సమీర్ వాంఖడే ఆర్థిక శాఖకు చెందిన రెవెన్యూ డిపార్టమెంట్‌లో అదనపు కమిషనర్‌గా చేస్తున్నారు. షారూక్ కుమారుడిని అరెస్టు చేసిన సమయంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోలో ముంబై జోనల్ డైరెక్టర్‌గా చేశారు. ఒకవేళ అర్హుడైతే వాంఖడేను జాయింట్ కమిషనర్‌గా ప్రమోట్ చేయాలని కేంద్రానికి క్యాట్ ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు ఆగస్టు 29వ తేదీన తన తీర్పులో సమర్థించింది.

## శబరిమలై ఆలయ ప్రధాన పూజారిగా ఇడి ప్రసాద్



**పతనంతిట్ట, అక్టోబరు 18:** కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి ప్రధాన పూజారిగా ఈడీ ప్రసాద్ ఎంపికయ్యారు. ఆయన స్వగ్రామం త్రిసూరు జిల్లాలోని చాలకుడి. సంప్రదాయ పద్ధతిలో డ్రా విధానంలో మేల్‌సంతిని ఎంపిక చేశారు. ఇవాళ ఉదయం 8 గంటలకు సన్నిధానంలో ప్రధాన పూజారి ఎంపిక ప్రక్రియ జరిగింది. ప్రస్తుతం ఆరేశ్వరం శ్రీ ధర్మ శాస్త ఆలయంలో ప్రసాద్ పూజారిగా చేస్తున్నారు. పాండలం రాచ కుటుంబానికి చెందిన కశ్యప వర్మ ఆధ్వర్యంలో శబరిమల మేల్‌సంతి డ్రా జరిగింది. శబరిమల మేల్‌సంతి ఎంపిక ప్రక్రియను పాండలం రాచ కుటుంబీకుల చిన్నారులతో చేపట్టాలని 2011లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం డ్రా నిర్వహించారు. కశ్యప్ ప్రస్తుతం అయిదో గ్రేడ్ చదువుతున్నాడు. నెదర్లాండ్స్‌లోని అల్మేర్‌లో ఆ పిల్లోడు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు.

## మంటల్లో చిక్కుకున్న గరీబ్‌రథ్‌కోచ్



ఫతేఘర్‌సాహిబ్, అక్టోబరు 18: అమృత్‌సర్ సహర్సా గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీకి హటాత్తుగా మంటలు అలుముకున్నాయి. సమీపంలోని సిర్‌హింద్ రైల్వేస్టేషన్‌కు సమీపంలో ఈ మంటలు ఉన్న బోగీ దగ్ధం అవుతుండటంతో ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు తెలిపారు. రైల్వేబోర్డు వివరాలప్రకారం ఒక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతున్నట్లు రైల్వేబోర్డు ప్రకటన విడుదలచేసింది. ఉదయం 7.30 గంటలకు మంటలు అలుముకున్నాయి. అమృత్‌సర్‌నుంచి వస్తున్న ఈ రైలు సిర్‌హింద్ స్టేషన్ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. జిఆర్‌పి పోలీసులు మాత్రం ఒక ఎసి కోచ్‌నుంచి పొగరావడాన్ని గమనించామని చెప్పారు ప్రయాణికుడు ఒకరు అలారమ్ చైన్ లాగారు. దీనితో ప్యాసింజర్లు అందరూ సురక్షితంగా కోచ్‌నుంచి బయటపడ్డారు.



## 21న కేదారగౌరీ వ్రతం

**శ్రీకాళహస్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కేదారగౌరీ వ్రతాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయాధికారి డి.బాపిరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పూజలు మహిళల మనోభావాలకు అనుగుణంగా నిర్వహిస్తామన్నారు. ఈ ఏర్పాట్లకు సంబంధించి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సూచనలతో అధికారులు, అర్చకులు, వేదపండితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏర్పాట్లకు సంబంధించి దిశా నిర్దేశం చేసారన్నారు. సామూహిక కేదారగౌరీ వ్రతాన్ని రాయలవారి మండపంలో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇళ్ళలో నిర్వహించుకోలేని వారు ఆలయంలో పాల్గొంటున్నారు. ఈ వ్రతంలో పాల్గొనే మహిళలకు ఆలయం తరఫున వాయనాలు అందించటమే కాకుండా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసామన్నారు. ఆలయంలో నిర్వహించే సేవలు, రాహుకేతు దోష నివారణ పూజలు యథావిధిగా జరుగుతాయని వివరించారు. ఈ నెల 25న నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు ఇఒ డి.బాపిరెడ్డి తెలిపారు.

## మోడీపై పొగడ్తలు ఆపి ఎపికి నిధులు తెండి

### - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**విజయవాడ, అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాని నరేంద్రమోడీ మాటలతో బురిడీ కొట్టిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదన్నారు. మోడీ రాష్ట్రంలో సభలకు వచ్చినప్పుడల్లా రూ.200ల నుంచి రూ.300కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇటీవల జిఎస్‌టి సభ పేరుతో ఏపీ ప్రభుత్వం రూ.300 కోట్లు ఖర్చు చేసినా రాష్ట్రానికి రూపాయి పెట్టుబడి ప్రకటించలేదన్నారు. ఆత్మనిర్భర్ భారత్ పేరుతో పేదలను దోచుకుని పెద్దలకు రాయితీలు ఇస్తున్నారని, ఇటువంటి విధానాలను ప్రజలు అంగీకరించరని, తిరగబడతారని హెచ్చరించారు. విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డితో కలిసి శ్రీనివాసరావు మాట్లాడారు. బిజెపి నాయకులు చెప్పే అభివృద్ధి బూటకం, రాయలసీమ డిక్లరేషన్ నాటకం అన్నారు. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు జిఎస్‌టి పేరుతో సభలు జరుపుతున్నారని పేర్కొన్నారు. జిఎస్‌టి వల్ల పెద్దగా మిగిలేదేమీ లేదని, మనిషికి రూ.1600 మాత్రమేనని అన్నారు. రూ.5000 కోట్లు పెడితే మెడికల్ కళాశాలలు పూర్తవుతాయని, అయినా చేయకుండా గూగుల్‌కు రూ.22 వేల కోట్లు మినహాయింపులు ఇచ్చారని ప్రపంచ చరిత్రలో ఇంత పెద్దమొత్తంలో సబ్సిడీ ఇచ్చింది లేదన్నారు. బిజెపి అధికారంలోకి ఉండి రాయలసీమ డిక్లరేషన్ అమలు చేయకపోవడంపై ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ పొగడటం మాని రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టాలని సూచించారు.

# నకిలీ మద్యం నిరోధంలో దూకుడు

- ఎక్సైజ్ సురక్ష యాప్‌కి విశేష స్పందన
- 79వేల మందికి పైగా డౌన్‌లోడ్
- 1,81,738 స్కాన్లు... 174,687 లేబుల్స్ నిజమైనవిగా గుర్తింపు
- 3,152 స్కాన్ల పరంగా డ్యామేజ్ లేబుల్స్... ఆ మద్యం వెనక్కి
- స్కాన్ చేసిన తరువాతే మద్యం విక్రయాలు: ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ, అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం నియంత్రణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధ, ఎక్సైజ్ శాఖ చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ఇటీవల ప్రారంభించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష" మొబైల్ యాప్ ప్రజల్లో విశేష ఆదరణ పొందింది. ఈ యాప్ ద్వారా వినియోగదారులు తమకు అందిన మద్యం బాటిల్‌పై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి దాని ప్రామాణికతను నిర్ధారించునే అవకాశం కలిగింది. మరోవైపు స్కాన్ చేసిన తరువాతే మద్యం విక్రయాలు జరపాలని ఎక్సైజ్ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్ 13 నుండి 18 వరకు యాప్‌ను 79 వేల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ కాలంలో మొత్తం 1,81,738 స్కాన్లు జరగగా, వాటిలో 1,74,687 లేబుల్స్ నిజమైనవిగా తేలాయి. మిగిలిన 3,152 స్కాన్ల పరంగా డ్యామేజ్ లేబుల్స్, తప్పు అక్షరసంఖ్య కోడ్లు వంటి కారణాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటిని వియోగదారులకు విక్రయించకుండా వెనక్కి పంపించారు.

ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, యాప్ ద్వారా సేకరించిన సమాచారం నకిలీ మద్యం కదలికలను గుర్తించడంలో ముఖ్యపాత్ర పోషిస్తోంది. ఈ యాప్ వినియోగదారుల ద్వారా వచ్చిన నివేదికలను విశ్లేషిస్తూ, అధికారులు ప్రతి ప్రాంతంలో లేబుల్స్‌ను ధృవీకరిస్తున్నారు. నకిలీ లేదా చెల్లని కోడ్ కనుగొనబడిన వెంటనే సిస్టమ్ స్వయంచాలకంగా అలర్ట్ ఇస్తుందని అధికారులు పేర్కొన్నారు. యాప్



స్కాన్ చేసి చూస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర(ఫైల్ ఫోటో)

పారదర్శకతను పెంచడమే కాకుండా, వినియోగదారుల అవగాహనను కూడా పెంచుతోంది.

రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం దందా నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు 5000 శాంపిల్స్‌ను ఎక్సైజ్ శాఖ తనిఖీ చేసింది. అన్ని సక్రమంగానే ఉన్నట్లు గుర్తించారు. మొలకల చెరువు, ఇబ్రహీంపట్నంకు సంబంధించి గుంటూరులోని ప్రయోగశాలకు 45 మద్యం శాంపిళ్లను పంపించింది. ల్యాబ్‌లో నిర్వహించిన రసాయన పరీక్షల్లో కొన్ని నమూనాలు నాణ్యత ప్రమాణాలు అందుకోలేకపోయినట్లు తేలింది. ఆల్కహాల్ శాతం తక్కువగా ఉన్న విషయాన్ని గుర్తించారు. ఈ ఫలితాల ఆధారంగా మరింత లోతుగా పరిశోధనలు కొనసాగుతాయని, నాణ్యత ప్రమాణాలు ఉల్లంఘించిన తయారీదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని శాఖ ప్రకటించింది.

అధికారికంగా సీల్ చేయబడిన బాటిల్స్ మాత్రమే కొనుగోలు చేయాలని, అనుమానాస్పద బాటిల్ కనిపించినప్పుడు వెంటనే సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేయాలని సూచించింది. నకిలీ లేదా చెల్లని కోడ్ గుర్తిస్తే దాన్ని వెంటనే తిరస్కరించాలని ప్రజలను కోరింది. నకిలీ మద్యం తయారీ, నిల్వ, సరఫరా లేదా అమ్మకాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పారదర్శకతను పెంచే దిశగా ఎక్సైజ్ శాఖ తీసుకున్న ఈ చర్య రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు పొందుతోంది. సురక్ష యాప్ ద్వారా ప్రజల భాగస్వామ్యం పెరగడం, వ్యవస్థపై నమ్మకం మరింత బలపడడం మద్యం నియంత్రణలో పెద్ద ముందడుగుగా పరిగణించబడుతోంది.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

### మంత్రులు అచ్చెం నాయుడు, వాసంశెట్టి సుభాష్, నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు, అక్టోబరు 18 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతాంగానికి, ప్రజలకు మేలు జరిగేలా వ్యవసాయ మార్కెట్ కమిటీకి సెస్ ద్వారా వచ్చే ఆదాయం పాలకవర్గాలే నిర్ణయం తీసుకోవడంతో పాటు స్వయంప్రతిపత్తి కలిగేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తద్వారా పాలకవర్గాలకు గౌరవం పెరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం జరిగిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సభకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పీతల సుజాత, కుడిపూడి సత్తిబాబు, పెచ్చెట్టి చంద్రమోళి, వలవల బాబ్జి, పొత్తూరి రామరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, ఉన్నమట్ల కబర్ది తదితరులు పాల్గొని మాట్లాడారు. ముందుగా కమిటీ పాలకవర్గ అధ్యక్షునిగా కోడి విజయభాస్కర్, ఉపాధ్యక్షునిగా రాపాక రత్నంరాజు, డైరెక్టర్లతో మంత్రి రామానాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రి అచ్చెం నాయుడు మాట్లాడుతూ వచ్చే 26వ తేదీ నుంచి రబీ ధాన్యం కొనుగోలు మొదలవుతాయని, 24 గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీలన్నిటిని అమలు చేసామన్నారు. రాష్ట్రాన్ని చిన్నా భిన్నం చేసిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి రావడం, ఆయనకు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మోడీ ఈ ముగ్గురి కలయిక రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. మరో మంత్రి సుభాష్ మాట్లాడుతూ బీసీలకు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా మేలు జరిగిందంటే టిడిపిలో మాత్రమే అన్నారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చరిత్రలో మొట్టమొదటిసారిగా బలహీనవర్గాలైన బీసీలకు చైర్మన్ పదవి కట్టబెట్టడం బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్నా నిబద్దత అని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 50శాతం రాయితీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందిస్తే గత ప్రభుత్వంలో కనీసం బరకం ముక్క కూడా ఇవ్వలేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో మళ్లీ రాయితీతో యాంత్రికరణ పరికరాలు అందజేయడం జరుగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే రైస్ మిల్లుల వద్ద రెండు మూడు రోజులు పడిగాపులు పడడంతో పాటు ధాన్యం సొమ్ము అందేది కాదు. నేడు ఆ పరిస్థితి లేదు. రైతులు తమకిష్టమైన రైస్ మిల్లు వద్ద అమ్ముకోవడంతోపాటు 24 గంటల్లోపు ధాన్యం సొమ్ము జమ జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా మేలు జరిగే కార్యక్రమాలతోనే ముందుకు వెళుతుందన్నారు. సభలో చైర్మన్ విజయభాస్కర్, ఇతర పాలకవర్గ సభ్యులను మంత్రులు సత్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ తరఫున మంత్రి అచ్చం నాయుడు, సుభాష్, పితాని సత్యనారాయణ తదితరులను మంత్రి రామానాయుడుతో కలిసి విజయభాస్కర్ సత్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఓ పండుగ వాతావరణం లో సాగింది. వేలాది మంది రైతులతో పాటు టిడిపి జనసేన, బిజెపి శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో నియోజకవర్గ నలుమూలల నుంచి పాల్గొన్నారు.

# చేతిలో చిల్లిగవ్వ లేదు.. పండగ ఎలా జరుపుకునేది?

### సామాన్యుడి బతుకు దుర్భరం

**శ్రీకాళహస్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** చేతిలో చిల్లి గవ్వ లేదు. అప్పు అడుగదామంటే అప్పు ఇచ్చే దాత కరువయ్యాడు. మరి పండగ ఎలా చేసుకోవాలి? మార్కెట్లో చూస్తే ధరల దరువు దడ పెట్టిస్తుంది. ఈ పరిస్థితిలో పండగలు ఎలా జరుపుకోవాలనే మీమాంశంలో సామాన్యుడు కొట్టుమిట్టాడుతున్నాడు. ఇక గ్రామాల్లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మూడు రోజులుగా ఎడతెరపిలేని వానలతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితి. ఈ స్థితిలో పండగ ఏం చేసుకుంటామనే నిరాశ నిస్పృహలు చోటు చేసుకున్నాయి. దాంతో పండగలకు రద్దీగా కళకళలాడే దుకాణాలు జనం లేక వెలవెల బోతున్నాయి. ఇక టపాసుల ధరలు ఆకాశాన్ని అంటాయి. దాంతో టపాకాయల చిటపటలు కూడా వినబడటం లేదు. దీపావళి చిటపటలు దేవుడెరుగు నిత్యావసర సరకుల ధరలు దడపుట్టిస్తున్నాయి. నూనెల ధరలు తగ్గినట్లు అనిపిస్తుండగా అనుకున్న స్థాయిలో తగ్గలేదు. దీపావళి పండగను చేసుకోవాలనే తపన ఉన్నా పనుల్లేక తల్లడిల్లుతున్నారు. దాంతో దీపావళి,



వర్షంతో వెలవెలబోతున్న బాణాసంచా దుకాణాలు

నోములు ఏం చేసుకోవాలని మధనపడుతున్నారు. పండగలంటే చేతి నిండా డబ్బులుంటే ఉత్సాహం కానీ చిల్లి గవ్వ లేకుండా ఏం చేస్తారు?

#### మార్కెట్‌లో ధరల మాయాజాలం

మార్కెట్‌లో ధరల మాయాజాలం సామాన్యుల్ని ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. వారం రోజుల క్రితం, రెండు రోజుల క్రితం ఉన్న ధరలు ప్రస్తుతం లేదు. దాంతో కొనుగోలు దారుడు ఏం చేయాలో తెలియక తికమక పడుతున్నారు. వారం క్రితం ఉన్న ధరలకు నేటి ధరలకు ఎంతో వ్యత్యాసం చోటుచేసుకుంది. ముఖ్యంగా నిత్యావసరంగా ఉపయోగించే వస్తువుల ధరలు పెరుగుతుండటంతో పండగలు, పబ్బాలు, వివాహాలు, శుభ కార్యక్రమాల్లో నిరాశ నిస్పృహాలు చోటు చేసుకుంటున్నాయి. అప్పులు చేసి సంబరాలు చేయాలన్నా భరించలేక చివరకు 'క్యాటరింగ్ వైపు' దృష్టి మరల్చుతున్నారు. మార్కెట్లో ధరలు కంటనీరు తెప్పిస్తున్నాయి.



బాధిత కుటుంబాలకు చెక్కు అందజేస్తున్న కెనరా బ్యాంక్, రైల్వే అధికారులు

## రైల్వే కార్మిక కుటుంబాలకు కెనరా బ్యాంక్ చేయూత

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 18 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తూ మృతి చెందిన రైల్వే సిబ్బంది కుటుంబాలకు రైల్వే, కెనరా బ్యాంకు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని అధైర్యపడకుండా ఆత్మస్థైర్యంతో నిలబడాలని ప్రిన్సిపల్ సిపిఓ సిద్దార్థ్ కట్టి, డిప్యూటీ సిపిఓ ఎం.బాల మురళీధర్, కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ దిబ్యలోచన్ స్వరం, రైల్ నిలయం శాఖ మేనేజర్ రాధికలు భరోసా ఇచ్చారు. రైల్ నిలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ఈఏడాది జనవరి 8న సహజంగా మృతి చెందిన సీనియర్ మాలీ ఖాన్ జహాంగీర్ బేగం కుటుంబానికి రూ.10 లక్షలు, అలాగే ఈ ఏడాది ఫిబ్రవరి 22న ప్రమాదంలో అకాలమరణం గావించిన పిఎఫ్ఎ జోనల్ ప్రధాన కార్యాలయంలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న దుర్గేశ్వరరావు కుటుంబానికి రూ.1.04 కోట్లు చెక్కులను వారు ఈసందర్భంగా బాధిత కుటుంబాలకు అందజేశారు.

రైల్వే సిబ్బంది కెనరా బ్యాంకులో ఎలాంటి బీమా పథకాలు తీసుకోకపోయినా, కేవలం కెనరా బ్యాంకులో ఖాతా కలిగి ఉండి, రైల్వే సాలరీ ప్యాకేజీ పథకంలో ఉన్న రైల్వే సిబ్బంది ప్రమాదవశాత్తు మరణిస్తే కోటి రూపాయలు బీమా, సహజ మరణము గావించిన వారికి పదిలక్షల రూపాయల బీమా పథకాన్ని కెనరా బాధిత కుటుంబాలకు చెల్లిస్తుందని వెల్లడించారు. బాధిత రైల్వే కుటుంబాలకు రైల్వేశాఖ చెల్లించే సెటిల్మెంట్ బకాయిలకు ఇది (కెనరా బ్యాంక్ ఇన్సురేన్స్ పథకం) అదనం అని రైల్వే అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే, కెనరా బ్యాంక్ అధికారులు బాధిత కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణిరేవులో యువకుడి మృతదేహం లభ్యం

### డ్రోన్ కెమెరాల గాలింపుతో ఫలించిన వ్యూహం



**పలమనేరు, అక్టోబరు 18 ప్రభాత వార్త:** చిత్తూరు జిల్లా పలమనేరు రూరల్ మండలం కాలువపల్లె వద్ద అటవీ ప్రాంతంలోని కళ్యాణిరేవులో గల్లంతైన యువకుడు యూనస్ (23) మృతదేహం లభ్యమైంది. మూడో రోజు డ్రోన్ కెమెరాలతో గాలించడంతో రెండు కి.మీల దూరంలో బండల మధ్య చిక్కుకున్న మృతదేహం బయటపడింది. పలమనేరు పాతపేటకు చెందిన యూనిస్ తన స్నేహితులతో కలిసి ఈ నెల 16న సాయంత్రం కళ్యాణిరేవులో ఈతకు వెళ్ళడం, ప్రవాహం ఉధృతంగా ఉండడంతో స్నేహితులు తిరిగి రావడం, యూనస్ ప్రవాహంలో దూకి గల్లంతు కావడం తెలిసిందే. విషయం తెలుసుకున్న సిఐ మురళీమోహన్, ఎస్ఐ లోకేష్ సిబ్బందితో వెళ్ళి అదే రోజు సాయంత్రం గాలించారు. అయితే చీకటిపడడంతో తిరిగి రెండో రోజు ఈనెల 17న ఉదయం పోలీసులు, అటవీ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఉదయం నుండి నుండి సాయంత్రం వరకు గజ ఈతగాళ్ళలతో గాలించినా ఫలితం లేకపోయింది. దీంతో చివరి ప్రయత్నంగా మూడో రోజు శనివారం డ్రోన్ కెమెరాలతో గాలింపు చేపట్టారు. దీంతో సంఘటనా స్థలం నుండి రెండు కిలో మీటర్ల దూరంలో బండల మధ్య చిక్కుకున్న మృతదేహం బయటపడింది. అతికష్టం మీద మృతదేహాన్ని వెలికి తీసి శవపరీక్షకు అంబులెన్స్‌లో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

**కుప్పం, అక్టోబరు 18 ప్రభాతవార్త:** గ్రామాల్లో కారులో రెక్కీ నిర్వహించి ఇళ్లల్లో ఎవరూ లేరని గుర్తించి చోరీలకు పాల్పడే ఓ అంతర్ రాష్ట్ర దొ ంగను అరెస్ట్ చేసినట్లు కుప్పం డిఎస్పీ పార్థసారథి పేర్కొన్నారు. శనివారం కుప్పం రూరల్ సిఐ మల్లేష్ యాదవ్‌తో కలసి స్థానిక డిఎస్పీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రం ఆంబూరు తాలూకా ఉదిఎందిరం గ్రామంకు చెందిన గోడి ్వన్ మోసెస్ రాజే ం ద్రన్ (32)కు వివాహమై భార్య ఉందన్నారు. అయితే చోరీలకు అలవాటు పడిన ఇతను ఇంటికి కూడా వెళ్లక దొంగతనాలకు పాల్పడేవాడని చెప్పారు. ఇప్పటికే ఇతనిపై తమిళనాడులో 30 కేసులు నమోదై ఉన్నాయ న్నారు. ఈనెల 11వ తేది రామకుప్పం మండలం చెల్దిగానిపల్లిలో ఓ ఇంట్లో ఎవరూలేని సమయంలో చోరీ జరిగిందన్నారు. ఈ విషయంగా కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో తమ బృందాలు దర్యాప్తు చేస్తుం డగా శుక్రవారం మధ్యాహ్నాం విజలాపురం సంతమిట్ట జంక్షన్‌లో రాజేంద్రన్ అనుమానాస్పదంగా కన్పించడంతో అతన్ని అదుపులో తీసుకుని విచారించాం. చెల్దిగానిపల్లితో పాటు వి.కోట మండలంలో సైతం ఓ ఇంట్లో చోరీకి పాల్పడినట్లు అంగీకరించాడన్నారు. నిందితుడి నుంచి 125 గ్రాముల బంగారంతో పాటు ఓ కారు, కత్తి, ఇనుప రాడ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం కేసును ఛేదించిన రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సైలు వెంకట మోహన్, నరేష్, శ్రీనివాసులు, సిబ్బందికి డిఎస్పీ క్యాష్ రికార్డులు అందజేశారు. ప్రజలు కూడా తమ ఇళ్లల్లో విలువైన నగలు, నగదు ఉంచకుండా బా ్యంకు లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. ఇళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకుంటే నిందితుల్ని త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు.

# జిఎస్‌టి వెసులుబాటుతో ప్రజలకు భారీ ఊరట

### రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఆత్మకూరు (నెల్లూరు), అక్టోబరు 18 ప్రభాతవార్త:** ప్రభుత్వం జిఎస్‌టి తగ్గించడం ద్వారా ప్రజలకు భారీగా ఊరట లభించిందని, ధరలు అధికంగా తగ్గాయని, నిత్యావసర సరుకులపైనే రూ.2 వేల వరకు ఆదా అవుతుందని, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రయోజనకరమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులో జిఎస్టీ సంస్కరణల వలన కలిగే ప్రయోజనాలను వివరించేందుకు జిఎస్‌టి, రవాణాశాఖల ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీని మంత్రి ఆనం ప్రారంభించారు. అనంతరం స్థానిక మున్సిపల్ బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంత్రి రామనారాయణరెడ్డి ప్రసంగించారు. జిఎస్‌టి ప్రవేశపెట్టేముందు ఆర్థికశాఖ మంత్రిగా తాను కూడా అధ్యయనం కోసం పలుదేశాల్లో పర్యటించానని ఆయన గుర్తుచేసుకున్నారు. జిఎస్‌టి 2.0తో అన్నివర్గాలకు మేలు చేకూరుతుందని, ప్రతి కుటుంబానికి 2వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, ప్రభుత్వాలు చేసే మంచిని ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే నిత్యావసర సరుకులపై జిఎస్‌టి 18నుండి 5శాతానికి తగ్గినందున ధరలు బాగా తగ్గాయన్నారు. మందులపై, రైతులకు ఉపయోగపడే పరికరాలపై శాతానికి తగ్గిందన్నారు. ప్రధానంగా రవాణారంగంలో జిఎస్టీ సవరణలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆయన తెలిపారు. ఒక్కో వాహనంపై ఎనిమిది వేల నుండి 2లక్షల రూపాయల వరకు తగ్గుతుందన్నారు, ప్రతి ఇంటికి జిఎస్‌టి ఫలాలు అందేలా, ప్రతి కుటుంబంలో ఆనందం నింపిన ప్రధాని నరేంద్రమోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రామనారాయణరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని ట్రాక్టర్ల, స్కూటర్ల షోరూమ్‌లను మంత్రి ఆనం సందర్శించారు. జిఎస్‌టి తగ్గింపు వలన ధరలు తగ్గిన వాహనాల వివరాలను షోరూమ్ యజమానులనడిగి మంత్రి ఆనం తెలుసుకున్నారు. నూతనంగా స్కూటర్లు, ట్రాక్టర్లు కొనుగోలు చేసిన వినియోగదారులకు మంత్రి ఆనం చేతులమీదుగా తాళాలు అందజేశారు. ఒక్కో ట్రాక్టర్ ధరలో 40వేలరూపాయలు తగ్గిందని, తమకెంతో మేలు జరిగిందని యజమానులు మంత్రి ఆనంకు తెలిపారు. ఈ కార్యక్రమంలో




ఆర్డీవో భూమిరెడ్డి పావని, జిఎస్‌టి జాయింట్ కమీషనర్ కిరణ్‌కుమార్, రవాణాశాఖ ఉపకమీషనర్ చందర్, మున్సిపల్ చైర్మన్ వెంకటరమణమ్మ, కమీషనర్ గంగాప్రసాద్, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, కేతా వేణుగోపాల్‌రెడ్డి, సుంకర పెంచలచౌదరి, కౌన్సిలర్లు, పలువురు నాయకులు, ప్రజలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నిబద్ధత, చిత్తశుద్ధితో వృత్తికి వన్నె తేవాలి

- నేటి పరిస్థితులకు అనుగుణంగా వార్తాంశాలను కొత్తగా తెలియజేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**అనంతపురము, అక్టోబరు 18 ప్రభాతవార్త బ్యూరో:** జర్నలిస్టులు నిబద్ధత, చిత్తశుద్ధితో వృత్తికి వన్నె తేవాలని, తద్వారా జర్నలిస్టుకు విలువ ఉంటుందని, ప్రతి పౌరుడు పాత్రికేయుడవుతున్న నేటి ఆధునిక యుగంలో సామాజికాంశాలను కొత్తగా, సమాజానికి ఉపయోగపడే విధంగా రాయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో సిఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 17, 18వ తేదీల్లో నిర్వహించిన "గ్రామీణ విలేకరులకు పునశ్చరణ తరగతులు" శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభకు కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పాత్రికేయులకు వృత్తి ధర్మంలో విశ్వసనీయత ముఖ్యమని, అది ఒక్కరోజులో వచ్చేది కాదని, నిరంతరం శ్రమించడం వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టు నైపుణ్యంతో ఎదగాలని, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అందుకు బాగా దోహదపడతాయని అన్నారు. పాత్రికేయులకు అక్రిడిటేషన్ ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ఆరోగ్య పథకం, విశ్రాంతి జర్నలిస్టులకు పెన్షన్ వంటి వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, సంబంధిత సమాచార శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా అందించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి కొండప్ప, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు ఏచూరి శివ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు, పాత్రికేయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




జర్నలిస్టులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కాలవ శ్రీనివాసులు



## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కల్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), అక్టోబరు 18 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు, వేద మంత్రోచ్ఛరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.



బంగారు హారం దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

## దుర్గమ్మవారికి బంగారు హారం కానుక

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** శ్రీ కనకదుర్గ అమ్మవారికి శనివారం వరంగల్‌కు చెందిన దాతలు జి.రామకృష్ణ తమ కుటుంబసభ్యులతో కలిసి రూ.4 లక్షల విలువైన 34 గ్రాముల బంగారు హారం కానుకగా అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

### దుర్గమ్మ వారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

దుర్గమ్మవారిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లికార్జునరావు కుటుంబంతో సహా దర్శించుకున్నారు. శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం వేద పండిత ఆశీర్వచనం పండితులు అందించగా, శ్రీ అమ్మ వారి చిత్రపటం, ప్రసాదం అందించారు.



### నిత్యాన్నదానానికి విరాళాలు



విజయవాడకు చెందిన బత్తుల బాల త్రిపుర సుందరి రూ. 1,01,116ల విరాళాన్ని శనివారం ఇఒ వికె శీనా నాయక్‌కు అందిం చారు. మరో దాత తూర్పుగోదావరి జిల్లా వెంక టాయపాలెంకు చెందిన ముక్కామల నారాయణమూర్తి, విజయలక్ష్మి దంపతులు రూ.1,81,500ల విరాళాన్ని ఇఓకు అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.



## యాదాద్రి లక్ష్మీనరసింహా సేవలో భారత షట్లర్ పివి సింధు

**భువనగిరి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** ప్రముఖ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పీవీ సింధు కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి విచ్చేసిన సింధు కుటుంబం, మొక్కులు చెల్లించుకుని స్వామివారి కళ్యాణోత్సవాన్ని వీక్షించారు. అనంతరం ప్రధాన ఆలయంలో స్వయంభు నరసింహా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించి, వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ప్రసాదం అందజేశారు. తరువాత సింధు కుటుంబం క్షేత్రపాలక ఆంజనేయ స్వామి వారిని, ధ్వజస్తంభం దర్శించారు. స్వామివారి దర్శనంతో ఆనందభరితులైన పీవీ సింధు కుటుంబ సభ్యులు, యాదగిరిగుట్టలోని పవిత్ర వాతావరణం, భక్తుల ఉత్సాహం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## దీపావళి బహుమతిగా ఫాస్ట్‌ట్యాగ్ పాస్ గిఫ్ట్

- టోల్‌ప్లాజా అపరిశుభ్ర మరుగుదొడ్ల ఫోటో తీయండి వెయ్యి కొట్టండి
- ఎన్‌హెచ్‌ఏఐ పండుగవేళ బోనాంజా

**హైదరాబాద్, అక్టోబరు 18 ప్రభాతవార్త:** దీపావళి పండగ వేళ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఫాస్ట్‌ట్యాగ్ పాస్ బహుమతి కూపన్ల తోపాటు టోల్‌ప్లాజ్‌లో మరుగుదొడ్ల నిర్వహణలో శుభ్రతస్థాయిని పెంపొందించే దిశగా చర్యలు చేపట్టింది. దేశ జాతీయ రహ దారులపై అతి తక్కువ ఖర్చుతో ప్రయా ణించేందుకు వీలుగా కేంద్రం తీసుకొచ్చిన ఫాస్టాగ్ వార్షిక టోల్ పాస్ మీకు నచ్చిన వారికి గిఫ్ట్ గానూ ఇచ్చేలా కొత్త పథకం అందుబాటు లోకి తెచ్చినట్లు జాతీయ రహదారుల ప్రాధి కార సంస్థ ప్రకటించింది. రాజమార్గ్ ద్వారా ఈ పాస్‌ను బహూకరించొచ్చని తెలిపింది. యాప్‌లోని యాడ్ పాస్ విభాగంలోకి వెళ్లి మీరు గిఫ్ట్‌గా ఇవ్వాలనుకుంటున్న వ్యక్తి వాహన నంబర్, కాంటాక్ట్ వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని గిఫ్ట్‌కూపన్ పొందే విధానం వివరించింది. వన్‌టైమ్ పాస్‌వర్డు వెరిఫికేషన్ తర్వాత్ వార్షిక పాస్ యాక్టివేట్ అవుతుందని ఎన్‌హెచ్‌ఎఐ గిఫ్ట్ ఫాస్ట్‌ట్యాగ్ నమోదు ఉపయోగ విధానంను వివరించింది. దేశ వ్యాప్తంగా 1150 టోల్ ప్లాజ్‌వద్ద టోల్ ప్లాజాల వద్ద ఈ ఫాస్టాగ్ వార్షిక పాస్ చెల్లు బాటు అవుతుంది.




ఒక్కసారి రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకుంటే ఏడాది పాటు 200 సార్లు మించకుండా టోల్‌ప్లాజాలు దాటొ చ్చు. యేడాదిలో 201వ టోల్ ప్లాజ్ దాటడా నికి మాత్రం వార్షిక పాస్ ఉపయోగపడదు. ఏడాదిలోగా 200 టోల్ ప్లాజాలు దాటకపోయినా 365రోజు తరువాత ఎన్ని టోల్‌ప్లాజాలు దాటడానికి అవకాశం ఉన్నా అది నిరుపయోగమౌతుంది. ఇది కేవలం ప్రైవేటు వ్యక్తిగత వాహనాలకు మాత్రమే వర్తి స్తుంది. వాణిజ్య అవసరాలకు ఉపయోగించే వాహనాలకు ఇది జారీ చేయరు. రాజమార్గ యాప్‌లో యాక్టివేట్ చేసుకున్న రెండు గంటల్లో ... ఏడాది ఆగస్టు 15న ఈ పాస్‌ను అందుబాటులో తీసుకొచ్చారు. రెండు నెలల్లో 25 లక్షల మంది వార్షిక టోల్‌ప్లాజాను కొనుగోలు చేశారు. 5.67 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయని ఎన్‌హెచ్‌ఎఐ అధికారులు గణాంకాలతో వివరించారు. టోల్‌ప్లాజా అపరిశుభ్రంగా ఉన్న మరుగు దొడ్లపై ఫిర్యాదు చేసే వాహనదారుల ఫాస్టాగ్ అకౌంట్లకు రూ.1,000 బహుమతి రూపంలో జమచేస్తామని ఎన్‌హెచ్‌ఐ ప్రకటించింది. ఈ రివార్డు అక్టోబరు 31 వరకు మాత్రమే అమలు లో ఉంటుందని స్పష్టంచేసింది. జాతీయ రహదారుల వాడకందారులు "రాజమార్గ్ యాత్ర" యాప్‌ను ఉపయోగించి తమ యూజర్‌నేమ్, లొకేషన్, వాహన రిజిస్ట్రేషన్ నంబర్, మొబైల్ నంబర్ వంటి వివరాలతో పాటు అపరిశుభ్రంగా ఉన్న టోల్ ప్లాజా శౌచాలయాల చిత్రాలను అప్లోడ్ చేయవచ్చని అధికారిక ప్రకటన తెలియజేసింది. టోల్ ప్లాజా టాయిలెట్ల అపరిశుభ్రతపై ఈ పద్ధతిలో ఫిర్యాదు చేసే అర్హత గల వాహనదారులకు రూ.1,000 ఫాస్ట్‌టాగ్ రీఛార్జి రూపంలో అందిస్తామని ప్రకటన తెలిపింది.



## వైసిపివన్నీ అసత్య ఆరోపణలు

**విజయవాడ, అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గత ఐదేళ్ల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని... ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిష్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హోలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్‌కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్‌ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్‌తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు. పీపీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బతీసేలా వైసీపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వస్తామని కలలు కంటోందని ఎద్దేవా చేశారు. దళిత, బడుగు వర్గాల అధికారులే టార్గెట్‌గా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ త్వరలో కల్తీ మద్యంపై వాస్తవాలు బహిర్గతం చేస్తుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## పిఎం కిసాన్‌లో అక్రమాలు




- అక్రమంగా 31 లక్షల ఖాతాల్లో నగదు జమ
- మరో 33.34 లక్షల అనుమానిత కేసులు
- భార్యాభర్తలిద్దరికీ పీఎం కిసాన్
- అనర్హులను గుర్తించాలని రాష్ట్రాలకు కేంద్రం లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఇచ్చే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది లబ్ది పొందుతున్నారు. ఇప్పటికే 20 సార్లకు పైగా కేంద్రం ఈ నిధుల్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. కేంద్రం ఇస్తున్న డబ్బులకు తమ వంతుగా కొంత డబ్బులు జమ చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇస్తున్నాయి. అయితే ఇందులోనూ అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో కేంద్రం అప్రమత్తమైంది. దీంతో పీఎం కిసాన్ నిధుల లబ్దిదారుల ఖాతాల్ని పరిశీలిస్తోంది. ఇందులో 31 లక్షల ఖాతాలపై కేంద్రం అనుమానాలు వ్యక్తం చేసింది. వీటిలో తాజాగా దాదాపు 19.02 లక్షల మంది లబ్దిదారుల ఖాతాల్ని తనిఖీ చేయగా వీటిలో దాదాపు 93 శాతం ఖాతాల్లో అంటే 17.87 లక్షల మంది అనర్హత లేని భార్యాభర్తలైన లబ్దిదారులు ఇద్దరూ వేర్వేరుగా ఈ పథకం కింద వస్తున్న డబ్బుల్ని అక్రమంగా తీసుకుంటున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఇప్పుడు రాష్ట్రాలకు లేఖలు పంపి ధృవీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరింది. కాగా పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం సంవత్సరానికి 6 వేల రూపాయలను మూడు దఫాలుగా 2 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో భూమి రికార్డుల ప్రకారం సాగు భూమిని కలిగి ఉన్న "భర్త, భార్య, మైనర్ పిల్లల్ని ఓ కుటుంబంగా నిర్వరించాయి. అయితే కేంద్ర



మార్గదర్శకాల ప్రకారం ఇందులో ఎవరో ఒకరికి మాత్రమే ఈ పథకం ప్రయోజనం లభిస్తుంది. కానీ ఇప్పుడు ఒక్కో కుటుంబంలో ఇద్దరు చొప్పున తీసుకుంటున్న కేసులు 1.76 లక్షలుగా తేలింది. వీటితో పాటు గత భూ యజమానుల వివరాలు చెల్లనివి లేదా ఖాళీగా గుర్తించబడిన 33.34 లక్షల అనుమానిత కేసులను కూడా కేంద్రం గుర్తించింది. ఫిబ్రవరి 1, 2019 తర్వాత భూమి బదిలీతో నమోదైన రైతులకు, పీఎం కిసాన్ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ సమయంలో గత భూ యజమాని వివరాలను అందించాలి. గత భూ యజమాని ఈ పథకం ప్రయోజనాలను పొందకూడదు. అయితే ఇద్దరూ ఈ పథకం ప్రయోజనం పొందుతున్న కేసులు 8.11 లక్షలుగా గుర్తించింది. అలాగే ఈ పథకంలో వారసత్వంగా మ్యుటేషన్ అనుమతించినా పరిశీలన సమయంలో 8.83 లక్షల కేసుల అర్హత లేనివిగా నిర్ధారించింది. వీటిలో వారసత్వంగా కాకుండా మ్యుటేషన్‌కు ఇతర కారణం నమోదు చేసినట్లు తెలుస్తోంది. కాగా దేశ వ్యాప్తంగా దాదాపు 9.80 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు 22 వేల కోట్ల రూపాయలను పిఎం ఇకసాన్ ఇన్‌పుట్ సబ్సిడీగా కేంద్రం జమ చేస్తోంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 41,22,499 మందికి 836.31 కోట్ల రూపాయలు, తెలంగాణలో 30,77,426 మందికి 627.46 కోట్ల రూపాయలు ఈ పథకం కింద నిధులు విడుదల చేస్తోంది.

## కానిస్టేబుల్‌ను కత్తితో పొడిచి చంపిన బైక్ దొంగ

- నిజామాబాద్‌లో దారుణం
- ఘటనపై డిజిపి సీరియస్
- నేరగాడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు

**హైదరాబాద్, అక్టోబరు 18 ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాలను దొంగిలించే ఓ నేరగాడు కానిస్టేబుల్‌ను కత్తితో పొడిచి హత్య చేసిన ఘటన నిజామాబాద్ పట్టణంలో శుక్రవారం రాత్రి వెలుగు చూసింది. ఈ ఘటనలో ఓ ఎస్ఐతో పాటు నేరగాడి మేనల్లుడికి కూడా గాయాలయ్యాయి. వీరిలో మేనల్లుడి పరిస్థితి తీవ్రంగా వుంది. కాగా ఈ ఘటనపై డిజిపి శివధర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. కానిస్టేబుల్‌ను చంపిన నేరగాడిని వెంటనే పట్టుకోవాలని జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్యను ఆదేశించారు. వివరాలు ఇలావున్నాయి. నిజామాబాద్ పట్టణంలోని హాష్మీ కాలనీకి చెందిన రియాజ్ (24) ఓ దొంగ. బైకులతో పాటు చిన్నాచితక నేరాలు చేయడం ఇతని వృత్తి. కొంతకాలంగా రియాజ్ కోసం జిల్లా సిసిఎస్ పోలీసులుగా లిస్తున్నారు. రియాజ్ తన ఇంట్లో వున్నట్లు సమాచారం అందుకున్న సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ (42) మోటార్ సైకిల్‌పై రియాజ్ ఇంటికి వెళ్లాడు. ఈ సమయంలో రియాజ్ మేనల్లుడు ప్రమోద్ వెంట వున్నాడు. కాగా రియాజ్‌ను అదుపులోకి తీసుకున్న సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ తన మోటార్ సైకిల్‌పై అతని మేనల్లుడితో పాటు



రియాజ్ దాడిలో చనిపోయిన కానిస్టేబుల్ ప్రమోద్



నేరగాడు రియాజ్

పోలీసు స్టేషన్‌కు వస్తుండగా మార్గమధ్యలో గల వినాయక్ నగర్ వద్ద రియాజ్ ఒక్కసారిగా తన జేబులో వున్న కత్తితో రెప్పపాటులో కానిస్టేబుల్ ప్రమోద్ ఛాతిలో పొడిచాడు. తన మామను ఆపేందుకు ప్రయత్నించిన అతని మేనల్లుడిపైనా రియాజ్ కత్తితో దాడి చేశాడు. ఇదే సమయంలో అక్కడికి వచ్చిన సిసిఎస్ ఎస్ఐ విఠల్‌పైనా రియాజ్ కత్తితో దాడిచేశాడు. దీని తరువాత మరో బైక్‌పై వచ్చిన తన అనుచరులతో కలిసి రియాజ్ పారిపోయాడు. కాగా ఈ విషయం తెలిసిన వెంటనే మూడవ టౌన్ సిఐ శ్రీనివాసరాజ్ హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని రియాజ్ దాడిలో గాయపడ్డ సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌తో పాటు ఎస్ఐ విఠల్‌ను రియాజ్ మేనల్లుడిని జిజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి తరలించేలోపే ప్రమోద్ మరణించాడు. కాగా కత్తిపోట్ల కారణంగా గాయపడ్డ విఠల్ పరిస్థితి నిలకడగా వుండగా రియాజ్ మేనల్లుడి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. నేరగాడి కత్తిపోట్లకు బలైన ప్రమోద్‌కు భార్య ముగ్గురు పిల్లలు వున్నారు. కాగా ఘటనాస్థలికి మల్టీజోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి శనివారం ఉదయం వెళ్లి సమీక్షించారు. నేరగాడి చేతిలో చనిపోయిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబీకులను ఆయన పరామర్శించారు.

### ఘటనపై డిజిపి సీరియస్...

ఇదిలావుండగా నిజామాబాద్ పట్టణంలో కానిస్టేబుల్ ప్రమోద్‌ను పాత నేరగాడు రియాజ్ కత్తితో పొడిచి చంపిన ఘటనపై డిజిపి శివధర్ రెడ్డి తీ వ్రంగా స్పందించారు. ఈ ఘటనకు పాల్పడ్డ రియాజ్‌ను వెంటనే పట్టుకోవాలని జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్యను ఆదేశించారు. డిజిపి ఆ దేశాల దరిమిలా రియాజ్‌ను పట్టుకునేందుకు ఎనిమిది ప్రత్యేక బృందాలను పోలీసులు రంగంలో దింపారు. ఈ కేసులో రియాజ్ అనుచరులను పో లీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



## కుమురం భీం జిల్లాలో పరువు హత్య

### 8 నెలల గర్భిణిని గొడ్డలితో నరికి చంపిన మామ

**దహెగాం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. దహెగాం మండలం గెర్రే గ్రామంలో పరువు హత్య జరిగింది. కొడుకు కులాంతర వివా హం చేసుకున్నాడని 8 నెలల గర్భిణి అయిన కోడలిని గొడ్డలితో చంపాడు మామ. శనివారం జరిగిన ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించగా, ఘటనా స్థలానికి పోలీసులు, తహసీల్దార్ మునవీర్ షరీఫ్ తదితరులు చేరుకుని ఘటనపై ఆరాతీశారు. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలిం చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగజ్ నగర్ డిఎస్‌పి వాహిదోద్దిన్ తెలి పిన వివరాల ప్రకారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని గెర్రే గ్రామానికి చెందిన సత్తయ్య కుమారుడు కుమార్ ప్రేమ వివాహం చేసుకున్నాడని, ఇష్టంలేని పెళ్లి చేసుకు న్నాడని కారణంతో కోడలు రాణి (శ్రావణి)ని మామ గొడ్డలితో హత్య చేసాడని తెలియజేసారు. మృతు రాలు తండ్రి చెన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్తయ్య, కుమార్, కవితపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు. సీఐ కుమారస్వామి, పెంచికల్ పేట్ మండల ఎస్ఐ అనిల్, తహసీల్దార్ మునవీర్ షరీఫ్‌లు ఉన్నారు.

## రిజర్వేషన్లు సాధించేదాకా పోరాడుతాం

### తెలంగాణ వ్యాప్తంగా బంద్ విజయవంతం

### బిసి జెఎసి ఛైర్మన్ ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 18, ప్రభాతవార్త:** బిసిల రాష్ట్ర వ్యాప్త బంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని 42 శాతం రిజర్వేషన్‌తోపాటు చట్ట సభలలో రాజకీయ రిజర్వేషన్‌లు సాధించేంతవరకు ఉద్యమి స్తామని, నిద్రపోయేది లేదని, తెగించి పోరాడుతామని బిసి జెఎసి ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన బిసిల బంద్ విజయవంతం అయ్యిందని, చరిత్రలో నిలిచిపోతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయా ల్సిన అవసరం ఉందని, ఒకటి, రెండు రోజుల్లో ఫలితాలు వస్తాయన్న ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఒకటి, రెండు చిన్న పాటి సమస్యలు మినహా రాష్ట్ర బిసిల బంద్ సంపూర్ణంగా విజయవంతం అయ్యిందని స్పష్టం చేశారు. ఈ బంద్ యొక్క ప్రభావం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దృష్టికి వెళుతుందని, బిసిలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వాలు దిగిరావాలన్నారు. 76 సంవత్సరాలుగా బిసిలకు అన్యాయం జరుగుతున్నదని, కేవలం తమకు రావాల్సిన వాటా గురించి మాత్రమే అడిగామని, 42 శాతం బిసి రిజర్వేషన్‌లపై హైకోర్టులో కేసు ఎందుకు వేశారని, పరోక్షంగా రెడ్డి సంఘం నాయకులను ఆయన ప్రశ్నించారు. బంద్ గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర రాజధాని స్థాయి వరకు విజయవంతంగా కొనసాగిందని, అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, వివిధ సంఘాలు సంపూర్ణంగా మద్దతు తెలిపినందకు వారికి ప్రత్యేకంగా ఆర్.కృష్ణయ్య కృతజ్ఞతలు చెప్పారు. ఒకప్పుడు బిసిలు అధికారులను చూస్తే భయపడేవారిని నేడు వారిని బెదిరించస్థాయికి ఎదిగారని తెలిపారు.



బిసిల బంద్ విజయవంతమైనందుకు అభివాదం తెలుపుతున్న ఆర్.కృష్ణయ , నారగోని, దాసు సురేష్, గుజ్జ కృష్ణ తదితరులు

ఈ సమావేశానికి బిసి జెఎసి వైస్-ఛైర్మన్ వి.జి.ఆర్. నారగోని అధ్యక్షత వహించగా, సమావేశంలో కో-ఛైర్మన్ దాసు సురేష్, మీడియ ఇన్‌చార్జి గుజ్జ కృష్ణ, నాయకులు నీల వెంకటేష్, భరత్, రాంకోఠి తదితరులు పాల్గొన్నారు.

## టిజి పిక్స్‌గా తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ లిమిటెడ్ పేరు తెలంగాణ పోలీసు హౌసింగ్ ఇన్ఫ్రాటెక్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిజి పిక్స్)గా మారుస్తూ శనివారం సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. టిజిపిక్స్ ఎండి పోలీసు శాఖలో సీనియర్ ఐపిఎస్ అధికారి రమేష్ ఈ మేరకు ఒక ప్రకటన విడు దల చేశారు. భవిష్యత్తులో టిపిపిక్స్ సంస్థ ప్రభుత్వ సంస్థలకు సాంకేతిక ఆధారిత, వ్యాపార కార్యకలాపాల విస్తరణ, సాంకేతిక సదుపాయాలు అందిస్తుంది. దీంతో పాటు ఇంజినీరింగ్, ప్రాజెక్టుల నిర్వహణ, డిజైన్ల నిర్మాణ సేవలు, క్రీడా సంబంధిత మౌలిక సదు పాయాల ప్రాజెక్టులు, లాజిస్టిక్స్ రంగాలలో సేవలను అందిస్తుంది.



## 'ఎల్లమ్మ 'హీరోయిన్ ఫిక్స్.. దేవీశ్రీ ప్రసాద్‌కి జోడీగా మహానటి

టాలీవుడ్ మ్యూజిక్ రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఇప్పుడు నటుడిగా మారుతున్నారు. బలగం ఫేమ్ వేణు ఎల్దండి దర్శకత్వంలో తెరకెక్కనున్న 'ఎల్లమ్మ'సినిమాలో ఆయన కథానాయకుడిగా పరిచయం కానున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్‌రాజునిర్మించనున్నారు. హీరోయిన్‌గా కీర్తి సురేశ్ నటించనున్నట్టు సమాచారం. దేవిశ్రీ గతంలో ఎన్నో ఆఫర్లు వచ్చినా, ఇప్పటివరకు అంగీకరించలేదు. కానీ 'ఎల్లమ్మ'కథవినగానేఆయనఒప్పుకున్నారని తెలిసింది. సంగీతాన్ని కూడా స్వయంగా దేవిశ్రీ అందించనున్న ఈ చిత్రం త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.

# తెర




## దీపాల వెలుగుల్లో రకుల్.. ఎంత అందంగా ఉందో!

ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పొడుగు కాళ్ళ సుందరి పంజాబీ బ్యూటీ అయినటువంటి రకుల్ ప్రీత్ సింగ్ కి పేరు ఉండేది ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పొడుగు కాళ్ళ సుందరి పంజాబీ బ్యూటీ అయినటువంటి రకుల్ ప్రీత్ సింగ్ కి పేరు ఉండేది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ మిరమిట్లు గొలుపే వెలుగుల కాంతిలో ఓ తారాజువ్వలా వెలిగిపోతోంది. దివాళి పండగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఎంతోమంది హీరోయిన్లు ట్రెడిషనల్ డ్రెస్సుల్లో ఫోటోలకు ఫోజులిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఫ్యాషన్ కి అనుగుణంగా ఉండే లేటెస్ట్ డ్రెస్ ధరించి ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేయడమే ఫీలింగ్ లైక్ ఏ పటాకా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ కి సంబంధించిన ఈ తారాజువ్వలాంటి ఫోటోలు సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్ లోకి వచ్చేసాయి

## 'జటాధర'వందశాతం థ్రిల్ ఇస్తుంది :ఈవెంట్‌లో హీరో సుధీర్




నవ దళపతి సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ సూపర్‌నేచురల్ ఫాంటసీ థ్రిల్లర్‌జటాధార నవంబర్7న థియేటర్లలోకి రానుంది. సూపర్‌స్టార్ మహేష్ బాబు ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ప్రేక్షకులకు టెర్రిఫిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. పురాతన కాలంలో సంపదను దాచడానికి 'పిశాచ బంధనం' అనే ఘోర మంత్రాన్ని ఉపయోగించేవారు. ఇదిఆ సంపదను కాపాడేందుకు రాక్షసాత్మల్ని ఆహ్వానించే మంత్రం. భూతాలులేవని నిరూపించాలను కునే ఒక స్కెప్టిక్ ఘోస్ట్ హంటర్, ఒకరి లోభం కారణంగా ఈ బంధనాన్ని భంగం చేస్తాడు. దీంతో 'ధనపిశాచ' అనే శాపగ్రస్త దయ్యం మేల్కొంటుంది. ఒకచిన్నారి బలి జరగబోతోందన్న భయంకర కలతో, ఆ హంటర్ ఒక దుష్ట శక్తిని అడ్డుకోవడానికి బయలుదేరు తాడు. ఈ అల్లకల్లోలానికి అర్థంకానిదశలో ప్రారంభమవు తుంది శివుడు, సృష్టి వినాశనానికి ప్రతిరూపమైన ఆ దివ్య శక్తి. ట్రైలర్‌లో భూతపిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలు కళ్ళుతిప్పుకోలేని విధంగా చూపించారు. ముఖ్యంగా సుధీర్ బాబు నేలపై వున్న రక్తం త్రాగుతూ తపస్సులోకి వెళ్ళే సన్నివేశం గూస్ బంప్స్ తెప్పించింది. పాత్ర కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అద్భుతంగా వుంది. సోనాక్షి సిన్హా ధన పిశాచిగా అదరగొట్టింది. అవసరాల శ్రీనివాస్, శిల్పా శిరోద్కర్ పాత్రలు ఆసక్తి రేకెత్తిస్తున్నారు. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హారర్ ఎలిమెంట్స్ తో పాటు భారతీయ పురాణ వైభవాన్ని అద్భుతంగా చూపిస్తున్నాయి. సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ గ్రాండ్‌గా వుంది. రాజీవ్‌రాజ్ సంగీతం ప్రతీరీచువలోసీన్‌లోనూటెన్షన్, థ్రిల్‌ని పెంచింది. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా (ఎంటర్‌టైన్‌మెంట్) సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం, డివోషనల్ ఫాంటసీ హారర్ జానర్‌ని రిడిఫైన్ చేసేలా వుంది. ట్రైలర్ సినిమాపైబజ్ మరింతగా పెంచింది. సినిమా నవంబర్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లోహీరో సుధీర్‌బాబు మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ట్రైలర్ లాంచ్ చేసిన మహేష్ బాబుకి థాంక్యూ. చిన్నప్పుడు విన్న ఓ స్త్రీ రేపు రా, లంకె బిందెలు కదలి విన్నప్పుడు చాలా థ్రిల్ ఫీల్ అవుతాం. వెంకట్‌వచ్చికథ చెప్పినప్పుడు అంతేగా థ్రిల్ అనిపించింది. ఆడియన్స్ కూడా థియేటర్స్‌లో అదే త్రిల్ ఫీల్ అవుతారు. ఈ సినిమాలో అద్భుతమైన కథఉంది. చాలామంచి ఎమోషన్స్ ఉంటాయి. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు. సినిమా అద్భుతంగా రావడానికి కారణమైన టీమ్ అందరికీ థాంక్యు. సోనాక్షి చేసిన పెర్ఫార్మెన్స్ ఇంకెవరు కూడా మ్యాచ్ చేయలేరు. ధన పిశాచి పవర్ ఫుల్ రోల్. సోనాక్షి మరింత పవర్‌ని యాడ్ చేశారు. డైరెక్టర్ వెంకట్ అభిషేక్ కి ఇది ఫెంటాస్టిక్ డెబ్యూ. క్లాస్ మాస్ అందరికీ కనెక్ట్ స్క్రిప్ట్ ఇది. పక్కగా తెలుగు హిందీలో రిలీజ్ అవుతుంది. శిల్పా క్యారెక్టర్ ఇందులో చూస్తే భయమేస్తుంది. సినిమా ఒక దమ్ బిర్యానిలా తయారైంది. ఆడియన్స్ మనీ టైం కి వాల్యూ ఇచ్చినప్పుడు ఆ సినిమా 100 బ్లాక్ బస్టర్. జటాధర కూడా 100 బ్లాక్ బస్టర్. నవంబర్ 7న ఇంట్లో ఉన్న అందరిని తీసుకెళ్లండి. ఈ సినిమా చూసి వాళ్లంతా మిమ్మల్ని పొగుడుతారు. హీరోయిన్ సోనాక్షి సిన్హా మాట్లాడుతూ.. ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా, చాలా స్పెషల్. ఇంత అద్భుతమైన టీం తో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. మీ అందరి సపోర్ట్‌కు ధన్యవాదాలు. జటాధర సినిమాని తప్పకుండా థియేటర్స్ చూడండి. మీ అందరికీ నచ్చుతుంది. సుదీర్ బాబు తో కలిసి నటించడం వండర్ఫుల్ ఎక్స్పిరియన్స్. ధన పిశాచి లాంటి రోల్ ఇప్పటివరకూ చేయలేదు. డైరెక్టర్స్‌కి థాంక్యూ. ఒక యాక్టర్‌గా ఇలాంటి క్యారెక్టర్ చేయడం చాలాఆనందాన్ని ఇచ్చింది. శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగులోకి రావడం చాలా ఆనందంగా ఉంది. బ్రహ్మా నా ఫస్ట్ తెలుగు రిలీజ్. మళ్లీ జటాధరతో రావడం చాలా హ్యాపీగా ఉంది. ప్రతి ఒక్కరు మీ ప్రేమ సపోర్ట్ ని అందిస్తారని కోరుకుంటు న్నాను. మహేష్ బాబు ట్రైలర్ లాంచ్ చేసి బెస్ట్ విషెస్ చెప్పారు. ఇండస్ట్రీలోకి మళ్ళీ వెల్కం చేశారు. అది మాకు చాలా స్పెషల్. నిర్మాత ఉమేష్ మాట్లాడుతూ, తెలుగు ఇండస్ట్రీ మాకు చాలా స్పెషల్. ట్రైలర్ ఇక్కడలాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది.ఎ. తప్పకుండా ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని కాన్ఫిడెంట్‌గా ఉన్నాము.. నిర్మాత శివిన్‌నారంగ్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. సుధీర్ బాబు సినిమాలంటే చాలా ఇష్టం. మాకు ఈ అవకాశం ఇచ్చిన సుదీర్ బాబుకి థాంక్యూ. ఇది బ్లాక్ బస్టర్ స్క్రిప్ట్. తప్పకుండా సినిమా మీ అందరికీ నచ్చుతుంది. దర్శకులు వెంకట్ కళ్యాణ్ అభిషేక్ జైస్వాల్ మాట్లాడుతూ... ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసాం. సినిమా ట్రైలర్‌కి మించి ఉంటుంది. కొత్తకాన్సెప్ట్‌తో వస్తున్నాం. ఇది 100గ్యారంటీ. మాకు ఈ అవకాశం ఇచ్చిన సుదీర్ బాబుకి నిర్మాతలకి థాంక్యూ సో మచ్. ఈ ఏడాదికి ఇది ఫెంటాస్టిక్ ఫిల్మ్ అవుతుందని నమ్మకం ఉంది .

## దుమ్మురేపిన 'డ్యూడ్'
## ప్రెస్ మీట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్



యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ దీపావళి బ్లాస్ట్ డ్యూడ్. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అయ్యారు. మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 17న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకొని హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ డ్యూడ్ దివాళి బ్లాస్ట్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

డ్యూడ్ దివాళి బ్లాస్ ప్రెస్ మీట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. డ్యూడ్ ని ఇంత అద్భుతంగా రిసీవ్ చేసుకున్న ఆడియన్స్ కి కృతజ్ఞతలు. మీరందించిన ప్రేమ మర్చిపోలేనిది. డ్రాగన్ కంటే నాలుగైదు రెట్లు ఎక్కువ కలెక్షన్స్ డ్యూడ్ చేసిందని మా నిర్మాతలు చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. దీనికి కారణం మా నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. తెలుగు లో అద్భుతంగా రిలీజ్ చేశారు. నన్ను యాక్సెప్ట్ చేసిన తెలుగు ఆడియన్స్ అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. లవ్ టుడే డ్రాగన్ సినిమాలకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఇప్పుడు అంతకుమించిన ఆదరణ అభిమానం డ్యూడ్ సినిమాకి చూపించారు. తమిళనాడులో కూడా నా గత సినిమాలు కంటే ఎక్కువ రెస్పాన్స్ కలెక్షన్స్ డ్యూడ్ సినిమాకి వస్తున్నాయి. సినిమాని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. థియేటర్స్ లో ప్రేక్షకుల ఆనందం చూస్తుంటే చాలా జాయ్ ఫుల్ గా ఉంది. నాకు ఇంత మంచి సినిమా ఇచ్చిన డైరెక్టర్ కీర్తికి థాంక్యూ. సాయి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇంత అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు. నిర్మాత నవీన్ యర్నేని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సినిమా విజయం పట్ల మాకు చాలా ఆనందంగా ఉంది. మాకు మంచి దివాళి గిఫ్ట్ ఇచ్చినందుకు హీరో ప్రదీప్ గారికి, డైరెక్టర్ కీర్తి, టీం అందరికీ తథాంక్ యూ. సినిమాకి ఎక్స్ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తుంది. ప్రదీప్ గత సినిమాలతో పోల్చుకుంటే కొన్ని ఏరియాల్లో నాలుగు ఐదు రెట్లు ఎక్కువ చేస్తోంది. ఫస్ట్ డే వరల్డ్ 22 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. అన్ని చోట్ల నుంచి అద్భుతమైన నెంబర్స్ వస్తున్నాయి. ఇది దివాళి బిగ్ విన్నర్. కీర్తి అద్భుతమైన కథ రాసుకొని అద్భుతంగా చేశాడు. ప్రదీప్ గారు నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లారు. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ మాకు ఇచ్చినందుకు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. అందరూ ఫ్యామిలీతో కలిసి థియేటర్స్ లో సినిమా చూడండి. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు.

## టీజర్ విడుదల చేసిన ఎన్టీఆర్.. కథానాయకుడిగా శింబు



వెట్రిమారన్ దర్శకత్వంలో వి క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ తమిళ నిర్మాత కలైపులి ఎస్ థాను ఓ సినిమా నిర్మిస్తున్నారు. రాక్ స్టార్‌అనిరుధ్ రవిచందర్‌సంగీతం అందిస్తు న్నారు. ఈచిత్రానికి తమిళంలో 'అరసన్', తెలుగులో సామ్రాజ్యం టైటిల్ ఖరారు చేశారు. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' ఎన్టీఆర్ చేతుల మీదుగా సోషల్ మీడియాలో తెలుగు ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. చిత్ర బృందానికిబెస్ట్ విషెష్ అందించారు. శింబు బెస్ట్ ఇంకా తెరపైకి రావాల్సి ఉందని, వెట్రిమారన్ కంటే వెండితెరపై అతడిని ఇంకెవరు బాగా చూపిస్తారని" ఎన్టీఆర్ పేర్కొన్నారు. ప్రోమో లేదా టీజం రెండుమూడునిమిషాల నిడివిలో ఉంటాయి. అందుకు భిన్నంగా ఐదున్నర నిమిషాల వీడియో విడుదల చేసింది 'సామ్రాజ్యం' చిత్ర బృందం. సామ్రాజ్యం ప్రోమో ప్రారంభంలో విజువల్స్ ప్రారంభం కావడానికి ముందు వచ్చే అనిరుధ్ నేపథ్య సంగీతం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. కోర్టు బయట తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్‌కు ఓ వ్యక్తి కథ చెబుతున్న దృశ్యంతో ప్రోమో ప్రారంభమైంది. సార్... నేను చెప్పబోయే మ్యాటర్ మొత్తం రియాలిటీ. నరికినోళ్లు, చచ్చినోళ్ళు, స్థలం, పేరు, టైం, ఊరు... మొత్తం రియాలిటీనే. కానీ మీరు అలా చూపించకండి. ఈ సినిమాలో వచ్చేదంతా ఉట్టి భూటకం అని కార్డు వేస్తారు కదా! అలా వేయండి అని శింబు చెబుతుంటారు. ఆ పాత్రలో ఎన్టీఆర్ అయితే అదరగొడతారని చెబుతారు. ఆ తర్వాత కోర్టులో వాయిదాకు సమయం కావడంతో వెళతారు. ముగ్గురు మనుషుల్ని అత్యంత కిరాతకంగా నరికి చంపిన కేసులో ఆయన ముద్దాయి. అయితే తాను ఎవరినీ చంపలేదని, తనపై అన్యాయంగా కేసు బనాయించారని న్యాయమూర్తి ముందు ఆవేదన వ్యక్తం చేస్తారు శింబు. ప్రోమోలో రెండు భిన్నమైన గెటప్పుల్లో ఆయన కనిపించారు. కోర్టు సన్నివేశాల్లో కాస్త నెరిసిన గడ్డంతో, ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాల్లో యువకుడిగా ఉన్నారు. ఆ కేసు ఏమిటి? అనేది సినిమాలో చూడాలి. ధనుష్ హీరోగా వెట్రిమారన్ దర్శకత్వం వహించిన 'వడచెన్నై' విమర్శకులతో పాటు ప్రేక్షకుల మన్ననలు అందుకుంది. 'వడ చెన్నై' ప్రపంచంలో ఎవరికీ చెప్పని కథ అంటూ ప్రోమో చివర్లో వేశారు. సురేష్ ప్రొడక్షన్స్ సంస్థతో కలిసి తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. వి క్రియేషన్స్ అధినేత కలైపులి ఎస్ థాను. ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకరణ పూర్తి అయ్యింది. త్వరలో రెండో షెడ్యూల్ స్టార్ట్ చేయనున్నారు.'

## మిస్టికల్ థ్రిల్లర్'శంబాల'థియేట్రికల్‌రిలీజ్ డేట్‌అనౌన్స్‌మెంట్..

యంగ్ అండ్ వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటించిన సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'శంబాల': ఎ మిస్టికల్ వరల్డ్. ఇప్పటికే 'శంబాల' మీద ఉన్న అంచనాల గురించి అందరికీ తెలిసిందే. పోస్టర్లు, గ్లింప్స్, మేకింగ్ వీడియో, టీజర్‌తో సహా ఇప్పటివరకు విడుదలైన కంటెంట్‌తో 'శంబాల్లపై ట్రేడ్ సర్కిళ్లలో భారీ డిమాండ్ నెలకొంది. ఆడియెన్స్‌లోనూ ఈ చిత్రంపై మంచి పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్‌తో సినిమా విడుదల తేదీని కూడా ప్రకటించారు. ఈ మూవీ డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా తెరపైకి రానుంది. క్రిస్మస్ సెలవుల్లో బాక్సాఫీస్ రేసులో ప్రధాన పోటీదారులలో ఒకటిగా 'శంబాల్ల నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ఆది కనిపించిన తీరు, పోస్టర్‌లో కనిపించిన ఓ కుక్క, వెనకాల పొగతో ఏర్పడిన ఓ ఆకారం ఇవన్నీ చూస్తుంటే మూవీపై మరింత క్యూరియాసిటీ పెరిగేలా ఉంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై ఆకాశన్నంటే హైప్ క్రియేట్ అయింది. ఈ అంచనాలు శంబాల మార్కెట్ విలువను మరింతగా పెంచేస్తోంది. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రాజశేఖర్ అన్న భీమోజు, మహీధర్ రెడ్డి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్, రాజీలేని నిర్మాణంతో సినిమాను ఎంతో క్వాలిటీతో రూపొందిస్తు న్నారు. విజువల్ వండర్‌గా ఈ మూవీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తు న్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి.



## 'కరావళి'తో ఆకట్టుకున్న దర్శకుడు



ఒకప్పుడు నవలల్ని సినిమాగా తెరపైకి తీసుకు వస్తుండేవారు. కానీఇప్పుడు వాటి సంఖ్య తగ్గిపోయింది. కానీ ప్రముఖ రచయిత పూర్ణచంద్ర తేజస్వి ప్రసిద్ధ నవల జుగారి క్రాస్‌ను సినిమాగా రూపొందిస్తున్నారు.' కరావళి' తోఅందరినీ ఆకటు కోనున్న దర్శకుడు గురుదత్త గనిగ ఈ ప్రాజెక్ట్‌ను టేకప్ చేశారు. 'కరావళి' టైటిల్, టీజర్ అందరిలోనూ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందేకరావళిలో రాజ్ బి. శెట్టి ప్రముఖ పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీ విడుదలకు ముందు గురుదత్త గనికి, రాజ్ బి.శెట్టి కాంబోలో మరో చిత్రం ప్రారంభమైంది. ఇక జుగారి క్రాస్‌కు సంబంధించిన ప్రకటన కోసం రిలీజ్ చేసిన టైటిల్ ప్రోమో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అద్భుతమైన విజువల్స్, గూస్ బంప్స్ తెప్పించే బీజీఎంతో టైటిల్ ప్రోమో దుమ్ములేపేసింది. ఇక ఇందులో చూపించిన పుర్రెలు, పారే రక్తం, మారణాయుధాలు చూస్తుంటే భారీ యాక్షన్ చిత్రంగా రానున్నట్టు కనిపిస్తోంది. రాజ్ బి. శెట్ తన పాత్రల ఎంపిక విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటున్నారో అందరికీ తెలిసిందే. ఎల్లప్పుడూ ప్రత్యేకమైన, అసాధారణమైన పాత్రలను చేస్తూ విజయాన్ని అందుకుంటున్నారు. చివరగా 'సు ఫ్రమ్ సో'లో గురూజీగా ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక త్వరలోనే 'కరావళి'లో మరో అద్భుతమైన పాత్రతో మెప్పించబోతోన్నారు. ఈ మూవీ విడుదల కాకముందే ఈ దర్శకుడు, రాజ్ బి. శెట్టి కలిసి ఇప్పుడు 'జుగారి క్రాస్' అనే శక్తివంతమైన ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు. రాజ్ బి.శెట్టి, గురుదత్త గనిగ మధ్య ఇలానే ముమ్ముందు మరిన్ని చిత్రాలు వస్తాయని, వారిద్దరి మధ్య సహకారం ఇలానే కొనసాగుతుందని టీం చెబుతోంది. టైటిల్ ప్రోమో ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది. 'కరావళి' చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం గురుదత్త ఇప్పుడు 'జుగారి క్రాస్' కోసం సిద్ధమవుతూనే 'కరావళి' పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లోనూ బిజీగా ఉన్నారు. దర్శకత్వంతో పాటు గురుదత్త గనిగ గురుదత్త గనిగ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## 'రామ్‌గోపాల్ వర్మపై రాజమండ్రిలో కేసు నమోదు



రాజమండ్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు హిందూ దేవుళ్ల, ఆర్మీని కించపరిచారని ఆరోపణఆర్జీవీతో పాటు ఇంటర్వ్యూ చేసిన యాంకర్‌పైనా కేసు న్యాయవాది మేడా శ్రీనివాస్ ఫిర్యాదుతో చర్యలు విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఫిర్యాదులో ఆరోపణవివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచే ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు గాను ఆయనతో పాటు సదరు కార్యక్రమ యాంకర్‌పై కూడా రాజమండ్రిలో కేసు నమోదైంది. హిందూ ఇతిహాసాలు, దేవతలు, భారత సైన్యంతో పాటు ఆంధ్రులను కించపరిచేలా వర్మ మాట్లాడారని ఆరోపిస్తూ ఈ ఫిర్యాదు దాఖలైంది. వివరాల్లోకి వెళితే, రాజమండ్రికి చెందిన న్యాయవాది, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్.. రాజమండ్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా యాంకర్ కూడా ఉద్దేశపూర్వకంగానే వర్మను వివాదాస్పద ప్రశ్నలు అడిగి ప్రోత్సహించారని ఆరోపించారు. వర్మ చేస్తున్న ఇలాంటి పనుల వెనుక విదేశీ టెర్రరిస్టుల హస్తం ఉండవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు.




## దీపావళికి ఓటీటీకి వచ్చిన..40 సినిమాలు,సిరీస్‌లు

దీపావళి పండుగ సందర్భంగా టాలీవుడ్ లో సినీ సందడి మొదలైంది. ఈసారి ఫెస్టివల్ సీజన్ ని క్యాష్ చేసుకోడానికి 4 సినిమాలు వచ్చాయి. 'మిత్ర మండలి', 'తెలుసు కదా', 'డ్యూడ్', 'రీర్యాంప్' వంటి చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేశాయి. ఓవైపు థియేటర్లలో కొత్త సినిమాలు నడుస్తుంటే, మరోవైపు ఓటీటీలో సరికొత్త కంటెంట్ స్ట్రీమింగ్ కు రెడీ అయింది. ఈ వీకెండ్‌లో బ్లాక్ బస్టర్ సినిమాలు, ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీసులు ఓటీటీ ప్రియులను అలరించడానికి సిద్ధంగా ఉన్నాయి. బెల్లంకొండ కిష్కింధపురి..బెల్లకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'కిష్కింధపుర్తి. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. సెప్టెంబర్ 12న థియేటర్లలో రిలీజైన ఈ హారర్ థ్రిల్లర్ బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు ఓటీటీలో అలరించడానికి వచ్చేసింది. ప్రస్తుతం జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. మంచు వారి దక్ష.. మంచు లక్ష్మీ ప్రసన్న ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'దక్ష'. ఇందులో మంచు మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. వంశీ కృష్ణ మల్లా దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. ఇటీవలే థియేటర్‌లోకి వచ్చిన ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి వచ్చింది. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. దగ్గుబాటి వారి ఆనందలహరి. సురేష్ ప్రొడక్షన్స్ మినీ సమర్పణలో రూపొందిన రొమాంటిక్ కామెడీ సిరీస్ 'ఆనందలహరి. ఇందులో అభిషేక్ బొడ్డేపల్లి, భ్రమరాంబికా టుటిక ప్రధాన పాత్రల్లో నటించారు. సాయి వనపల్లి దర్శకత్వం వహించగా, ప్రవీణ్ ధర్మపురి నిర్మించారు. దీపావళి కానుకగా తెలుగు ఓటీటీ ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

# ఆరు పదుల వయసులో..



ఆరు పదుల వయసు..అయినా క్రీడలపై తగ్గని మక్కువ. వివిధ స్థాయుల్లో 300కి పైగా పతకాలు! తాజాగా భూటాన్‌లో సౌత్ ఏషియన్ ఫెడరేషన్ ఫర్ ఆల్ స్పోర్ట్స్ (ఎస్ఎఫ్ఎస్) నిర్వహించిన పోటీల్లో రెండు స్వర్ణాలు, ఒక రాష్ట్రం! ఇదీ విశాఖకు చెందిన బొడ్డు విజయలక్ష్మి స్ఫూర్తిగా! ఎంకామ్ పూర్తి చేసి... ఈపీడీసీఎల్(తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ) లో జూనియర్ అసిస్టెంట్‌గా చేరాను. 2021లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పదవీ విరమణ చేశా. ఈపీడీసీఎల్ సర్కిల్ నిర్వహి స్తున్న ఓపెన్ టోర్నమెంట్స్‌లో పాల్గొని లాంగ్జంప్, రన్నింగ్, టెన్నికాయిట్, షటిల్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్‌లో బహుమతులు గెలిచాను. ఇవన్నీ ఎలా సాధ్యమంటే... మావారు యమునాచార్యులు ప్రైవేటు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు. ఆయన తోడ్పాటుతో వివి క్రీడల్ని నేర్చుకునే దాన్ని. ఆయనా పోటీలకు వెళ్తారు. అబ్బాయి శ్రీహర్ష నేషనల్ బాక్సర్. ముగ్గురం ఉదయాన్నే మైదానాలకు వెళ్లి ప్రాక్టీసు చేస్తాం. ఇల్లంతా మేం గెల్చుకున్న బహుమతులతో నిండి పోయింది. ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయుల్లో 300కి పైగా బహుమతులు అందుకున్నారు. 2024లో ఉడుపిలో నిర్వహించిన సౌత్ ఇండియా మాస్టర్ అథ్లెటిక్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో 100మీ. పరుగులో మూడోస్థానంలో నిలిచా. గత సెప్టెంబర్‌లో ఎస్బీకేఎఫ్ గేమ్స్‌ను నేపాల్ పోఖ్రాలో నిర్వహించగా 60, 100 మీటర్ల పరుగులో స్వర్ణాలు, పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణం, డిస్కస్ త్రోలో రజతం సాధించాను. విశాఖలో నిర్వహించిన వెటరన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లోనూ లాంగ్‌జంప్, డిస్కస్‌త్రోల్లో స్వర్ణాలు సాధించాను. ఏపి ప్రభుత్వం ఈ ఏడాది నిర్వహించిన డెడ్‌లిఫ్ట్ ఛాంపియన్‌షిప్‌లోనూ రెండు బంగారు పతకాలొచ్చాయి. ఈనెల 8-11 మధ్య భూటాన్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో 100మీ. పరుగులో స్వర్ణం. 200మీ పరుగులో రజతంతోపాటు డిస్కస్ త్రోలో స్వర్ణం సాధించా. ఆ నిర్లక్ష్యం చేయొద్దు.. మగవాళ్లు ఉదయాన్నే వాకింగ్‌కు వెళ్తారు కానీ, వెంట భార్యను తీసుకెళ్లారు. ఇది ఆమె ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసినట్లే టీషర్టు, షూ వేసుకుంటే ఎవరేం అనుకుంటారోననే బిడియం ఇంకా కొంతమంది మహిళల్లో ఉంది. ఆరోగ్యంకంటే ఇతరుల మాటలు ఎక్కువ కాదు. మీకు అనువైన చుడీదార్లు, చీరల్లోనే ముందు వాకింగ్‌కు వెళ్లండి సెల్‌ఫోన్‌లు, టీవీలకు అతుక్కుపోవడం వల్ల... అనారోగ్య సమస్యలు చుట్టుముడు తున్నాయి. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తే ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం రాదు. రోజూ ఉదయం క్రమం తప్పకుండా ప్రాక్టీసుకు వెళ్తా. పోటీలు ఉంటే సాయంత్రం అదనపు సమయం కేటాయిస్తా! అదే నా విజయ రహస్యం! కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలోనూ ముందుంటా. □

# కైవల్యమిచ్చే కార్తీక మాసం

శివకేశవులిరువురికీ ప్రీతికరమ్మైన సేవలనందించి, అనుగ్రహం పొందడానికి అనుకూలమైన మాసం కార్తిక మాసం. మాసం పూర్తిగా భగవద్ కైంకర్యానికే ప్రాధాన్యమిచ్చే సంప్రదాయం అనుసరించే పరంపరభారతీయులది. కేవలం జలం మాత్రమైనా అభిషేకించి శివపార్వతుల నుండి వరాలను సులభంగా పొందవచ్చని, అభిషేకప్రియునికి మాసవ్రతం ఆచరిస్తారు. అయితే కేశవుని కూడా ఈ కార్తికంలో ఆరాధిస్తే అనంతపుణ్యఫలం అంటారు.

కార్తీకమాసానికి సమానమైన మాసమేదీ లేదు, సత్య యుగంతో సమానమైన యుగమేదీ లేదు, వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు, గంగానది వంటి పవిత్రమైన నది మరొకటి లేదు. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో, ఆనక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమని పేరు. ప్రతిఏటా దీపావళి వెళ్లిన మర్నాటి నుంచి కార్తీక మాసం ప్రారంభం అవుతుంది. వెన్నెల శోభలతో అలరారే శరత్ ఋతువులో వచ్చే రెండవ నెల కార్తీకమాసము. పూర్వం నైమిశారణ్య ఆశ్రమములో శౌనకాది మహామునులకు సూతమహాముని కార్తీకమాస వ్రతము వైభవమును వివరించినట్లు మనకు పురాణాల ద్వారా తెలుస్తోంది. కార్తీకమాసము మానవులకు ఇహమును ఈతిబాధలు తొలగించి పరమును మోక్షము కలిగించునని తెలియచేస్తాదు.

ఈ మాసంలో శుద్ధ విదియ నాడు సోదరి చేతివంట భగినీ హస్తభోజనము చేసి యధాశక్తి వారికి కానుకలు సమర్పించుటంతో పాటు, సమీప వనంలో బంధువులు, స్నేహితులతో కలిసి ఉసిరిచెట్టును పూజించి, సాత్విక ఆహారంతో వనభోజనాలు చేస్తూ వుండటం మంచిది. అందువల్ల మన జీవన గమనంలో మంచి ఆహ్లాదంతో పాటు అన్నదాన ఫలితం, సమాజములో సఖ్యత సమకూరుతుంది. శ్రీ మహావిష్ణువు పాలకడలిలో ఆదిశేషుని పాన్పుపైన ఆషాఢ శుద్ధ ఏకాదశినాడు తన యోగ నిద్రను ప్రారంభించి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశినాడు కనులు తెరచి యోగ నిద్ర నుండి మేల్కొనటం జరుగుతుంది. అందుకే కార్తీక శుద్ధ ఏకాదశిని ఉత్థాన ఏకాదశి అని వ్యవహరిస్తారు. ఈ రోజు ఎంతో పవిత్రమైనది. ఈ రోజున విష్ణువునకు ప్రీతికరమైన విష్ణుసహస్రనామ పారాయణము, గోవింద నామ సంకీర్తన చేయాలి. ఈ మాస శుద్ధ ద్వాదశి ద్వాదశినాడు శ్రీ మహాలక్ష్మీ సమేతుడైన శ్రీ మహావిష్ణువు తులసీ ధాత్రివనంలో ఉంటాడని చెప్తారు. ఈ ద్వాదశిని క్షీ రాబ్ధి ద్వాదశి అంటారు అంటే, పూర్వం కృతయుగంలో దేవదానవులు పాలసముద్ర మథనం చేసిన రోజు. కనుక దీనికి క్షీరాబ్ధి ద్వాదశి అను పేరు వచ్చింది. పాల సముద్రాన్ని చిలికారు కనుక చిలుకు ద్వాదశి అని కూడా అంటారు. విష్ణువు దామోదర నామంతో పిలవబడతాడు. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. నిత్యము క్షీ రసముద్రములో శయనించే శ్రీమహావిష్ణువు ఈ రోజు దేవతలతో కలసి బృందావనమునకు వస్తారు. ఈ రోజు విష్ణువును పూజించినవారి మహాపాతకములన్నియు నశించి పోతాయి. బృందావన సన్నిధియందు దీపదాన విశేషము చెప్పనలవి కానిది. ఈ మాసములో మధ్యర్కోజెన పౌర్ణమి అత్యంత శుభప్రద మైనది. కార్తీక పూర్ణిమ నాడు శంకరుడు త్రిపురాసురుణ్ణి వధించిన రోజు. అందువలన ఈరోజును త్రిపుర పూర్ణిమ అనికూడా పిలుస్తారు. కార్తీకమాసం నెలరోజులు చేసే పూజలన్నింటి కంటే కార్తీకపౌర్ణమి నాడు చేసే పూజకు ఫలితము అధికముగా వుంటుంది. కార్తీక పౌర్ణమి నాడు చేసే పౌర్ణమి అరుదైన పర్వదినంగా "ఎర్కొం"వచ్చును. ఈరోజు శివాలయంలో ఈశ్వరునికి నవరసాలతో, పంచామృతాలతో మహన్యాస పూర్వక రుద్రాభిషే కాలు, ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. తదనంతరం లక్షపత్రి పూజు, లక్ష కుంకుమార్చలను నిర్వహిస్తారు. ధాత్రీపూజను కూడా చేస్తారు. తులసి మొక్కకి, ఉసిరి చెట్టుకి వివాహం చేసినట్లయితే లక్ష్మీనారాయణుల ఆశీర్వచనం లభిస్తుంది. ఉసిరి చెట్టు లభ్యం కాకపోతే కనీసం ఉసిరి కొమ్మ్కనైనా తులసి కోటలో వుంచి పూజిస్తే మంచిది. కార్తీక శుద్ధ పౌర్ణమి సాయంత్రము సంధ్యా సమయంలో శివాలయంలో జ్వాలాతోరణం నిర్వహిస్తారు. ఎండు గడ్డితో తాడును తయారుచేసి ఆలయం ముంగిట తోరణంగా అమర్చి దానిని ఆవునేతి దీపంతో వెలిగి స్తారు. పార్వతీపరమేశ్వరు లను పల్లకీలోనుంచి ఈ తోరణం నుండి మూడుసార్లు ఊరేగిస్తారు. ఆ పల్లకీని అనుసరించి భక్తులందరూ ముక్తకంఠంతో శివనామ జపం చేస్తూ ప్రదక్షి ణలు చేస్తారు. అనేక జన్మలనుండి





చేసిన పాపాలన్నీ పటాపంచలయి, ఆనందము కలుగుతుందని శాస్త్రవచనం. ఈ పౌర్ణమి రోజు అరుణాచల క్షేత్రములో అఖండ జ్యోతి వెలిగిస్తారు. ప్రాముఖ్యత గలిగిన ఈ జ్యోతి దర్శనానికి అనేక రాష్ట్రాలనుండి భక్తులు వస్తారు. ఈ మాసవారాలలో సోమవారానికి ప్రత్యేకత ఉంది. సోమవారానికి చంద్రుడు అధిపతి. దేవతలలో ప్రథముడైన అగ్ని నక్షత్రాలలో మొదటిదైన కృత్తికను అధిపతిగా ఉండటం, చంద్రుడు పూర్ణుడై ఈ నక్షత్రం మీద ఉండటం వల్ల మాసంలోని సోమవారాలకు విశిష్టత కలిగింది. చంద్రుని వారమైన ఈ సోమవారం శివునికి ఎంతో ప్రీతికరమైనది. శైవభక్తులు ఈ మాసంలో ముఖ్యంగా సోమవారాలలో భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో శివుణ్ణి ఆరాధిస్తారు. ఈ సోమవార వ్రతవిధి ఆరు రకాలుగు ఉంటుంది. అవి - ఉపవాసము, ఏకభుక్తము, నక్తము, అయాచితము, స్నానము, తిలదానము. శివకేశవులకు ప్రీతికరమైన మాసం కాబట్టి ఈ మాసంలో చేసే పూజలు వారిరువురి అనుగ్రహం కలిగిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో శివార్చన చేసినవారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివాలయములో ప్రార్థన, లింగార్చన, బిల్వార్చన వంటి పుణ్య కార్యములు ఆచరించుట ఈ మాసంలో విశేష ఫలాన్ని ప్రసాదిస్తాయి. ఏక భుక్తము లేక కొన్ని విశేష దినములలో ఉపవాసములు, నిత్యము తులసి దగ్గర దీప ప్రజ్వలన, యధాశక్తి దాన ధర్మములు, దీప దానము మున్నగునవి అత్యంత శుభప్రద ములు. ఈ మాసం వివిధ వ్రతాలకు శుభప్రదమైంది. ఈ నెల రోజులు హరిహరులకు విశేషార్చనలు చేస్తూ 'కార్తీకనత్తాళ్' అనుసరించి తరిస్తారు. "హరిః ఓం నమస్తే అస్తు భగవన్విశ్వేశ్వరాయ మహాదేవాయ త్ర్యంబకాయ త్రిపురాంతకాయ త్రికాలాగ్నికాలాయ కాలాగ్ని రుద్రాయ నీలకంఠాయ మృత్యుంజయాయ సర్వేశ్వరాయ సదాశివాయ శ్రీమన్మహాదేవాయ నమః అనే రుద్ర నమకం మంత్రభాగం ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. శివాలయములు, జ్యోతిర్లింగ క్షేత్రములు భక్తులతో నిండిపోతాయి. కార్తీక పురాణ పఠనము ఎంతో ప్రసిద్ధి చెందినది. రోజుకొక్క అధ్యాయము పఠించి, దానిలోని ఆంతర్యమును గ్రహించి, ఆచరించినవారి జన్మ ధన్యతచెందుతుంది. ఈ పురాణ పఠనములో మనకు ఎన్నో విలువైన విషయాలు తెలుస్తాయి. దీపదాన మహాత్మ్యము, దీపప్రజ్వల విధివిధానములు, వనభోజన ప్రాశస్త్యము, అర్చన విధివిధానములు, ఎందరో భక్తుల జీవిత గాధలు, నదీస్నాన విశేషములు మున్నగునవి మానవులకు మార్గనిర్దేశము చేస్తాయి. అత్యంత ఫలప్రదమైన ఈ కార్తీక మాసమును భక్తి శ్రద్ధలతో ఆచరించి మన సంప్రదాయ విధివిధానాలను ముందు తరాలకు పదిలపరచి లోకక్షేమానికి కృషిచేద్దాం. మన హిందూ పండుగలలో, ఉత్సవాలలో ఆధ్యాత్మిక తత్వంతో పాటు లోక కల్యాణము, ప్రకృతి పరిరక్షణ వంటి విజ్ఞాన విషయాలు కూడా దాగివుంటాయి. సర్వేజనా: సుఖినోభవన్తు.

**- డా. దేవులపల్లి పద్మజ**

# బుజ్జాయి భద్రం మరి !



పసిపిల్లలు పాకడం మొదలు పెట్టగానే... ఉప్పొంగిపోతాం. బుడిబుడి అడుగులు వేస్తుంటే చూసి మురిసిపోతాం. కానీ, వాళ్లను కనిపెట్టుకోవడంలోనూ, ఇంటిని జాగ్రత్తగా ఉంచుకోవడంలోనూ కాస్త ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాలు పొంచి ఉంటాయి. అలాకాకుండా ప్రతి ఇంటినీ బేబీ ప్రూఫ్ చేసుకోవాల్సిందే. అదెలాగంటే...

♦ ముఖ్యంగా పిల్లలకు అందే ఎత్తులో ఉండే ప్రతి స్విచ్బోర్డుకీ కవర్ వేసేయాల్సిందే. తీగలు, వైర్లు, ఛార్జర్లు, స్టాండింగ్ ల్యాంపులు, హీటర్లు స్థానాలు వారికి అందుబాటులో ఉంచకండి.

♦ .టేబుల్, కుర్చీల మూలలు కాస్త మొనదేలి ఉంటాయి. అవి ఏమాత్రం గుచ్చుకున్నా ఏడుస్తారు. వీటికి కార్నర్ గార్డ్స్ అమర్చండి. అలానే బరువైన వస్తువులు, అలంకార వస్తువులు పై భాగంలో పెట్టకండి. అవి కిందపడితే ప్రమాదం. అల్మారాలు, డ్రాయర్లకు లాక్స్ వేయడం మరవొద్దు. ♦ పిల్లలు పాకుతున్నప్పుడైనా, తప్పటడుగులు వేస్తున్నప్పుడైనా తరచూ దెబ్బలు తగిలించుకుంటూ ఉంటారు. వారెక్కువగా ఆడే గదిలో ఫోమ్ మ్యాట్లను వేస్తే సరి. నేలపై పడిన గాయాలు కావు. ♦. ఇక, వంట గదిలో ఉన్న అమ్మదగ్గరకు వెళ్లామని ప్రయత్నం చేయని పిల్లలు ఉండరు. ఇలాంటివారికి సిలిండర్, కత్తులు, గాజువస్తువులు, మసాలా సీసాలు అందకుండా పై అరలో పెట్టండి. స్టవ్‌పై వంట పాత్రల హ్యాండిల్స్ కూడా వెనకకు తిప్పి పెట్టడం మేలు. ♦.బాత్రూంలో తడి లేకుండా చూసుకోండి. టాయ్లెట్ సీట్లు సేఫ్టీలాక్స్ పెట్టాలి. బకెట్లు, టబ్‌లలో నీళ్లు ఉంచొద్దు. సబ్బులు, ఫినైల్ వంటివి పిల్లలు సులువుగా తీయగలిగే చోట ఉంచరాదు. 6. మెట్లకు సేఫ్టీగేట్స్ ఏర్పాటు చేయడంతో పాటు తలుపులు అకస్మాత్తుగా మూసుకుపోకుండా డోర్‌స్టాపర్స్ బిగించాలి. కిటికీలకు గ్రిల్స్ పెట్టండి. □

# దీపావళి పండివంటలు

మన పండుగలన్నీ ఆహ్లాదాన్ని పంచేవే. ముఖ్యంగా దీపావళి మరీ మరీ ప్రత్యేకమైంది. ఆకాశంలో చుక్కలు.నేల మీద రాలినట్లు.. దీపాలు వెలుగులు చిందిస్తుంటే.. అంతులేని ఆనందానికి సంకేతంగా టపాసుల మోత హోరెత్తిస్తుంది. ఆ సందడికి ఈ వంటల ఘుమాయింపులు తోడైతే.. ఇక చెప్పేదేముంది.. సంతోషాల వెల్లువే !

## పైనాపిల్ రైస్

**కావలసినవి:** బియ్యం 4 కప్పులు, సోయా సాస్ 3 టేబుల్ స్పూన్లు, జీలకర్ర, ధనియాలు, పసుపు, మిరియాల పొడి చెంచా చొప్పున, శొంఠి పొడి అర చెంచా, లవంగాలు 6, యాలకులు 2, దాల్చిన చెక్క 2 ముక్క, బిర్యానీ ఆకులు 2, పచ్చిమిర్చి 4, పచ్చి బఠాణీలు కప్పు బీన్స్, టొమాటో, క్యారెట్, బంగాళదుంప ముక్కలు అర కప్పు చొప్పువా అనాస ముక్కలు ఒకటిన్నర కప్పు, జీడిపప్పు అర కప్పు, నిమ్మరసం చెంచా, పుదీన, కొత్తి తరుగు చారెడు చొప్పున, అల్లం అంగుళం సైజు ముక్క, నెయ్యి 3 చెంచాలు, ఉప్పు తగినం

**తయారీ:** కూరగాయలు కడిగి ముక్కలుగా కోసుకోవాలి. కుక్కర్లో నెయ్యి వేసి.. యాలకులు, లవంగాలు, జీలకర్ర, ధనియాలు, పసుపు, మిరియాల పొడి, శొంఠి పొడి, అల్లం మిర్చి ముద్ద, బిర్యానీ ఆకులు, జీడి పప్పు, పుదీనా, బఠాణీలు, కూరగాయల ముక్కలు, అనాస ముక్కలు.. ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. 8 కప్పుల నీళ్ల, కడిగిన బియ్యం, ఉప్పు వేసి మూత పెట్టా మూడు విజిల్స్ వచ్చిన తర్వాత దించేసి.. నిమ్మరసం, కొత్తిమీర తరుగు వేస్తే సరిపోతుంది.



## చమ్ చమ్ మీఠా

**కావలసినవి:** చిక్కటి పాలు5 కప్పులు, చమ్ చమ్ మీఠావి ఎల్క్ పౌడర్ అర కప్పు, కొబ్బరి తురుము అర కప్పు, మైదా పిండి పావు కప్పు, పంచదార ఒకటిన్నర కప్పు, నెయ్యి, కుంకుమపువ్వు పాలు, నిమ్మరసం 2 చెంచాలు చొప్పున, పంచదార పొడి టేబుల్ స్పూన్, టూటీ ఫ్రూటీ పావు కప్పు, యాలకుల పొడి అర చెంచా

**తయారీ:** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పాలను మరిగించి నిమ్మరసం వేయాలి. విరిగిన పాలను పల్చని వస్త్రంతో వడకట్టాలి. నీళ్ల తీసేసి పక్కనుంచాలి. అరగంట తర్వాత అందులో మైదా పిండి వేసి బాగా కలపాలి. దాన్ని చిన్న ఉండలుగా తీసుకుని కోలగా వచ్చేట్లు ఒత్తుకోవాలి. మరో పాత్రలో పంచదార పాకం పట్టాలి. అందులో యాలకుల పొడి వేసి.. సన్న సెగ మీద ఉంచాలి. అందులో చమ్ చమ్లు వేసి.. మూత పెట్టి పావుగంట ఉడికించాలి. కడాయిలో నెయ్యి, పావు కప్పు పాలు, పాల పొడి వేసి తిప్పాలి. కొంచెం గట్టిగా అయ్యాక కుంకుమపువ్వు పాలు, పంచదార పొడి వేసి కలియ తిప్పుతూ ముద్దల అయ్యాక దించాలి. చల్లగా అయ్యాక చమ్ చమ్లను ఒక్కొక్కటి తీసుకుని, మధ్యలో కోసినట్లు చేసి అందులో ఈ మిశ్రమాన్ని ఉంచి, సమంగా సర్దాలి.. వాటిని కొబ్బరి తురుములో రోల్ చేసి, టూటీ ఫ్రూటీ పలుకులు అద్దితే సరి.. చక్కటి చమ్ చమ్ మీఠా తయార్.



## నిప్పట్టు

**కావలసినవి:** పల్లీలు, శనగపప్పు అర కప్పు చొప్పున, బియ్యప్పిండి 2 కప్పులు, మైదాపిండి అర కప్పు ఉప్మా రవ్వ పావు కప్పు, వేడి నూనె 3 టేబుల్ స్పూన్లు, కారం, ఉప్పు, జీలకర్ర చెంచా చొప్పున, నువ్వులు 2 చెంచాలు, కరివేపాకు 2 రెబ్బలు, ఇంగువ చిటికెడు, నూనె తగినం తయారీ: ముందుగా పల్లీలు, శనగ పప్పులను వేయించి.. చల్లారాక కచ్చాపచ్చా దంచుకోవాలి. ఆ పొడిని ఒక పెద్ద పాత్రలోకి తీసుకుని.. బియ్యప్పిండి, మైదాపిండి, రవ్వ, కొన్ని నీళ్లు, కారం, నువ్వులు, జీలకర్ర, తుంచిన కరివేపాకు, ఇంగువ, ఉప్పు వేసి బాగా కలపాలి. తర్వాత వేడి నూనె వేసి మళ్లీ కలపాలి. మెత్తగా, చేతికి అంటుకోకుండా తయారైన మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని.. పాలిథిన్ పేపరు మీద ఒత్తుకోవాలి. అన్నీ ఒకే మందంలో, సైజులో ఉండేలా చూడాలి. కాగిన తర్వాత.. నూనె నిప్పట్లను రెండు వైపులా బంగారు రంగు వచ్చేదాకా వేయించాలి.





## రోజ్‌కోకోనట్ బర్ఫీ

**కావలసినవి:** కొబ్బరి తురుము 3 కప్పులు, పంచదార 2 కప్పులు, పాలు అర కప్పు, పాలపొడి అర కప్పు, రోజ్ సిరప్ పావు కప్పు, నెయ్యి 2 చెంచాలు, యాలకుల పొడి అర చెంచా, డ్రైఫ్రూట్స్ పలుకులు చారెడు 3 నవీకరించబడింది **తయారీ:** కొబ్బరి తురుమును ఒక పాత్రలోకి తీసుకుని పాలు, రోజ్ సిరప్లు వేసి బాగా కలపాలి చివర్లో నెయ్యి, యాలకుల పొడి వేసి మరోసారి కలపాలి. ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లాలి. కొంచెం అదిమినట్లు చేసి, ఫ్రిజ్లో ఉంచాలి. ఓ అరగం తర్వాత ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇలా సులువుగా తయారైపోతుందన్నమాట రోజ్ కోకోనట్ బర్ఫీ.


## సందేశ్



**కావలసినవి:** చిక్కటి పాలు 2 లీటర్లు, పంచదార పొడి అర కప్పు, నిమ్మరసం 2 చెంచాలు, యాలకుల పొడి అర చెంచా, టూటీ ఫ్రూటీ పావు కప్పు, బాదం, పిస్తా పలుకులు చారెడు చొప్పున, ఫుడ్ కలర్ నచ్చిన రంగు

**తయారీ:** ముందుగా పాలను మరిగించి, అందులో నిమ్మరసం వేయాలి. విరిగిన పాలను వడకట్టాలి. కొన్ని చల్లటి నీళ్లు పోసి ఇంకోసారి వడకడితే.. పన్నీర్ మరింత మెత్తగా అవడమే కాకుండా.. నిమ్మ వాసన కూడా పోతుంది. అరగంట తర్వాత ఇంకోసారి కలపాలి. లేదంటే బాల్స్ చేయడం కష్టమవుతుంది. అందులో పంచదార పొడి, యాలకుల పొడి, ఫుడ్ కలర్ వేసి.. కడాయిలో కలియ తిప్పుతూ వేయించి, దించాలి. మిశ్రమం చల్లారాక.. చిన్న ఉండలుగా తీసుకుని... సందేశాలు చేసుకోవాలి. పిండిని పైన కొంచెం టూటీ ఫ్రూటీ, బాదం, పిస్తా పలుకులు అద్దితే సరి.. నోరూరించే సందేశాలు సిద్ధం. □

# వెండి నగ కొంటున్నారా?



బంగారం ఎటూ కొనలేం. కనీసం వెండి నగలైనా కొందాం అనుకునే అమ్మాయిల సంఖ్య పెరుగుతోంది. దొంగల భయానికీ చాలామందికాలేజీలకి ఆఫీసులకీ వెళ్లేవాళ్లు సింపుల్‌గా ఉంటే వెండి నగల్ని ఇష్టపడుతున్నారు. అయితే బంగారానికైతే హాల్ మార్కింగ్ ఉంటుంది. ఆభరణాలకి వాడే 22 క్యారట్ల బంగారాన్ని 91.6 అని విక్రయిస్తారు. మరి వెండి నగలెలా కొనాలి. అది స్వచ్ఛమైనదా కాదా, మార్చుకోవడానికి వీలుంటుందా..?

ప్రముఖ జ్యువెలరీ షాపులన్నీ బంగారంతోపాటే సంప్రదాయం, ఆధునిక డిజైన్లలో వెండి నగల్ని ప్రవేశపెట్టాయి. అచ్చంగా వెండి నాగల్ని అమ్మేవీ ఉన్నాయి. ఒకప్పుడు బంగారం కొన లేని వాళ్లు వన్దిమ్కి వెళ్లేవారు. కానీ ఆ కొనేదేదో వెండితోకొను క్కుంటే ఎప్పటికీ ఉంటుంది కదా అనుకుంటోంది తరం. పైగా మున్ముందు వెండి కూడా సామాన్యులకు అందుబాటులో ఉండదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే ఈమధ్య వెండి నాగ చిన్నాపెద్దా అందర్నీ ఆకట్టుకుంటోంది. ♦ బంగారం మాదిరిగానే వెండికి బీఐఎస్ 92.5 శాతం హాల్మార్కింగ్ ఉంటుంది. వీటినే స్టెర్లింగ్ సిల్వర్ ఆభరణాలుగా విక్రయిస్తారు. ♦ బంగారంలో 22, 18, 16, 14... క్యారట్లు ఉన్నట్లే వెండి స్వచ్ఛతకు సంబంధించి 80, 83.5, 92.5, 95.8, 99, 99.9 ఉన్నాయి. అయితే 92.5తోనే ఆభరణాలను ఎక్కువగా తయారు చేస్తున్నారు. కాబట్టి హాల్‌మార్కింగ్ లేదా క్రెడిబిలిటీ ఉండి, ♦ సర్టిఫికెట్ ఇచ్చే ఉత్పత్తులనే కొనుగోలు చేయండి. మళ్ళీ మార్చుకోవచ్చు. స్టెర్లింగ్ సిల్వర్తో చేసే ఆక్సిడైజ్డ్ నగల్లో నల్లని పూత ఏర్పడేందుకు సల్ఫర్తో చర్య జరుపుతారు. అయితే మార్కెట్లో దొరికే ఆక్సిడైజ్డ్ నగలన్నీ స్వచ్ఛమైనవని చెప్పలేం. ఇత్తడిమీద వెండి పూత పూసో లేదా విభిన్న లోహాల సమ్మేళనంతోనే చేసేవీ ఉంటాయి. కాబట్టి కొనేటప్పుడు జాగ్ర! ♦ వెండి గాల్లోని ఆక్సిజన్‌తో చర్య పొందడంతో త్వరగా నల్లబడుతుంది. దాన్నిబట్టి అది నకిలీ అనుకోవద్దు. వెండి మెరుపును కాపాడుకోవాలంటే తరచూ నిమ్మ టూత్పేస్ట్ లేదా శుభ్రం చేస్తుండాలి. ♦ వెండికి యాంటీ బ్యాక్టీరియల్ గుణం ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. అలర్జీలు ఉండవు అందుకే పూర్వం వెండిని ఎక్కువగా ధరించేవారు. మధ్యలో తగ్గినా ఇప్పుడు అచ్చంబంగారంలో మాదిరే అన్ని రకాల రాళ్లనీ పొదిగి చేస్తున్నారు. దాంతో ఒక్కసారి పట్టీలు, మెట్టెలతోనే సవ్వడి చేసిన వెండి ఇప్పుడు మరెంతో అందంగా మెరుస్తోంది. □

# మొలకెత్తిన ఆలూ తింటున్నారా?

బంగాళా దుంపలు తెచ్చి ఎక్కువ రోజులు వదిలేస్తే.. ఒక్కోసారి మొలకలు వచ్చేస్తుంటాయి. నిజానికి ఇలాంటి వాటిని తినడం మంచిది కాదంట, ఎందుకో మొలకెత్తిన బంగాళదుంపలో 'సోలనిన్' అనే రసాయన పదార్థం ఉంటుంది. ఎక్కువగా ఆకుపచ్చగా మారిన ఆలూలో కనిపిస్తుంది. ఇది చాలా ప్రమాదకరం. కాబట్టి దెబ్బలు తగిలి ఆకుపచ్చగా మారిన ఆలూని తినకపోవడం మంచిది. కొంతమంది దుంపలను.. చెక్కు పలచగానే ఉంది కదా అని తీయకుండా వండుకు టారు. ముందు చెక్కుతీసి నీళ్లలో ఉప్పు వేసి శుభ్రంగా కడిగాకనే వండాలి. వండిన తర్వాత చేదుగా అనిపించిన ఆలూ తినకపోవడం మంచిది. మొలకెత్తిన ఆలూని అసలు తినకపోవడం ఉత్తమం. ఇవి ఎక్కువగా మొలకలు రాకుండా ఉండాలంటే పొడిగా ఉన్న ప్రదేశంలో నిల్వ చేసుకోవాలి. □

## ఏథెన్స్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో..
# సంధుకు కాంస్యం



**న్యూఢిల్లీ:** ఏథెన్స్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల ట్రాప్‌లోజోరావర్ సింగ్ సంధు కాంస్యం గెలుచుకున్నాడు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లోని మలకాసా షూటింగ్ రేంజ్‌లో శనివారం తొలి జూనియర్ ప్రపంచ ఛాంపియన్, తొలి సీనియర్ ప్రపంచ టైటిల్‌ను సాధించిన ఈ భారత ఆటగాడు 50 షాట్‌ల ఫైనల్‌లో మొదటి 40 లక్ష్యాలలో 31 లక్ష్యాలను చేధించాడు. గత రెండు రోజులుగా జరిగిన మొదటి నాలుగు రౌండ్ల అర్హతలో 100 లక్ష్యాలలో ఒక లక్ష్యాన్ని మాత్రమే కోల్పోయాడు. అతను ఏడవ లక్ష్యాన్ని తప్పిపోయినా మొదటి 22లో 21 సాధించి, 23వ లక్ష్యాన్ని కోల్పోయి ఐదవ, చివరి రౌండ్‌కు 23 పాయింట్లు సాధించాడు. ఐదు రౌండ్లలో మొత్తం 122 (24,25,25,25,23) పాయింట్లు దక్కించుకున్నాడు. జోరావర్ గార్సియా మరియు ఫ్రెంచ్‌కు చెందిన ఆంటోనిన్ డెజర్ట్‌తో త్రీవే షూట్‌ఆఫ్‌లోకి వెళ్లి మొదటగా మిస్ అయ్యాడు. ఆ తర్వాత ఫైనల్‌లో సంధు మొదటగా గోల్ చేయడంలో తప్పిదానికి పాల్పడినా, తన రెండవ లక్ష్యాన్ని చేధించాడు. మొదటి 10లో తొమ్మిది గోల్స్ చేసి ప్రారంభ దశలో ఐదవ స్థానంలో నిలిచాడు. జోసిప్ మొదటి గోల్స్ 12వ గోల్స్‌ను మిస్ చేశాడు, మరియు మూడు రోజుల పాటు గోల్స్ మిస్ కాకుండా ఉన్న ఆంటన్ మొదటి 15 గోల్స్ తర్వాత నాలుగు గోల్స్ చేశాడు. ఈ దశలో వర్షం ప్రారంభం కావడంతో మైదానంలో గోల్స్ మిస్‌అయి జోరావర్ 13 హిట్‌లతో రెండవ స్థానంతో సరిపెట్టాల్సి వచ్చింది. భారత ఆటగాడు తరువాతి 10 హిట్‌లలో వరుసగా మూడు గోల్స్ మిస్ అయ్యాడు, కానీ హింటన్ 25 టార్గెట్‌ల తర్వాత మొదట నిష్క్రమించడంతో అతను బయటపడ్డాడు.

## ఆర్చరీ ప్రపంచకప్
## తొలి మహిళా పతక
# విజేత జ్యోతి
### షాంఘై ప్రపంచ కప్‌లో మధుర ఓటమి



**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్-2025 ఫైనల్‌లో భారతదేశపు తొలి మహిళా కాంపౌండ్ పతక విజేతగా వెన్నం జ్యోతి సురేఖ నిలిచింది. నాన్జింగ్‌లో శనివారం జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్‌లో జ్యోతి చరిత్ర సృష్టించి భారతదేశపు తొలి మహిళా కాంపౌండ్ పతక విజేతగా నిలిచింది. గత రెండు ఎడిషన్ల నుండి వరుసగా రెండు క్వార్టర్ ఫైనల్ నిష్క్రమించగా, ఈసారి మహిళల కాంపౌండ్‌వ్యక్తిగత విభాగంలో ఆమె కాంస్య పతకాన్ని గెలుచుకుంది. 9 సార్లు ప్రపంచ పతక విజేత అయిన ఈమె కాంస్యపతక పోరులో తనప్రతిభను ప్రదర్శించి, గ్రేట్ బ్రిటన్‌కుచెందిన ప్రపంచ నం.2ఎల్లాగిబ్సన్‌ను 150/150 తో ఓడించింది. క్వార్టర్ ఫైనల్లో భారీ వర్షంలో చాలా గాలులతో కూడిన పరిస్థితుల్లో యుఎస్ఎ కి చెందిన అలెక్సిస్ రూయిజ్ పై 143-140 తేడాతో జ్యోతి విక్టరీతో ప్రారంభించినా, సెమీఫైనల్లో అధిగమించలేక పోయింది. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ మెక్సికోకు చెందిన ఆండ్రియా బెకెరాపై 143-145 తేడాతో వెనుకబడింది. అయితే కాంస్య పతక పోటీలో అద్భుతమైన స్కోరును సాధించి ఎల్లా యొక్క 145 పాయింట్లను సులభంగా అధిగమించి తన చారిత్రాత్మక పతకాన్ని నిర్ధారించింది. మరోవైపు షాంఘై ప్రపంచ కప్ ఛాంపియన్ మధుర ధమన్ గోంకర్ క్వార్టర్ ఫైనల్‌లో మెక్సికోకు చెందిన మరియానా బెర్నాల్ చేతిలో ఓడిపోయింది. 25 ఏళ్ల ఆమె ఫైనల్‌లో నెమ్మదిగా ఆరంభించింది, మొదటి తొమ్మిది షాట్‌లలో 83 స్కోరు చేసింది. కానీ ఆమె అరంగేట్రంలోనే బెర్నాల్ చేతిలో 142-145 తేడాతో ఓడిపోయింది.



## ప్రపంచ ఛాంపియన్‌షిప్..
# స్వర్ణ పోరుకు తన్వి
### సెమీస్‌లో చైనా టాప్ సీడ్ ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025, భారత్ బ్యాడ్మింటన్ స్టార్ తన్వి శర్మ ఫైనల్‌కు చేరుకుంది. దీంతో ఈ ఘనత సాధించిన మూడవ భారతీయ మహిళగా నిలిచింది. గౌహతిలోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శనివారం జరిగిన వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్ సెమీఫైనల్లో 15-11, 15-9 తేడాతో చైనాకు చెందిన లియు సి యాను ఓడించి 16 ఏళ్ల టాప్ సీడ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 17 ఏళ్ల తర్వాత బాలికల సింగిల్స్ విభాగంలో భారత్‌కు తొలిసారి పతకం ఖాయమైన తన్వి ఇప్పుడు స్వర్ణ పతక పోరులో థాయిలాండ్‌కు చెందిన రెండవ సీడ్ అన్యాపట్ ఫిచిత్‌ప్రీచాసక్‌తో తలపడనుంది. మరో సెమీఫైనల్లో అన్యాపట్ 10-15, 15-11, 15-5 తేడాతో యాటవీమిన్ కెట్క్లియెంగ్‌ను ఓడించింది. తొలినుంచే తన్వి పూర్తి నియంత్రణలో కనిపించింది. లియు బ్యాక్‌హ్యాండ్ వైపు నైపుణ్యంతో కూడిన ఫ్లిక్‌లు, పదునైన క్రాస్‌కోర్ట్ పుష్‌లతో దాడి చేసింది. ఆమె ప్రారంభ గేమ్‌లో 7-3 ఆధిక్యాన్ని సంపాదించింది. తన ట్రేడ్‌మార్క్ క్రాస్‌కోర్ట్ స్మాష్‌తో తన్వి మొదటి గేమ్‌ను కేవలం 13 నిమిషాల్లోనే ముగించింది. రెండవ గేమ్‌లో, తన్వి తన పూర్తి అటాకింగ్ రేంజ్‌ను ప్రదర్శించి 12-4 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. క్విక్ డ్రైవ్‌లు మరియు డౌన్‌ది లైన్ స్మాష్‌ల కలయికతో తన ప్రత్యర్థిని కోర్టు అంతటా తిరిగేలా చేసింది. కొద్దిసేపు తప్పిదాలు చేసిన లియుకి కొన్ని పాయింట్లు లభించినా కానీ లియు ఫోర్‌హ్యాండ్ డ్రైవ్ వైడ్‌గా వెళ్లడంతో తన్వి తిరిగి నియంత్రణ సాధించి మ్యాచ్‌ను ముగించింది.

# ఆసిస్‌తో నేడే తొలివన్డే
## భారత్ ప్లేయింగ్ ఎలెవన్ ఫైనల్
### రోహిత్, కోహ్లీ ఎంట్రీ.. కొందరు బెంచ్‌కే పరిమితం



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాను ఎదుర్కోవడానికి సిద్ధమైంది. ఈ రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ ఈ నెల 19న పర్త్‌లో జరగనుంది. దాదాపు 9 నెలల తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరు ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. గిల్ కెప్టెన్సీలో తొలి వన్డేకు భారత్ ప్లేయింగ్ ఎలెవన్ దాదాపు ఖరారైంది. తొలి వన్డేలో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ చేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. దీంతో యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్‌కు తొలి మ్యాచ్‌లో చోటు దక్కకపోవచ్చు. రోహిత్ తన చివరి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడి, 76 పరుగుల మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. నంబర్ 3 స్థానంలో స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఆడటం పక్కా. కోహ్లీ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత ఇదే. ఆస్ట్రేలియాలోని బౌన్సీ పిచ్‌లపై కోహ్లీ బ్యాట్ పరుగులు చేసే అవకాశం ఉంది. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ వచ్చే వీలుంది, ఆయన మిడిల్ ఆర్డర్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఆడనున్నాడు. ఆయన ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయవచ్చు. దీంతో ధ్రువ్ జురెల్‌ను తొలి వన్డేకు బెంచ్‌కే పరిమితం చేయనున్నారు. గాయం కారణంగా హార్దిక్ పాండ్యా జట్టుకు దూరంగా ఉండగా, రవీంద్ర జడేజాను జట్టు నుంచి తొలగించారు. దీంతో ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ ఆరో స్థానంలో ఆడవచ్చు.

అతను డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడగలడు. అంతేకాక స్పిన్, పేస్ బౌలింగ్‌ను కూడా సమర్థవంతంగా ఎదుర్కొని మీడియం పేస్ పార్ట్‌టైమ్ బౌలింగ్ కూడా చేయగలడు. స్పిన్నర్లుగా అక్షర్ పటేల్, కులదీప్ యాదవ్ జట్టులోకి రానున్నారు. అక్షర్ దూకుడైన బ్యాటింగ్ కూడా చేయగలడు. కుల్దీప్ యాదవ్ ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాబట్టి వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కకపోవచ్చు. జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు, కాబట్టి పేస్ బౌలర్లుగా మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఆడవచ్చు. పర్త్ పిచ్‌పై సిరాజ్ ప్రభావవంతంగా ఉండే అవకాశం ఉంది. హర్షిత్ రాణాకు తొలి వన్డేలో చోటు దక్కకపోవచ్చు.




# రంజీ ట్రోఫీలో ఆంధ్రపై ఉత్తరప్రదేశ్‌దే పైచేయి

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీలో భాగంగా ఎలైట్ గ్రూప్ ఎలో ఆంధ్ర జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్‌దే (యుపి) పై చేయి అయింది. కాన్పూర్ వేదికగా శనివారం టాస్ గెలిచిన ఆంధ్ర తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్, వికెట్ కీపర్ శ్రీకర్ భరత్ (142), వన్‌డౌన్ బ్యాటర్ రషీద్ (136) భారీ శతకాలతో సత్తా చాటారు. ఈ క్రమంలో ఆంధ్ర జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో 143 ఓవర్లలో 470 పరుగులకు ఆలౌట్ అయింది. యుపి బౌలర్లలో విప్రజ్ నిగమ్ 4 వికెట్లు, అకీబ్ ఖాన్ 2, శివం మావి, వివం శర్మ, కెప్టెన్ కరణ్ శర్మ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం తొలి న్నింగ్స్ మొదలుపెట్టిన యుపి శుభారంభమే అందుకుంది. ఓపెనర్లలో అభిషేక్ గోస్వామి (24) నిరాశపరచగా, మాధవ్ కౌశిక్ (54), వన్‌డౌన్ బ్యాటర్ అర్యన్ జుయాల్ (66) అర్థ శతకాలతో రాణించారు.

అయితే కెప్టెన్ కరణ్ శర్మ (2) విఫలం కాగా, లోయర్ ఆర్డర్‌లో ప్రియమ్ గార్గ్ (18), ఆరాధ్య యాదవ్ (17) ఇలా వచ్చి అలా వెళ్లారు. ఇలాంటి దశలో ఐద నంబర్ బ్యాటర్ రింకూ సింగ్ పట్టుదలగా క్రీజులో నిలబడ్డాడు. మొత్తంగా 273 బంతులు ఎదుర్కొని 13 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 165 పరుగులు సాధించి ఆఖరి వరకూ అజేయంగా నిలిచాడు. అతడికి తోడుగా విప్రజ్ నిగమ్ 42, శివం శర్మ 38, శివం మావి 20 (నాటౌట్) రాణించారు.

ఫలితంగా 169 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి యుపి 471 పరుగుల సాధించింది. శనివారం ఆఖరిరోజు ఆటకావడంతో ఫలితం తేలకుండానే మ్యాచ్ ముగిసిపోయింది. అయితే తొలిఇన్నింగ్స్‌లో ఆంధ్రకంటే ఒక్కపరుగు ఆధిక్యం సంపాదించిన ఉత్తరప్రదేశ్ 3 పాయింట్లు ఖాతాలో వేసుకుంది. మరోవైపు ఆంధ్రకు ఒక పాయింట్ దక్కింది.

# బంగారం,వెండి ధరలకు కళ్లెం
## ధన్‌తేరాస్‌రోజు పసిడిప్రియులకు ఊరట

వాణిజ్యం



**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఆకాశమే హద్దుగా దూసుకెళ్లిన బంగారం, వెండి ధరలకు ఒక్కసారిగా కళ్లెం పడింది. శనివారం బులియన్ మార్కెట్లో పసిడి, వెండి రేట్లు భారీగా పతనమయ్యాయి. ముఖ్యంగా ఇటీవల రికార్డులు సృష్టిస్తూ సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరిన వెండి ధర, అనూహ్యంగా ఒక్కరోజే కిలోపై ఏకంగా రూ. 13,000 తగ్గడం గమనార్హం. ఈ పరిణామంతో పండగ సీజన్‌లో కొనుగోళ్లు చేయాలనుకుంటున్న వారికి పెద్ద ఊరట లభించింది. హైదరాబాద్ మార్కెట్లో పసిడి, వెండి ధరలు ఇలాఉన్నాయి.హైదరాబాద్ మార్కెట్లో శనివారం నాటి ధరలను పరిశీలిస్తే, కిలో వెండి ధర రూ. 13,000 పతనమై రూ. 1,90,000 వద్ద స్థిరపడింది. శుక్రవారం ఈ ధర రూ. 2,03,000గా ఉంది. ఇక, బంగారం ధరలు కూడా వెండి బాటలోనే నడిచాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములపై రూ. 1,910 తగ్గి రూ. 1,30,860కి చేరింది. అదేవిధంగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం తులంపై రూ.1,750తగ్గి రూ. 1,19,950కి దిగొచ్చింది. ఈ ఆకస్మిక ధరల పతనానికి అంతర్జాతీయ పరిణామాలు, ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణ ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. చైనాపై విధించిన దిగుమతి సుంకాలు తాత్కాలికమేనని, త్వరలో ఆ దేశ అధ్యక్షుడు షి జిన్‌పింగ్‌తో చర్చించి ఒక గొప్ప ఒప్పందం కుదుర్చుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న అనిశ్చితి తొలగిపోయి, సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండిపై డిమాండ్ తగ్గింది. పెద్ద ఎత్తున అమ్మకాలు జరపడంతో మార్కెట్లో ఒక్కసారిగా సప్లై పెరిగి ధరలు కుప్పకూలాయి. అంతర్జాతీయ మార్కెట్లో కూడా స్పాట్ గోల్డ్ ఔన్సుపై 100 డాలర్లకు పైగా తగ్గగా, వెండి ధర దాదాపు 3 డాలర్ల వరకు పతనమైంది. రానున్న రోజుల్లో ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు ధంతేరస్‌ను ధనలక్ష్మి క్మని ఆరా ధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూ జించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుం దన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొను గోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ఈ క్రమంలో నేడు బంగారం ధరలు తగ్గడంతో ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. మరోవైపు మార్కెట్లో బంగారం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి.

# క్షేత్రస్థాయికి జిఎస్టీ కుదింపు ప్రయోజనాలు
### కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, పియూష్ గోయల్, అశ్విని వైష్ణవ్‌లు వెల్లడి



**న్యూఢిల్లీ,అక్టోబరు 18:** జిఎస్టీ హేతుబద్ధీకరణ ఫలితాలు దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయికి వెళ్లాయని, అన్నివర్గాలకు అందుతున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జిఎస్టీ రేట్‌కట్‌వల్ల ఇపుడు సామాన్య మధ్యతరగతి ప్రజలకే కాదని, అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరిందన్నారు. కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, ఐటిశాఖమంత్రి అశ్వినివైష్ణవ్‌లతో కలిసి మీడియామీట్‌లో మాట్లాడిన సీతా రామన్ ప్రభుత్వం మొత్తం 54కీలక వస్తువులను మరింత నిశితంగాపరిశీలిస్తోందని, ఈపన్న ప్రయోజనాలు వినియోగదారునికి చేరుతున్నాయా లేదా అన్నది పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క వస్తు వును తాను స్వయంగా పరిశీలించానని, ప్రజల దైనందిన జీవితంలో జీఎస్టీ బాగం అయిందని, అందు వల్లనే రేట్‌కట్‌ప్రయోజనాలు వారికి చేర్చాలన్నదే మా లక్ష్యమని ఆమె అన్నారు. హైఎండ్ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ అనూహ్యంగా ప్రయోజనాలిచ్చిందన్నారు. వినియోగారులకు తక్కువధరలకే అందాయని అన్నారు. తాజా జిఎస్టీ తగ్గింపులు 12నుంచి ఐదుశాతం, 28 నుంచి 18శాతానికి మార్చడంవల్ల 90శాతం వస్తువు లన్నీ ఈ కేటగిరీలకిందకే వచ్చాయ న్నారు. స్వాతంత్ర్యం జరిగిన తర్వాత జరిగిన అతిపెద్ద పన్నుల సంస్కరణ జిఎస్టీ హేతు బద్ధీకరణ అని వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్ అన్నారు.ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్‌మాట్లా డుతూ 20నుంచి 25శాతంఅధిక విక్రయాలు జరిగా యని, మొబైళ్లు, ఎయిర్‌కండిషనర్లు, వాషింగ్ మెషిన్లు, సెట్‌టాప్‌బాక్సులు అత్యధికంగా అమ్ముడయ్యాయన్నారు. దేశంలో రెండో సెమి కండక్టర్ ప్లాంట్ గతవారం నుంచే పనిచేస్తోందని,ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిరంగం రెండంకెల వృద్ధిని సాధిస్తోందన్నారు.

## బ్యాంకు కస్టమర్లకు హాలీడే బ్రేక్..

**ముంబయి, అక్టోబరు 18:** దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 18 నుండి అక్టోబర్ 23 వరకు బ్యాంకులకు వరుస సెలవులు ఉంటాయి. ఈ సెలవులు ప్రాంతాన్ని బట్టి వ . దీపావళి పండుగ మొదటి రోజున ధంతేరస్ సందర్భంగా గౌహతి వంటి నగరాల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. అయితే ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్ వంటి ఇతర ప్రధాన నగరాలలో బ్యాంకులు తెరిచే ఉంటాయి. ఆదివారం సహజంగానే బ్యాంకులకు సెలవు. సోమవారం 20వ తేదీ దీపావళి, లక్ష్మీ పూజ దీపావళి పం డుగ యొక్క ప్రధాన రోజు సందర్భంగా దేశంలోని అత్యధిక నగరాల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, కోల్‌కతా, జైపూర్, అగర్తల, పాట్నా, రాయ్‌పూర్, రాంచీ, తిరువనంతపురం వంటి నగరాల్లో బ్యాంకులు క్లోజ్ ఉంటాయి. కేవలం బేలాపూర్, భువనేశ్వర్, ఇంఫాల్, జమ్మూ, ముంబై, నాగ్‌పూర్, శ్రీనగర్ వంటి కొన్ని నగరాల్లో మాత్రమే బ్యాంకులు తెరిచిఉంటాయి. మంగళవారం21వ తేదీ అమావాస్య, దీపావళి రెండోరోజు. ఈ రోజున ముంబై, నాగ్‌పూర్, భోపాల్, భువనేశ్వర్, గ్యాంగ్‌టక్, ఇంఫాల్, జమ్మూ, శ్రీనగర్, బేలాపూర్ వంటి నగరాల్లో బ్యాంకులకు సెలవు. అయితే ఈ రోజు హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, జైపూర్,విజయవాడ, మిగిలిన అనేక నగరాల్లో బ్యాంకులు తెరిచే ఉంటాయి. బుధవారం22న గోవర్ధన పూజ/అన్నకూట్, ఈ రోజు గోవర్ధన పూజ,గుజరాతీ నూతన సంవత్సరం. ప్రధానంగా అహ్మదాబాద్, ముంబై, నాగ్‌పూర్, జైపూర్, లక్నో, కాన్పూర్, డెహ్రాడూన్, బేలాపూర్ వంటి నగరాలలో బ్యాంకులకు సెలవు ఉంటుంది. మిగిలిన నగరాల్లో బ్యాంకులు సాధారణంగా తెరుచుకుంటాయి.గురువారం 23వ తేదీ భాయ్ దూజ్‌సోదర సోదరీమణుల బంధాన్ని జరుపుకునే భాయ్ దూజ్ పండుగ సందర్భంగా అహ్మదాబాద్, కోల్‌కతా, ఇంఫాల్, లక్నో,కాన్పూర్, సిమ్లా వంటి నగరాలలో బ్యాంకులు క్లోజ్ చేసిఉంటాయి.ఆర్బీఐ జాబితా ప్రకారం మిగిలిననగరాల్లో బ్యాంకులు తెరిచి ఉంటాయి.బ్యాంకు సెలవురోజులలో కూడా నెట్ మొబైల్,ఎటిఎం సేవల అందుబాటులో ఉంటాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.